(b) (1) Ivory, Tortoise shell Horn Industrial Cooperative Society, Vizag

(2) Pendharthi Horn Workers Industrial Cooperative Society, Pedurthi

(3) Wooden and Leaquerware Industrial Cooperative Society, Etikoppaka

(4) Bamboo and basket making Industrial Cooperative Society, Araku

(5) Bamboo and Basket making Industrial Co-operative Society. Thummpala

(c) The articles produced in the centres are.-

(1) *Ivory and Horn Industry* -Ivory Jewellery Boxes, Caskets, Trunket boxes, Photo frames, Cigarette boxes, paper cutters, Buttons, Cuffcines, Birds, Animals, Bangles, Necklaces, Combs, etc.

(2) *Wooden and Lacquerware Industry.*-Wooden trays bulls, Model of Railway Engines, Gramophones, Fruits, and other articles useful for children

(3) *Cane and Bamboo Industry* —Bamboo basket, Hand bags, Hats, Thatties for Bullock Carts and roofing fans, Cots, Ladders, hains, Cradles, grain storage bins, etc.

శ్రీ జి సూర్యనారాయణ — అక్కడ తయారుచేయబడిన వస్తువులపై ప్రభుత్వానికి లాభం ఏమైనవచ్చిందా?, లేక నష్టం వచ్చిందా?

శ్రీ యం యస్ లక్ష్మీ నరసయ్య — అక్కడి వారికి పని కల్పించాలనే ఉద్దేశముతో వీటిని ఏర్పాటు చేయడం జరిగింది ఉత్పత్తికి ఖర్చులకు సంబంధించి అవసరమైన మొత్తాలను ప్రభుత్వం యిస్తుంది

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) :— ఈ ఐదు కేంద్రాలలో వచ్చిన లాభం ఎంత? లేక నష్టం వచ్చిందా? అయిన అదిఎంత?

శ్రీ యం యస్ లక్ష్మీ నరసయ్య — వివరాలు యిక్కడ లేవు. ప్రత్యేక ప్రశ్న వేయమనండి

శ్రీ కె గోవిందరావు ,— ఎంత మందికి అక్కడ వృత్తి కల్పిస్తున్నారు?

Sri M N Lakshminarasayya 1) Ivory, Tortoise shell and Horn Industrial Co-operative Society, 16 people

2) Horn Workers Industrial Co-operative Society, 11 people

3) Wooden and Lacquerware Industrial Co-operative Society, 20 people

4) Cane and Bamboo Basket making Industrial Co-operative Society, 22 people

5) —do— Aroku 10

శ్రీ కె గోవిందరావు — ఈ కేంద్రాలు జయప్రదంగా నడవడం లేదని. నష్టంవస్తున్నదని సరియైన సూపర్ విజన్ లేక పోవడం వలన యీ విధంగా జరుగుతున్నదని మాకు అనేక రిపోర్టులు వస్తున్నాయి ఇక ముందు అయినా సూపవిజన్ సక్రమంగా జరుపడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ యం. యస్ లక్ష్మీ నరసయ్య .— సూపర్ విజన్ సరిగా జరుగుతున్నదని ప్రభుత్వం వద్ద వున్న సమాచారం

Special Deputy Collector for Mines

191 -

* 1637 (1972) Q —*Sri Sanyasi Appalanaidu* (*Chepuripalli*) -Will the hon Minister for Industries be pleased to state

(a) whether there is a post of Special Duputy Collector for Mines at Srikakulam District ,

(b) if so, is it on permanent or temporary basis,

(c) what is the purpose of the post, and

(d) what is the total expenditure for the maintenance of the office every year including the T A's and Jeep expenditure ?

Sri M N Lakshminarasayya –(a) Yes, Sir

(b) Temporary

(c) Prevention of leakage of royalty and illicit mining operations

(d) Rs 25,000/— approximately

శ్రీ కె సన్యాసి అప్పలనాయిడు — ఇప్పటికి ఐదు సంవత్సరాలు గడిచింది ఇంకా టెంపొరరీ అప్పాయింట్ మెంట్ అంటున్నారు ఒక సంవత్సరం అయిన తరువాత ఆపోస్టుసుతీసివేయమని కలెక్టరు మంత్రిగారికి వ్రాసినట్లుగా తెలుస్తున్నది ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినప్పటికి యింకా కంటిన్యూ చేయడానికి గల కారణాలేమిటి ? ప్రశ్నలో "డి" భాగానికి రూ 25,000 లు అని చెప్పారు. అక్కడ ఇన్‌కం కూడా ఎక్కువగా వున్నదా ?

శ్రీ యం యన్. లక్ష్మి నరసయ్య :— అవసరాన్ని బట్టి ఒక సంవత్సరం అయిన తరువాత మరొక సంవత్సరానికి రెన్యూచేయడం జరుగుతున్నది దానివల్ల లాభం వున్నదని మనవి జేస్తున్నాము.

		Amount collected
1958-59	Rs	2,46,000
1959-60		3,50,000 and odd
1960-61		1,34,000 „ „
1961-62		2,08,000 „ „

శ్రీ కె సన్యాసి అప్పాం నాయుడు — ఆ పోస్టు అవసరము లేదని తాలుకా ఆఫీసర్ కలిపివేయవచ్చునని కలెక్టరు వ్రాసినట్లు తెలుస్తున్నది దానిపై ప్రభుత్వం ఏమి చర్యతీసుకున్నది ?

Sri M N Lakshminarsayya The Collector of Srikakulam reports that the above items of work relating to mines cannot be attended to by the local Tahsildars without detriment to their normal duties, that unless there is special staff, there is all possibility of leakage of Government revenues and that therefore it is highly essential for the continuance of the special staff

Open Air Prisons

192—

* 1235 (2101) Q.—*Sri P. V. Ramana (Kandokarla)*: Will the hon. Minister for Law and Information be pleased to state·

(a) whether there are any "Open Air Prisons" in Andhra Pradesh, and

(b) if not, whether the Government propose to establish any ?

Sri P V Narasimha Rao·–(a) Yes, Sir There is one Open Air Jail at Moula Ali Arrangements to open another Open Air Jail at Nagarjuna Sagar are in prog ress

(b) Does not arise

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి — నాగార్జునసాగర్ వద్ద open air jail ను open చేయాలని గత బడ్జెటులో కొన్ని లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది ఇప్పటికి ఆరేడు మాసాలు ఆయినప్పటికి ఎందుకని ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదు ? వేలకొలది అక్కడ పని చేసుకొనడానికి అవకాశముంటుంది గదా? ఎందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది ?

శ్రీ పి వి నరసింహ్మా రావు — 26_1_1963 వ తేదీనా ప్రారంభోత్సవము జరపాలని తేది ఇవ్వడం జరిగింది అరేంజిమెంట్స్ నిమిత్తం ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది పనులు చురుకుగా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను

శ్రీ పి వి రమణ — దానికి సంబంధించిన పథకమేమైనా జైలు డిపార్టుమెంటు తయారు చేసినదా ? తయారు చేసినట్లయితే ఆ కాపీలను సభ్యులకు అందజేస్తారా ?

శ్రీ పి వి నరసింహ్మారావు — పథకం తయారు చేశారు గత బడ్జెటు సమావేశములో జైల్సుకు సంబంధించిన డిమాండు వచ్చినప్పుడు నేను సభ్యులకు అందజేయడం కూడా జరిగింది అవసరమైతే లైబ్రరీలో పెట్టించడానికి ప్రయత్నిస్తాము ఈ సమావేశములోనే అందజేయమంటే అది సాధ్యము కాదని మనవి చేస్తున్నాను

Sri E Ayyapu Reddy The approximate number of prisoners in the present open air jails and the categories of prisoners, I want to know

సీరియస్ క్రైమ్స్‌లో ఇన్‌వాల్వ్ అయిన ప్రిజనర్స్‌ను గూడా యీ ఓపెన్ ఎయిర్ జైల్స్‌లోకి తీసుకురావడానికి వీలు ఉంటుందా ?

Sri P V Narasimha Rao The approximate number at Maulali is 35 to 40 It has been changing from 35 to 40 Mostly they are long term prisoners who have been convicted for very heinous offence like murder and so on The experiment has been very very successful

News papers to Prisoners at Warangal

193—

* 1240 (2151) Q — *Sri N Mohan Rao* — Will the hon Minister for Law and Information be pleased to state

(a) whether any news papers are being supplied to the Prisoners in the Central Jail at Warangal, and

(b) if so, what are the papers ?

Sri P V Narasimha Rao. (a) Yes, Sir

(b) The following dailies are being supplied .—

Telugu -	Andhra Patrica (3 copies). Golconda Patrica (3 copies
Urudu -	Siasat
Hindi :-	Nava Bharat Times.
English -	Deccan Chronicle.

శ్రీ ఎన్. మోహన్‌రావు :— విశాలాంధ్ర పత్రికను కూడా [illegible] కోరుతున్నారు. మంత్రిగారు తెలిపిన లిస్టులో ఆ పత్రిక పేరు లేదు. కనుక, ఆ పత్రికను కూడా ఆ లిస్టులో చేర్చడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ పి వి నరసింహారావు :— విశాలాంధ్ర పత్రికను వెంటనే సప్లయి చేయగలమని చెప్పలేము ఏ పార్టీకి చెందని పత్రికలను మాత్రమే పంపిస్తున్నాము పార్టీలకు చెందిన పత్రికలు పంపాలా, వద్దా అనే విషయం పరిశీలించి చెప్పవలసివుంది ఇప్పుడే దానిని గూర్చి నేనేమి చెప్పలేము

Sri E Ayyapu Reddy May I know whether there is any possibility of journals being supplied to sub-jails also ?

Sri P. V Narasimha Rao Yes, Sir There is a possibility. When the integrated Jail Manual will be issued by the Goverament, I think we will be able to supply papers to sub-jails also Not immediately, Sir

Water Supply in Kollapur

194—

* 300 (1725) Q — *Sri K Ranga Das* — Will the hon Minister for Municipal Administration be pleased to state

the action taken on the representations made for the last several years, by the Kollapur Municipality and the public that the old water supply system should be remodelled suitably so that water scarcity at Kollapur, Mahaboobnagar District may be got over ?

The Minister for Municipal Administration (*Sri A Venkata Ramayya*) — Orders were issued in March, 1960 directing that the water supply installations should be taken over and maintained by the Public Health Engineering Department, pending final decision with regard payment of compensation to the Raja Saheb of Kollapur, as the town Municipality, Kollapur is not in a oposition to undertake the scheme But, as the Raja Saheb has not handed over the water supply system to the control of the Government on the ground that it is his private property, the Chief Engineer could not take over and effect any improvements to the water supply system Immediately after Jagir Administrator to whom he matter has been referred to, decides about Raja Saheb's hold over the property, further action would be taken

కొల్లాపూర్ టౌన్ మునిసిపాలిటీ అమలు జరుపలేని విధముగా మన్నందున కొల్లాపూర్ రాజా సాహెబ్ పరిహారం విషయములో తుది తీర్పు యిచ్చే వరకు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖవారు నీటి సరఫరా నిర్మాణములన్ని స్వాధీన పరచుకుని నిర్వహించాలని 1960 మార్చిలో ఉత్తర్వులు జారీ చేయబడినవి, కాని నీటి సరఫరా సిస్టమ్ వారి స్వంత ఆస్తి అని రాజా సాహెబ్ వారు ప్రభుత్వానికి స్వాధీనము చేయలేదు. కావున చీఫ్ ఇంజనీర్ వారు వాటిని అభివృద్ధిచేయలేక పోయినారు.

ఈ విషయము జాగీర్ అడ్మినిస్ట్రేటర్ యొక్క తీర్పుకై పంపబడినది. వరకు ఆస్తిపై జాగీరు అడ్మినిస్ట్రేటర్ తీర్పు వచ్చిన వెంటనే చర్య తీసుకోబడును

Water Supply in Guntur

195—

* 592 (2372) Q — *Sri K Nagaiah (Guntur)* — Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the Government are aware that the present water supply scheme is not serving 1/5 of the town population in Guntur,

(b) whether it is a fact that the Guntur Municipal Council has submitted a resolution to the Government to the effect that a loan of Rs 13.32 lakhs may be granted to extend the water mains to the unserved areas in the town, and

(c) if so, the action taken thereon?

Sri A Venkataramayya .— (a) Yes.

(b) Yes

(c) As there is no provision in plan for the work-the Commissioner and Special Officer, Guntur Municipality was informed that the entire expenditure should be met from the municipal funds.

ఎ) తెలియును.

బి) వాస్తవమే,

సి) ఈ పని కొరకు ప్రణాళికలో ఎట్టి కేటాయింపు చేయుట లేదు గావున మొత్తం ఖర్చును మునిసిపల్ నిధులలో నుండియే సమకూర్పు కొనవలయునని గుంటూర్ మునిసిపల్ కమీషనర్‌కు తెలియజేయబడినది

Protected Water Supply to Narayankhed

196—

* 393 (1977) Q — *Sri Ramachandra Rao Deshpande* - Will the hon. Minister for Municipal Adminstration be pleased to state

(a) whether there is any scheme for the protected water supply to Narayankhed Municipal town, Nizamabad district,

(b) if so, when the same will be taken up and the cost involved,

(c) whether it is a fact that the Central Government are sharing 50% of the total cost of the protected water supply schemes at the taluk headquarters and the State Government, 25% of the total cost, and

(c) if so, the number of taluks in the District which are proposed to be covered therby ?

Sri A Venkataranayya — (a) No

(b) Does not arise

(c) . No, In respect of schemes which were sanctioned previously and are now in progress, 75% of the estimated cost is being givenas grant-in-aid and the balance of 25% as loan from State funds in respect of Non-Plan Water Supply and Drainage Schemes of the Municipalities in the Telengana Region In respect of new schemes, the self financing policy adopted in Andhra area is being followed

(d) Does not arise

సి) తెలంగాణా ప్రాంతంలో నీటి సరఫరా, డ్రైనేజికి సంబంధించిన లోగడ మంజూరి అయి, ఇప్పుడు అమలు జరుగుతున్న ప్రణాళికలోని పథకాం విషయములో అంచనా ఖర్చులో 75 శాతము సహాయ గ్రాంటుగా యివ్వబడుతున్నది. మిగతా 25 శాతమును ప్రభుత్వము అప్పుడు ఇస్తుంది ఆంధ్రప్రాంతాలలో మునిసిపాలిటీలు కొత్త స్కీములను సంబంధించి తమ ద్రవ్యమును తామే సమీకరించు కొనవలసి వుంది. తెలంగాణాలో కూడా కొత్త స్కీముల విషయములో యిదే విధానము అనుసరించబడుతుంది.

డి) ఉత్పన్నము కాదు

Seed Drilling Machine

197—

*623 (2419) Q— *Sri P Syama Sundara Rao* (*Achanta*) —Will the hon Minister for Agriculture be pleased to state

(a) whether the Government are in receipt of the information that Mr and Mrs. Parkha, the residents of Rajahmundry, East Godavari District had invented a machine for scattering of seeds and fertilisers ;

(b) if so, whether the Government will find out whether it is suitable for the purpose of our cultivation ;

(c) if so, the steps being taken by the Government for encouraging production of such implements, and

(d) whether any representations have been received by the Government from Mr. and Mrs. Parkha requesting for aid to improve the said machine ?

The Minister for Agriculture (*Sri A Balarami Reddy*):- (a) The answer is in the affirmative. Mrs Parkha D Parkha requested the Director of Agriculture in May, 1962 to test and popularise their "Vijay Seed Drills"

(b) With a view to conduct trials and to establish its suitability, the party was asked to loan one drill The party informed the Director of Agriculture in June, 1962 that the machine would be brought to Hyderabad for demonstration, but the machine has not so far been brought to Hyderabad

(c) The question of encouraging its production can only be taken up after the implement is tested and its performance found satisfactory.

(d) The answer is in the negative

Supply of Fertilizers through Co-operative Societies

198—

* 449 (2082) Q —*Sri A Venkateswar Rao* — Will the hon Minister for Agriculture be pleased to state

(a) whether the Government decided to distribute the fertilizers through the Co-operative Societies and Marketing Societies on consignment basis, and

(b) if so, how many societies have applied and how many of them disposed of ?

Sri A Balarami Reddy — (a) No, Sir as far as the Co-operative Societies are concerned. The Government however prescribed certain procedure for arranging supply of fertilizers to District Co-operative Marketing Societies alone on deferred payment subject to the following conditions —

1) The stock on arrival may be moved to the Societies godowns approved as suitable and under the supervision of the Departmental Officers and the Society should bear the transport charges and godown rent.

2) The society cannot be allowed to put its lock as the stocks have not been paid for by it and continues to be property of the Department

3) The watchman should be appointed by the Department and the expenditure on the watchman should be paid by the Department collecting the same from the society in advance

4) This arrangement should be in special cases only and the Director of Agriculture should work out the limit after which a society can request for such arrangement The limit may be fixed on the basis of the borrowing capacity of the Society and the quantity of fertilizers to it

5) The Society should be willing to take delivery at one time of the entire stocks held by the Department for delivery at a later date and pay interest at 4% on the value of the stocks, as Government also pay interest and the arrangement has been proposed merely because the Society is unable to draw further advances from the Banks

b) Eleven District Co-operative Marketing Societies and one taluk Co-operative Marketing Society have applied for the above special arrangement Their cases are under consideration with the Director of Agriculture, pending receipt of certain particulars in respect of their herrowing capacities etc.

Distribution of Field Seeds in Guntur District

199—

* 448 (2078) Q — *Sri K. Satyanarayana* (*Repalle*):— Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the quantity of Paddy Seeds distributed to peasants in Guntur District by Agriculture Department in 1961-62 together with the selling price of Paddy Seeds per bag ?

(b) the quantity of Paddy Seeds remained unsold with the Department during the said year in Guntur District, and

(c) if so, how much loos thereby ?

Sri A Balarami Reddy —(a) A total quantity of T 330 1816 lbs (4631 bags and 056 lbs) was distributed in Guntur district during 1961-62 and the selling price ranged between Rs,23 75 nP and Rs 29 50 nP per bag depending on the quality of the variety and local market ra te for such varieties

(b) and (c) A quantity of T 24 960 lbs (i e 342 bags of 160 lbs each) remained unsold during 1961-62 and orders have been issued to dispose of this undistributed Paddy Seed at the highest rate prevailing in local market without loss to Government

Devarakonda Bus Depot

200—

* 1237 (2125) Q —*Sri Y Peddayya* (*Daverakonda*) — Will the hon Minister for Labour and Transport be pleased to state

whether any proposal is under consideration of the Government to convert the Bus Depot at Devarakonda, Nalgonda District into a 'B' Class Depot ?

The Minister for Labour and Transport (*Sri B V Gurumurthy*): No Sir

PAPERS LAID ON THE TABLE

Annual Report of the Andhra Pradesh Mining Corporation Ltd for the year ended 31-3-1962

Dr M N Lakshminarasaiah Mr Speaker, Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh Mining Corporation Limited for the year ended 31-3-1962 together with the comments upon or supplement to the Audit Report of the Statutory Auditors on the accounts of the Andhra Pradesh Mining Corporation Limited by the Comptroller and Auditor-General of India, in compliance with section 619-A (3) of the Companies Act 1956.

Mr Speaker Paper laid on the Table

Amendments to the Madras Motor Vehicles Rules 1940 and the Hyderabad Motor Vehicles Rules, 1956

Sri B V Gurumurthi Mr Speaker, Sir, I beg to lay on the Table a copy of G O Ms No 1507, Home (Tr. I) Department, dated 24th August, 1962 containing amendments to the Madras Motor Vehicles Rules, 1940 and the Hyderabad Motor Vehicles Rules, 1956 as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939.

Mr. Speaker Paper laid on the Table

Notifications issued under the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931

Sri B V Gurumurthi Mr Speaker Sir, I beg to relay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy in each of the following notifications

Notifications issued in G O Ms No and Date				Reference to the Gazette with dates		
1	713,	dated	13-5-57	Part I,	dated	30-5-57
2	797,	do	30-5-57	Part I,	do	13-5-57
3	149,	do	23-1-58	Part I,	do	13-2-58
4	1766,	do	21-7-58	Part I,	do	7-8- 58
5	730,	do	4- 4-60	Part I,	do	21-4-60
6	2691,	do	22-12-60	Part I,	do	26-1-61
7	2701,	do	23-12-60	Part I	do	26-1-61
8	1167,	do	16-6-61	Part I,	do	12-1-61
9	1206,	do	20-6-61	Part I,	do	6 -7-61
10	213,	do	30-1-61	Part I,	do	28-2-61
11	1114,	do	6- 6-61	Part I,	do	22-6-61
12	2394,	do	4-12-61	Part I,	do	21-12-61
13	101,	do	16-1-62	Part I,	do	15-2 -62
14	764,	do	16-4-62	Part I,	do	3- 5- 62
15	747,	do	16-4-62	Part I,	do	3- 5- 62

Mr Speaker Papers laid on the Table

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య — అధ్యక్షా, లేబర్ అండ్ ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు టేబిలు మీద పెట్టిన దాంట్లోని మొదటి ఐటమ్ 18_5_57 నాటికి సంబంధించినది దీనిని బట్టి ఎంత డి అవుతున్నదో వేరుగా చెప్పనక్కరలేదు

శ్రీ బి వి గురుమూర్తి ,— ప్రస్తుతం ఉన్న రూల్సు ప్రకారం 60 రోజులు వరుసగా వున్న సెషనులోనే టేబిల్ మీద పెట్టాలనే నిబంధన వున్నది నేను తేబోయే కాంప్రహెన్సివ్ అండ్ కన్సాలిడేటెడ్ బిల్లులో దీనిని సవరించబోతున్నాను గత 5 సంవత్సరాలలోను 60 రోజుల సెషన్ ఒకసారికూడ రానందు వల్ల యిటువంటి ఆలస్యం అయింది ఇది రీ_లేయింగ్ నేను ఈమాట చెప్పాను, బహూశః గౌరవ సభ్యులు వినలేదేమో,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — 60 రోజులు కంటిన్యూస్‌గా వుండే సెషను [illegible]న్నారు అయితే ఇది 60 రోజుల సెషనా ?

Mr Speaker it was not done previously Now he is doing it

శ్రీ బి వి గురుమూర్తి — ఒకే సెషను కంటిన్యూస్‌గా 60 రోజులు వుండేనే టేబిల్‌మీద వుంచాలనే రూలు ఉన్నది. The question is that after notification, it should be placed on the Table of the House for a continuous period of sixty days That position not being obtainable, it is placed session after session Suitable amendments will be made in the consolidated Bill that would be introduced in the next session

Mr Speaker What he means is this Not in one sitting till the Assembly is prorogued the sessions will continue I am told that in the past there were no continuous sessions for a period of sixty days

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య — ఇప్పుడు లీగల్ పాయింట్ ఒకటి వచ్చింది రూల్సులో 60 రోజుల కంటిన్యూయస్ సెషను వుండాలని వుందంటున్నారు. అట్టి సెషను లేనందు వల్లనే యింతకాలం ఆలస్యం అయిందంటున్నారు ఇంతవరకు కంటిన్యూయస్‌గా 60 రోజులున్న సెషను జరగలేదా ? అయితే ఇది 60 రోజుల సెషను అనుకుంటున్నారా ? కాకపోతే ఇప్పుడు పెట్టడంకూడ తప్పు అనుకుంటాను ?

Mr. Speaker **:We need not spend much time over this. I am getting the position examined and I will tell you the position tomorrow.**

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య — ఈ సెషను ఎన్నాళ్లు వుంటుందో చెప్పడానికి .

శ్రీ బి వి గురుమూర్తి లేకపోతే వచ్చే సెషనులోకూడ ఇదే పెట్టడం జరుగుతుంది ఇది రీ-లేయింగ్ అని మొదటనే చెప్పాము

శ్రీ వి. విశ్వేశ్వర రావు . ఇది ఒకసారి టేబిల్ మీద పెట్టి, ఆ సెషను 60 రోజులు లేకపోతే, లేదు కాబట్టి తిరిగిపెట్టాలనే పాయింటు వస్తుంది

శ్రీ బి వి గురుమూర్తి రీ-లేయింగ్ అంటే ఇది ఒకసారి టేబిల్ మీద పెట్టినదే మళ్లా పెట్టడం జరుగుతోంది అన్నమాట

శ్రీ వి విశ్వేశ్వరరావు అయితే ఇదివరకు ఎప్పుడు పెట్టారో చెప్ప గలరా ?

శ్రీ బి వి గురుమూర్తి రీ-లే అని ఆఫీసు నుంచి వచ్చిన నోటు.

Sri Visweswara Rao rose in his seat

Mr Speaker I will get the position examined and I will tell you the position tomorrow

శ్రీ జి లచ్చన్న , కంటిన్యూవస్ సిట్టింగ్ అంటే వరుసగా 60 రోజులు కూర్చోవాలి ఒకసారి మీటింగు ప్రోరోగ్ అయి తిరిగి ప్రారంభింపబడేది కూడ కంటిన్యూవస్ సెషను అవుతుంది రెండుమూడు సమావేశాలైనా కంటిన్యూవస్ సెషను అవవచ్చు గత 5 సంవత్సరాలలో కంటిన్యూవస్ సెషను అనేది 6 సార్లు వుండవచ్చునుకుంటాను

Mr Speaker I will give you full information tomorrow You can raise the same point tomorrow and I will be in a position to give you the information and the Minister also will be in a position to give information Now we do not have the dates

శ్రీ వి విశ్వేశ్వరరావు డినిన్న ప్యూటీ సెక్రటరీగారి పేరుతో ఒక కాగితము డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది అందులో డిలే అవడానికి కారణాలేమిటో ఎక్స్ప్లయిన్ చేయడం జరిగింది ఈ విషయం కూడ క్రిందటినెలలో వచ్చింది. ఈ విషయాలన్నీ చూచి దీనిని రేపు తీసుకుందాము

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య 60 రోజులు కంటిన్యూవస్ వుండకపోతే దాదాపు ప్రతి సెషనులోను కూడ కట్ట అంతా పెడుతూ వుండాలి

శ్రీ బి వి. గురుమూర్తి అందుకోసమే ఆ రూల్స్ను అమెండ్ చేయబోతున్నాను

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య . వారు అమెండు చేయకముందు, ఇప్పుడున్న పొజిషను గురించే నేను మాట్లాడుతున్నాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ జి లచ్చన్న (సోంపేట) అధ్యక్షా, అడిషనల్ అసెస్ మెంట్ బిల్లులో 30,000 ఎకరాలు అంతకు పైగా అని, 5 వేలఎకరాలుఅంతకు పైగా మరియు 30 000 ఎకరాలు లోపు అనుకొని బేసిక్ ఇచ్చారు ఈ ఇరిగేషను సోర్సెస్‌కు సంబంధించి ఏవేవి ఏయే జిల్లాలకు వున్నాయో చెబితే చిన్న ముఖ్యమంత్రి గారు సెలవిచ్చినట్లు రిలీఫ్ వున్నదా మరొకటి వున్నదో విచారించుకోడానికి వీలుంటుంది. అందువల్ల దయచేసి, దీనిని కంసిడరేషనుకు తీసుకొనే ముందే ఆ ఇన్‌ఫర్మేషను తెప్పించినట్లయితే బాగుంటుందని నామనవి

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి నా దగ్గర వున్నంత వరకు యిస్తుంటాను

శ్రీ జి లచ్చన్న అది ధర్మము కాదు ఒక పెద్ద శాసనం చేస్తూ, కొన్ని బేసిస్ క్రియేట్ చేసి, దేని క్రింద ఎన్ని ఎకరాలు వున్నాయనే సంగతి సభ్యులకు తెలియ చేయకుండా వుంటే యిస్తాము లేకపోతే లేదు అనడం ధర్మంకాదు

శ్రీ వి విశ్వేశ్వర రావు కొత్త బేసిస్ క్రియేట్ చేసి రిలీఫ్ యిస్తా మంటున్నారు ఏ తరం క్రింద ఎంత వుందో, ఏలా అప్లై అవుతుందో చెప్ప కుండా రిలీఫ్ బిల్లు యిస్తున్నామని చెప్పడం, అవసరమయినప్పుడు సమాధానం యిస్తామని చెప్పడం జరిగితే సరిపోతుందా ? దానిని అర్థంచేసుకోడానికి సాధ్యమవు తుందా ? ఆరున్నర కోట్లరూపాయలు టాక్సేషనుకు సంబంధించిన బిల్లు తెచ్చే టప్పుడు ఇన్‌ఫర్మేషను లేకుండా సాధ్యమైనప్పుడల్లా యిస్తామనడం శాస్త్రం కాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణమూర్తి ఇదివరకు మడీ మెట్టమీద వేశారు ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయి జిల్లాలవారిగా తరాలు లేరా వున్నాయి మేము మెటీరియల్ కోసం ప్రయత్నించాము కొంత ఇన్‌ఫర్మేషను అయినా లేకపోతే చిక్కు వస్తుంది. ప్రభుత్వం వారు ఇన్‌ఫర్మేషను ఇచ్చి ఎన్ లైటెన్ చేయాలని కోరుతున్నాను

శ్రీ కె. వి నారాయణరెడ్డి (కమలాపూర్) అధ్యక్షా, రూలు 95 క్రింద నేను ఒక మోషను సబ్మిట్ చేశాను అది ఏమైందో చెబుతారా ?

MOTION UNDER RULE 95 OF THE ASSEMBLY RULES.

re—The Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Bill, 1962

శ్రీ కె. వి నారాయణ రెడ్డి ఈ మోషన్ చదివి వినిపిస్తాను

I hereby, under Rule 95 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, give notice of the following Motion which should be allowed to be discussed in the Legislative Assembly to-day only before the introduction of the Bill No 32 of 1962 scheduled for to-day

MOTION

"In view of the urgent need for stepping up agricultural production in the State which is rceognised to be vital to the production of the country's defence effort and preparedness to meet the Chinese Aggression, the Government is called upon not to introduce the Bill No 32 of 1962, a Bill to amend the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962 which is not calculated even in its proposed amended form to meet the need of the hour, namely, to encourage the farmers to produce as much as they can and to enable them to contribute liberally in cash or kind to the National Defence Fund The Act having already been condemned by almost all Sections of the House, the Government's move now to amend the Act and to implement it is truly ill-advised and instead of offering any incentives in this vital matter it will adversely affect the agricultural production in this premier agricultural State

If this Act were to be implemented now in its proposed amended form, the Government would certainly find it difficult to secure the whole-hearted co-operation of this very large important section of the population and would certainly not be able to fulfil its obligations not only to the people of this State but to the entire nation in this grave hour of emergency.

The Government is advised to withhold the introduction of the Bill No. 32 and to keep the Act in abeyance for the duration of the emergency so that more thought and more time could be given to it before implementing it The Government should realise that any hasty action in this regard is likely to undermine the defence effort of the State

శ్రీ కె బ్రిహ్మానంద రెడ్డి — అధ్యక్షా. ఈ మోషన్‌ను మేము వ్యతిరేకిస్తున్నాము ఇపుడు తీసుకు వచ్చే బిల్లు relief ఇచ్చే బిల్లు కాని మరల fresh గా tax impose చేసేది కాదు తమకు తెలిసిన విషయమే. పోయిన సమావేశంలో సమగ్రంగా చర్చించి చాలా రోజులు పందం కొంది amendments ను dispose off చేసిన తరువాత ఈ చట్టం చేశాము ఉభయ శాసనసభల ఆమోదం పొందింది గవర్నరుగారు assent కూడా అయినది చట్టం అయిపోయింది. It is an Act now అప్పట్లో ముఖ్యమంత్రిగారు సభ్యులు చెప్పిన hard ships, saline lands గురించి కాని ఇతర్యాలు విషయమైకాని వచ్చిన విమర్శలను మనస్సులో పెట్టుకుని ఏమైనా పరిశీలించి ఎక్కడైనా hardship ఉన్న చోట relief ఇవ్వాలని ఇచ్చిన హామీని పురస్కరించుకుని ఈ amendmen bill తీసుకురావడం జరుగుతోంది. దీని వల్ల Considerable relief to the agricultural of population in the State వస్తుంది. Defence effort కు ఏదో అడ్డం వస్తుందనడం అర్థం కావడం లేదు. ఉదారంగా వచ్చే విరాళాలేకాకుండా మన రాష్ట్రంలో defence effort విషయమై ఇంకా ఎంతో చేయవలసి ఉంది. మిగతా రాష్ట్రాల వారు తమ తమ పరిస్థితులను అనుసరించి అనేక విధాలుగా చేస్తున్నారు. దీని వల్ల defence effort కు అడ్డం వస్తుందని చెప్పడం సరియైన వాదంకాదు అన్ని పక్షాల condemn చేస్తారని ఒక మాట—వారు సరిగా- వివరించలేదు—అన్నారు అది కూడా సరియైనది కాదు. Considerable relief to the agriculturist population ఇచ్చే amending bill ఆపి వేయడం న్యాయమైన మాట కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న — అధ్యక్షా, దీనికి war effort కు ఏమీ సంబంధం లేదని అంటున్నారు అర్థంకాలేదనేదే మా మొర అర్థమయితే తగాదాయే ఉండదు ఒక్క విషయం మనవిచేస్తాను ఎంత మనస్ఫూర్తిగా గొప్ప న్యాయం కలుగజేయడానికి చర్యతీసుకొంటున్నామని భావించినా సిద్ధాంతరీత్యా అన్యాయంగా ఉందని భావించే వారున్నారనే విషయం తమకు ప్రభుత్వం వారికి తెలిసినదే. దేశంలో అత్యవసరమైన పరిస్థితి ఏర్పడిన సందర్భంలో వివాద గ్రస్తమైన సమస్యలు తీసుకురావడం సాంప్రదాయానికి విరుద్ధం ప్రత్యక్ష నిదర్శనాలు కావాలంటే—ఉత్తర ప్రదేశ్ బీహారులలో వివాదగ్రస్తమైన వాటి విషయంలో పక్షనాయకుల సలహాపై ఉపసంహరించుకోవడం యుద్ధానికి సంబంధించిన మిగతా చర్యలు విషయంలో ప్రతి పక్షం వారు సంపూర్ణమైన సహకారం ఇవ్వడానికి వారు హామీ ఇచ్చారు యుద్ధానికి కావలసిన కార్యక్రమాలు కృషి చేసుకోవడానికి వీలుగా సహకారం ఇస్తామన్నారు రూపాయికి నాలుగు అణాలు పెంచుదామనుకున్న దానిని withdraw చేసు కున్నారు యు పి ప్రభుత్వం కూడా బిల్లును withdraw చేసుకున్నారు మన ఎదుట మన దేశంలో జరిగిన సంఘటనలు ఇట్లాంటి సంఘటనము ఉండగా ఇటువంటి వివాద గ్రస్త సమస్యలను చర్చించేటప్పుడు ప్రతి పక్షాలు ఉన్నా వారు వానియొక్క సూత్రాలు, ప్రాతిపదికల మీద వివరంగా చర్చించడానికి—

Mr Speaker — Please confine yourself to the motion moved by Mr Narayana Reddy వారి Motion ను allow చేయాలా వద్దా అనే దాని గురించి మాట్లాడండి జనరల్ డిస్కషన్‌లో మీ అభిప్రాయం చెప్పవచ్చు

శ్రీ జి. లచ్చన్న — క్షమించాలి నేను ఆ పాయింటుకే వస్తున్నాను యుద్ధానికి సంబంధించిన ప్రజలలో సమైక్యత, ఉత్సాహానికి భంగం కలుగకుండా ఉండడానికి యీ motion కు ఏమీ సంబంధం ఉందో చెప్పదలచాను బిల్లు మీద విమర్శలు ప్రజలలో ప్రభుత్వం మీద అసంతృప్తి కలుగుతుంది అది యుద్ధ చర్యలకు ప్రతిబంధకంగా ఉంటుంది కనుక వారు తెచ్చిన motion న్యాయమైనది దానిని allow చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి విశ్వేశ్వరరావు — మంత్రిగారు motion అంగీకరించము అని చెబుతూ ఒకటి అన్నారు ఇది రిలీఫ్ యిచ్చే బిల్లు దీనిని వాయిదా వేయాలని శ్రీ నారాయణరెడ్డిగారి మోషన్ యొక్క ఉద్దేశ్యమని మంత్రిగారుభాష్యం చెప్పారు భాష్యం సరి కాదని అనుకుంటున్నాను లోగడ చట్టం ఎంత చర్చలు జరిగిన తరువాత చేసినప్పటికీ ఆంధ్ర ప్రజానీకంలో అసంతృప్తి కలిగింది దేశరక్షణకు ప్రజలందరినీ సమైక్య పరచి ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆతృత అన్నివర్గాలలోనూ ఉంది అలాంటప్పుడు దేశరక్షణకోసం భారం వేయడం వేరే విషయం కాని శాశ్వతంగా పెద్ద భారాన్ని రైతాంగం మీద వేయడం వలన ఈచట్టం ప్రతి రైతు కనీసం ఒకటి రెండు బస్తాలు పండించి దేశభక్తిని ప్రదర్శించ దలచుకున్నప్పుడు వారిలో ఆ వంతృప్తిని కలుగజేస్తుంది అదృష్ట్యా గతంలో శాసనసభ్యులు అంగీకరించిన బిల్లు చట్టం అయినప్పటికీ దానిని అమలును వాయిదా వేయాలని కోరుతూ యీ మోషను తెచ్చారు. దానిని admit చేయడం భావ్యం అని మనవి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — రూలు 95లో 'matter of general public interest' అని ఉంది వారు చెప్పినట్లు యిమిడివున్న అర్థం. దీనికి కొంత తేడా ఉన్న మాట నిజమే. కాని శ్రీ నారాయణరెడ్డిగారు పాత బిల్లును వాయిదా వేయమనడం న్యాయంగా ఉంది, ప్రస్తుతం బిల్లువల్ల కూడా శాశ్వతంగా భారం రైతులమీద పడుతుంది. అది ప్రజలను ప్రోత్సాహపరచేదిగాలేదు ఈ Bill ఒక Controversial issue మాత్రమే కాక general interest కి నష్టపరచేదిగాఉంది కనుక శ్రీ నారాయణరెడ్డిగారు తెచ్చిన motion ను allow చేయవచ్చునని మనవి చేస్తున్నారు.

Mr Speaker — The position is this. This is an amending Bill and the object of this bill is to provide relief to the ryots. The bill which was already passed is already in force It is only by executive instructions, the operative portions are kept in abeyance If you want the Government to withdraw this bill and again come forward with a separate bill postponing the operative portions of the previous Act, that again will take time So far as

his bill is concerned, I do not think any member is asking for postponement of this bill The object is to provide relief to the ryots

Sri K V Narayana Reddy — I wish the Bill should be kept in abeyance during the emergency period The very Act is very regressive Even that will have to be done by bringing forward another bill

Sri V Visweswara Rao — I think the old Act can be kept in abeyance

Mr. Speaker — Now in the course of discussion, we can bring all these things to the notice of Government and the Government will decide

Sri K V Narayana Reddy — Our object is to give people the relief

Mr Speaker — Not by postponing the discussion You can come forward with a definite amendment

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — క్రితం రద్దు చేసిన చట్టాన్ని టూల్స్ తెస్తేగాని అసలు జరగదు, యాక్టు తేకయు కాబట్టి అది అమలులో లేదుకి -It is a dead It is not functioning కాబట్టి దీనిని పెట్టే వాయిదాసర అక్కరలేదు మొత్తం Comprehensive గా ఆలోచించవలసిన అవసరముంది

శ్రీ జి లచ్చన్న — టెక్నికలుగా లీగలుగా అడ్డంకులున్నాయేమో గాని వారు చెబుతున్న పద్ధతికి అవకాశం ఉంటే అది మంచి సలహా దానికి legal-objection ఉంటుందని ప్రభుత్వమే భావించినప్పుడు రాజుగారు తలచుకుంటే దెబ్బలకు కొదవేముంది అన్నట్లు సాయంత్రానికి ఆ చట్టాన్ని రద్దు చేసి రేపు ప్రశ్నల సమయం తరువాత ప్రకటిస్తే మంత్రిగారికి పూలదండలతో సన్మానం పెడతారు ప్రజలు దానికి ఏమి చెబుతారు

Mr Speaker - I am disallowing the motion The hon Member can bring forward an amendment if he chooses.

GOVERNMENT BILL

The Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Bill, 1962

Sri K Brahmananda Reddy .— I beg to move ·

"That the Andhra Pradesh Land Revenue Additional Assessment and Cess Revision (Amendment) Bill 1962 be read a first time "

Mr Speaker — Motion moved

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, గత సమావేశంలో మన Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Bill ను చాలా రోజులు సెలెక్టుకమిటీలో చర్చించిన తరువాత ఉభయ శాసనసభ్యులు ఆమోదించడం దాని తరువాత గవర్నరు గారు కూడా ఆమోదించిన తరువాత ఆక్టు అయినది శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు దాని గురించి రూల్సు చేయలేదు కాబట్టి అమలులోకి రాదు అనేది లేదు దాని క్రింద రూల్సు అనేటటువంటివి లేనేలేవు ఇప్పుడు ఆసందర్భంలోనే అనేక మైన సలహాలు, విమర్శలు కూడా వచ్చిన సంగతి మనకు అందరికీ జ్ఞాపకం ఆ సందర్భంలో మనం అక్కడ ఉన్న సమాచారాన్ని బట్టి కొంతవరకు సమగ్రంగా ఆలోచించినప్పటికీ కూడా కొన్ని విమర్శలు ప్రభుత్వం మనస్సులో పెట్టుకోవలసిన అవసరం ఏర్పడింది వచ్చిన విమర్శలలో నేను అన్నిటిలోకి పోను. మొదట 'షెడ్యూలు ఒకటి పెట్టినారు దానిలో Revenue Accounts లో ఉన్న 28 sources పెట్టినారు. దానిలో అనేక రకాలు కృష్ణా, గోదావరి, నాగార్జునసాగర్ డెల్టాలతో సహా అనేక మైన చిన్న ఒనరులు, tanks కూడా include అయి ఉన్నాయి, అదిన్యాయం కాదు చిన్న వాటివి 2000 ఎకరాల నుంచి కొన్ని లక్షల ఎకరాలు సాగు చేసే anicut systems ను ఒక category గా పెట్టడం న్యాయమైన విషయంకాదు, అవి ముఖ్యవిమర్శవచ్చింది.

నాగార్జునసాగర్ కానివ్వండి, తుంగభద్ర కానివ్వండి, కృష్ణా, గోదావరి సిస్టమ్సు కానివ్వండి వీటిల్లో కూడ మొత్తము భూమికి ఒకే రకమయిన శిస్తు వేయడము న్యాయము కాదు ఈ భూములు water availability ని బట్టి, soil ను బట్టి, market యొక్క position ను బట్టి అనేక తరాలు గా విభజించారు ఈ తరాలలో కూడ ఇదివరకే వ్యత్యాసము వుంది మొదటి తరములో 14 రూపాయల నుంచి 15 రూపాయల వరకు శిస్తువుంటే 4, 5 రూపాయలు శిస్తువున్న భూములకు కూడ 20, 24 రూపాయలు ఇచ్చే పరిస్థితి ఏర్పడితే భారముగా వుంటుంది కృష్ణా

గోదావరి ప్రాంతాలలో saline lands, tail end lands వున్నవి Tidal wave కు గురి అయినవి కొన్ని వున్నవి వీటన్నింటిని ఒకటే category లో పెట్టడము, ఒకే రకముగా శిస్తు వేయడము న్యాయము కాదని అన్ని పక్షాల నుంచి వచ్చిన విమర్శ అని మనవిచేస్తున్నాను అందుచేత ఈ బిల్లును ప్రతిపాదించిన రెవెన్యూ మంత్రిగారే కాకుండా ముఖ్యముగా ముఖ్యమంత్రిగారు ఆ సమావేశ చర్చలలో జోక్యము కలుగచేసుకొని ఎక్కడయినా hardship వున్నట్లయితే ప్రభుత్వము విచారిస్తుందని, విచారించి తగిన relief ఇస్తుందని హామీ ఇవ్వడం జరిగినది దానిని పురస్కరించుకొని మరల ప్రభుత్వము యొక్క అధికారులతోను జిల్లా కలెక్టర్లతోను కొంతవరకు సంప్రతించి ఇక్కడ చెప్పిన మాటలు ఎంతవరకు న్యాయము, ఎంత వరకు hardship గా వుంటుంది అనేది దృష్టిలో పెట్టుకొని ఈ అమెండింగ్ బిల్లును తీసుకొని రావడము జరిగినది ఈ అమెండింగ్ బిల్లు మొత్తముపైన చాల relief ఇస్తుందని మనవిచేస్తున్నాను చాలమంది అగ్రికల్చరిస్టులకు, ఏ జిల్లాలో వున్నప్పటికి వున్న పరిస్థితులలో చాల సంతృప్తి కలుగచేస్తుందని నేను భావిస్తున్నాను ఏదయినా లచ్చన్నగారు సిద్ధాంత రూపముగా ఆక్షేపణ చెపితే చెప్పవచ్చు కాని ఇప్పుడు ఏ రకమయిన relief ఇవ్వబడినది అని ఆలోచించినపుడు తప్పకుండా న్యాయముగా వుంటుందని వారు ఒప్పుకొని తీరాలి అసలు రైతుపైన శిస్తు వుండకూడదని సిద్ధాంత రూపకముగా వారు చెపుతారేమో కాని ఈ చేసిన సవరణలు చాల భాగము సంతృప్తిని కలుగచేస్తాయి అని మనవిచేస్తున్నాను ఈ act పైన ఇదివరకు చెప్పిన విమర్శలకు సమాధానము చెప్పవలసిన అగత్యము లేదు కాని సభ్యుల ముందున్న అమెండింగ్ బిల్లును అందరు సమగ్రముగా పరిశీలించే వుంటారు ముఖ్యముగా సవరణలకు apply అవుతున్న విషయాలను గురించి క్లుప్తముగా మనవిచేస్తాను ఈ షెడ్యూలులో కృష్ణా ఆనకట్టతో సహా, పల్నాడులో వున్న, అనంతపురములో వున్న, శ్రీకాకుళములో వున్న కొన్ని కుంటల, వేల ఎకరాలకు, నీరు ఇచ్చె చెరువులను చేర్చటం ఒకేరకమైన శిస్తును వేయడము న్యాయము కాదని చెప్పిన విషయములో కొంత నిజము వున్నదని ఒప్పుకొనక తప్పదు అందుచేత మొదటి క్లాసులో 30 వేల ఎకరాలకు పైన వుండాలని చెప్పాము. - First class యొక్క rate రు 20 26 అనేది గత చట్టములో ఏదయితే చేసుకొన్నామో దానిలో వున్న రు 26/-లను రు 24/- కు reduce చేయడం జరిగినది. రు 20 26 అనే దానిని 20 24 కి reduce చేయడమే కాకుండా ఆ category లో 30 వేల ఎకరాలకు పైన వున్నవి మాత్రమే వస్తాయి దీనికి ముఖ్యముగా లచ్చన్నగారు ఒకమాట చెప్పారు ఏ మేమి వస్తాయో చెప్పమని అన్నారు మొత్తము మీద మనవిచేస్తాను category (1) రు 20-24 వచ్చే systems దీనిలో తరాల వారి తగు తుంగభద్ర కొండ గోదావరి ఆనకట్ట, కృష్ణా ఆనకట్ట సిస్టమ్స్, తుంగభద్ర నిజాంసాగర్, కె సి కెనాల్ ఇలాంటివి దానిలో వస్తాయని మనవిచేస్తున్నాను

(*Mr Deputy Speaker in the Chair*)

శ్రీ జి లచ్చన్న —పెద్ద ప్రాజక్టులన్నీ దానిలోకి వస్తాయని స్పష్టముగా కన్పిస్తోంది బాహుదావంశధార, నాగావళి, కంభం సాగరం, బుక్కపట్నం సాగరం, పుంగనూరు సాగరముల యొక్క acreage మాకు తెలియదు 30 వేల ఎకరాల ఆయకట్టువున్న irrigation sources యొక్క list మాకు ఇస్తే కొంతవరకు అర్థము చేసుకొవడానికి వీలుంటుందని నామనవి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నేను మనవిచేశాను కదా లచ్చన్నగారు బుక్కరాయ సముద్రం కృష్ణరాయ సముద్రం అంటే ఏమి లాభం 30 వేల ఎకరాలు అని నేను మనవిచేస్తూవుంటే బుక్కరాయ సముద్రం 30 వేల ఎకరాల irrigation source అని ఎవరయినా చెప్పారా? నేను చెప్పేది వినండి కృష్ణా, గోదావరి ఆనకట్ట సిస్టమ్స్, తుంగభద్ర, కె సి కెనాల్, నిజామ్‌సాగర్ నాగావళి మాత్రమే మొదటి category లోకి వస్తాయి

శ్రీ జి లచ్చన్న —మరేమీరావు అన్నమాట

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇంకేమీరావు కడం మూసి ప్రాజక్టుల క్రింద ఆయకట్టు develop కాలేదు కాబట్టి ప్రస్తుతానికి అవి రావు

శ్రీ జి లచ్చన్న —ఇప్పుడు మంత్రిగారు చెప్పిన list మేము స్థిరపరచుకోవచ్చునా? అవి మాత్రమే అంటున్నారు మరేమీ రాకుండా వుంటాయని లిఖితముగా హామీ ఇవ్వగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ప్రతి మాటకు హామి ఇస్తున్నానని చెప్పాలా? ఇక్కడ సమావేశములో......

శ్రీ జి లచ్చన్న —దానికి Confirmation కావాలి కదా

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —రెండు సార్లు ఒత్తి చెప్పమంటారా ఏమి?

శ్రీ జి లచ్చన్న —యుగ యుగాల నుంచి వస్తున్న భూమిశిస్తు, తరముల పద్ధతి మారుస్తున్నపుడు full information లేకుండా చర్చించాలని కోరడము న్యాయము కాదని నామనవి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —వారు చేసినది proceedings లో record అవుతుంది కదా!

శ్రీ జి లచ్చన్న —writing లో పొందే హక్కులు మాకు లేదంటారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు —హక్కు విషయము కాదు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఎందుకు లచ్చన్నగారు అంత తొందర పడతారు? First category లోకి ఇలాంటివి వస్తున్నవి అని మనవిచేస్తున్నాను. Information ఇచ్చి ఫలానా ఫలాన sources వస్తున్నవని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న —చర్చ అయిపోయిన తరువాత చెప్పేదానికి చర్చకుముందు చెప్పడానికి తేడా లేదని అంటారా?

శ్రీ కె గోవిందరావు —ఇప్పుడు మంత్రిగారు కొన్ని ప్రాజక్టులు చెప్పి అని first category కి వస్తాయని చెప్పారు. తరువాత మరల clarification చేయబోయి ఇలాంటివి వస్తాయని అన్నారు అంతకన్న స్పష్టముగా ఒక కాగితము మీద నల్లటి అక్షరాలతో వ్రాసి మాకు ఇస్తే, బాగుంటుంది కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —కాగితముపైన నల్లటి అక్షరాలతో వ్రాయ వచ్చును తెల్లటి అక్షరాలతో వ్రాయవచ్చు ఎర్రటి అక్షరాలతో వ్రాయ వచ్చు వ్రాయడము కాదు.

శ్రీ జి సి వెంకన్న మంత్రిగారు కొన్ని పేర్లు సూచిస్తున్నారు మంత్రిగారు మాట్లాడేది అంతా చట్టం అవుతుందా లేక చట్టంలో వున్నదే చట్టంఅవుతుందా అని నేను అడుగుతున్నాను. దానిని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను వారు చెప్పిన పేర్లుకాకుండా వేరే పేర్లు చట్టంలో రావచ్చా లేక అవి చట్టంలో రాకుండా పోతాయా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేను చెప్పినంత మాత్రానా లేక వెంకన్న గారు చెప్పినంత మాత్రానా అది చట్టం కాదండి. ఇక్కడ ఏది పాస్ చేస్తారో అదే చట్టం అవుతుంది కాని ప్రభుత్వం తరపున ఒకసారి మూవ్‌చేసి చెప్పే మాటలకు బరువు వుంది. విలువ వుంది

శ్రీ వి విశ్వేశ్వరరావు మంత్రిగారు చెప్పిన పేర్లు చట్టంలోనే ఎపెన్‌డిక్స్ క్రింద పెడితే బాగుంటుంది కదా ? అవేవో చెబితే బాగుంటుంది కదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ మీరు (మంత్రిగారు) చెప్పిన లిస్ట్ టేబిల్ మీద పెట్టవచ్చును కదా.

I think you will have no objection in giving the list

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి వారు లిస్ట్ అడిగారనుకోండి ఫస్ట్ కేటగిరికి అయితే ఇవ్వటంలో ఇబ్బంది లేదు.

Mr. Deputy Speaker: Wherever possible you can give

Sri K Bramhananda Reddy There are other categories also and I cannot give a list It is not possible If it is the first cotegory, I will give

శ్రీ జి లచ్చన్న — It is impossible అని మంత్రిగారు మనవి చేస్తున్నారు . But there is the Revenue Department for the last 100 years or more The revenue records are there and the Collectors' records are there If the hon Minister says that he cannot give the statistics, it is against the prestige of the State

మిస్టర్ డెప్యూటి స్పీకర్ — ఇంపాసిబుల్ అని కాదు. ప్రస్తుతానికి వెంటనే ఇవ్వటానికి అవకాశం లేదని అంటున్నారు He said that whatever is available he will supply

శ్రీ వి విశ్వేశ్వరరావు క్రింద కేటగిరీస్‌కు వచ్చేటప్పటికి ఇవ్వలేమని మంత్రిగారు చెప్పారు, క్రిందటిసారి బిల్లు వచ్చినప్పుడు 6 రోజులలో ఎంతో పెద్ద కట్టలు మాకు సప్లయి చేశారు అన్ని జిల్లాలలో అన్ని తాలూకాలలో ఏకరేజ్ వైజ్‌గా కొన్ని గ్రామాలకు కూడా మాకు అందజేశారు అప్పటి నుండి 4 మాసాలు గడిచింది ఈలోపు కలెక్టర్ల కాన్ఫరెన్స్ కూడ జరిగింది ఈ బిల్లు ఎప్లయి చేస్తే ఎంత పన్ను వస్తుంది ఏ ఏ గ్రామాలకు ఎలా ఎప్లయి చేయాలి అనేవి వర్క్ అవుట్ చేసినట్లు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ప్రెస్ రిలీజ్ కూడా వచ్చింది ఇవ్వాళ మంత్రిగారు అది ఇవ్వలేమని చెప్పటంలో అర్థంలేదు బహుశా వారికి ఇవ్వటం ఇష్టంలేదేమో ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షా. లేనిపోని చర్చ జరుగుతున్నది .... .

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ఆ మెటీరియల్ మీవద్ద వున్నదా ?

శ్రీ జి లచ్చన్న అధ్యక్షా పాయింట్ అవ్ ఆర్డర్, లేని పోని చర్చ అని పనికి మాలిన మాటలు సభ్యులు మాట్లాడుతున్నారని పైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పటం ధర్మమా ? నేను రెయిజ్ చేసిన పాయింట్‌లో పనికిమాలినది అపహ్యామైనది. అపసవ్యమైనది ఏదో వారు సెలవిస్తారా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ దానిలోని భావాలు చూచుకోవాలి (నవ్వు)

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నిజం భావం తీసుకోవాలి, ఆవేశం వచ్చినప్పుడు భావం పోతుంది, లేనిపోని చర్చ అంటే వారు చెప్పింది తప్పు అని కాదు, ఆవేశంలోకి వచ్చి దీనిని ఇబ్బంది పరుస్తున్నారని చెప్పాను కాని వారు ఇష్టంవచ్చింది వారు గంటలకొలది చెప్పవచ్చు

Mr Deputy Speaker You will give that information' wherever possible ?

Sri K Bramhananda Reddy I have already said that, Sir

శ్రీ జి లచ్చన్న నేను ఒక కాగితముపై ఫలానా ఇన్ఫర్మేషన్ కావాలని వ్రాశాను

Can I get that information before the debate is started ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ మీరు ఇప్పుడే ఇచ్చారట దానిని డిపార్టుమెంటుకు పంపించి ఇన్ఫర్మేషన్ తెప్పించటానికి అవకాశం వుండాలి అవి ఇప్పటికిప్పుడే ఇవ్వటం సాధ్యంకాదు,

శ్రీ జి లచ్చన్న ఈ చట్టం తయారుచేయటానికి ముందు ఎక్స్‌పర్ట్స్ కమిటీ పండ్లతరబడి ఆలోచించి తయారుచేసిన బ్రహ్మాండమైనగ్రంధం ఇది దానికి సంబంధించిన చిన్న ఇన్ఫర్మేషన్ ఇప్పుడు లేదనిచెప్పటం సభ్యులకు ఇవ్వటం ఇష్టంలేకనా? ఇవ్వాలనే ఉద్దేశమే ఉంటే రెడీ అయ్యే వుండేదికదా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ సాధ్యమయినంత వరకూ ఇస్తామని చెబుతున్నారు ఇవ్వటంలేదనికాదు

శ్రీ జి లచ్చన్న మంత్రిగారి నుండి ఆ వివరాలు రావని తెలిసిపోయింది, ఇక మేము మీ ఆశ్రయాన్ని కోరుతున్నాము అధ్యక్షా, మాకు కావలసిన ఇన్ఫర్మేషన్ సప్లయి చేయించక చర్చించమంటారా? లేక సప్లయి చేయకుండానే మాకు తోచినట్లు మాట్లాడమంటారా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ మీకు కావలసిన ఇన్ఫర్మేషన్ అడగండి కాని ఇప్పుడే అడిగి ఇప్పుడే ఇవ్వాలంటే ఇవ్వటం కష్టం,

శ్రీ జీ, లచ్చన్న మా అభిప్రాయాలు తెలుపటానికి ఆ వివరాలు మాకు కావాలి ఆ వివరాలు వచ్చేవరకు ఈచర్చనైనా ఆపండి,

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ఫస్ట్ కేటగిరికి సంబంధించి ఇస్తున్నారు సెకండ్ కేటగిరి విషయం వచ్చినప్పుడు ఆ వివరాలు తెలియచేస్తారు,

శ్రీ జి లచ్చన్న : అయితే ఫస్ట్ కేటగిరికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ వచ్చేంతవరకైనా చర్చను ఆపండి,

మిస్టర్ డిప్యూటి స్పీకర్ , ఇప్పుడు ఇచ్చింది ఫస్ట్ కేటగిరికే అనుకోవాలి

శ్రీ కె. ఎల్ నరసింహారావు (ఎల్లందు) ఈ బిల్లు వల్ల కోటి, కోటిన్నర రూపాయలు తగ్గుతుందని అంటున్నారు అది తగ్గుతుందనుకోవటానికి ఏదో బేసిస్ వుండాలి ఏ బేసిస్ లేకుండా అది తగ్గుతుందని చెబితే అది మాకు ఉపయోగపడేది కాదు. 30 వేల ఎకరాలకు పైబడ్డ ప్రాజెక్టులు అంటే అవి ఏమిటి. ఏ తరానికి సంబంధించిన భూమి ఎంత వుంది దేనిలో ఎంత తగ్గుతుంది. ఎంత పెరుగుతుంది. దేనిలో ఎంత రిలీఫ్ ఇచ్చాం అనేవి ఏమీ తెలియకుండా పన్ను వేస్తున్నామని బిల్లు తీసుకువచ్చి చర్చించి మీ అభిప్రాయాన్ని తెలుపుమని హౌస్‌ను కోరటం భావ్యం కాదు. మాకు కావసిన మెటీరియల్ ఇప్పించవలసిన బాధ్యత చైర్‌కు వున్నది ఈ సందర్భంలో మేము మీ ప్రొటెక్షన్‌ను కోరుతున్నాము

శ్రీ కె వి నారాయణరెడ్డి ఆ వివరాలు సేకరించే వరకూ ఈ బిజినెస్ ఆపి ఇంకో బిజినెస్ తీసుకుంటే బాగుంటుంది

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ఈ బిల్లుపై చర్చ ఆపటం ప్రస్తుతానికి అనవసరం. మీరు కోరిన వివరాలు సాధ్యమైనంత త్వరలో ఇస్తామని గవర్నమెంటు హామీ ఇచ్చినది ఇప్పుడు ఫస్ట్ కేటగిరికి సంబంధించి పేర్లు చెప్పారు. రైటింగ్‌లో ఇప్పుడు టేబుల్ మీద పెట్టాలంటే కష్టం ఓరల్‌గా ఇచ్చారు కనుక ప్రస్తుతం చర్చ జరగటంలో ఏమీ కష్టం లేదు కనుక ప్రస్తుతం చర్చ జరగాలనే నా రూలింగ్ ఇక మంత్రిగారు మాట్లాడుతారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : థాంక్యూ సర్, క్లాసిఫికేషన్స్ గురించి ఇదివరకే మనవిచేశాను, షెడ్యూల్‌లో 70 గ్రూప్స్ ఇదివరకు పెట్టారు అది న్యాయము కాదని వచ్చిన విమర్శను దృష్టిలో వుంచుకొని 28 ఉన్నదానిని 24 కు దించి 20 ను 24 గ చేశాము ఇదివరకు ఏడైతే షెడ్యూల్‌లో 20, 28 ఎన్నయి అవుతున్నదో ఆ షెడ్యూల్‌ను తీసేసి 30 వేల ఎకరాలకు పైచిల్లర వుండేదానినే క్లాస్ 1_20 నుండి 24 _ క్రింద వచ్చేటట్లు చేయటం జరిగింది

రెండవది, 30 వేల ఎకరాలకు తక్కువ, 5 వేల ఎకరాలకు పై చిల్లర అనే టటువంటిది ఒక second classification చేయడం జరిగింది దానితరువాత, 50 ఎకరాలు పై చిల్లర, 5 వేలు ఎకరాలు లోపుగా అనేటటువంటిది మూడవ classification తరువాత. 50 ఎకరాలు లోపుగా ఉన్నటువంటిది నాల్గవ classification ఈ నాలుగు రకాలు classifications చేయడం జరిగింది అంటె ఇంతకు పూర్వము Schedule లో రకరకాలుగా వచ్చాయి అనేటటువంటి వాదాన్ని మరి ఘనము అంగీకరించడం, పునఃపరిశీలన చేయడము, అది ఈ విధంగా classification చేసినట్లయితే న్యాయంగా ఉంటుందని అనుకోవడం జరిగింది ఇది మొదటి objection కు సంబంధించినటువంటిది రెండవ objection ముఖ్య

మైనటువంటిది 30 వేల ఎకరాలపై చిల్లర ఉన్నటువంటివి, 30 వేల ఎకరాలకు లోపుగా ఉండేటటువంటివి ఈ రెండు categories లో ఉండేటటువంటివన్నీ కూడా ఒకటే రకమైన భూములు కాదు కొన్ని saline, tail end, tidal wave కు సరి అయినటువంటివి ఉన్నాయని అనుకొన్నప్పుడు, ఈ తరాలు కూడా ఒక basis గా లేకపోతే, తెలంగాణాలో ఉండె బగానా classification ను categories గా చేసుకోవానికి equivalents గా మార్చుకోవడం జరిగింది అంటె ఇప్పుడు 30 వేల ఎకరము ఉన్నదను కొంటే 30 వేల ఎకరము అంటె కృష్ణా, గోదావరి, తుంగభద్ర వగైరాలాంటివి అన్ని వచ్చినప్పుడు, దీనిల్లో కూడా 1_5 తరములని కొన్ని తరములు, 1 6 అణాల నుంచి క్రింది వరకు ఉన్నటువంటి బగానా classification ఇక్కడ ఉన్నది ఆంధ్రలో 1 నుంచి 11, 12 ఆవిధంగా తరాలు ఉన్నాయి అందుకని 1 నుంచి 5 తరాలు తెలంగాణాలో 16 అణాల దగ్గర నుంచి 12 అణాల వరకున్న ఉన్నటువంటి classification ఒక category లో పెట్టడం జరిగింది అంటె 20_24 రూ ల మధ్యన classification క్రిందికి రావాలంటె, రెండు conditions కావాలి- (1) 30 వేల ఎకరాలకు పై చిల్లర ఉండాలి (2) అది తెలంగాణాలో అయితే 16_12 అణాలు బగానాల క్రిందికి రావాలి, ఆంధ్రలో అయితే 1_5 తరాల క్రిందికి రావాలి ఆ రెండు conditions satisfy అయినప్పుడు అది 20_24 రూ ల classification క్రిందికి వస్తుంది దాని తరువాత రెండవ classification ఒకటి చేయడం జరిగింది అది 30 వేల చిల్లర ఉన్నప్పటికి కూడా, 6, 7, 8 తరములుగా ఉండేటటువంటివి (అంటె డెల్టాస్‌లో), తరువాత బగానా 11 1/2 అణాల నుంచి 9 అణాల వరకు ఉన్నటువంటి classification (b) categories క్రిందికి వస్తుంది అంటె అది 15_18 రూపాయల రేటుకువస్తుంది అంటె 20 రూపాయిలు ఉన్నటువంటి దాన్ని 15 కు తగ్గించడం జరిగింది ఇంకొకటి, మూడవ category కూడా ఉన్నది 9, 10, 11 ఇంకా ఆ తరువాత ఏవైనా తరాలు ఉంటె అవి, 8 1/2 అణాలు క్రింద ఉన్నటువంటి బగానా classification (తెలంగాణాలోనిది) వీటిని 12_15 రూ ల (minimum-maximum) క్రింద arrange చేయడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను దాని తరువాత ఇంతకు పూర్వము మనము ఒక Act చేసుకొన్నప్పుడు కొన్ని sources ను ఒక categories లో పెట్టినాము అది 9_15 రూ లు అనెటటువంటిది ఇప్పుడు 9_14 చేయడం జరిగింది ఆ distinction కూడా చేయబడింది దాని తరువాత ఇదివరకు ఉన్నటువంటి చట్టములోని 20 ఎకరాలు ఆయకట్టు ఉన్నటువంటి చెరువులకు 6_12 రూ లు ఉండాలని మనము ఇదివరకు అంగీకరించి పెట్టుకోవడం జరిగింది దానిని ఇప్పుడు మార్చి 50 ఎకరాలు, అంతకు లోపుగా ఆయకట్టు ఉన్నటువంటి వాటికి 6_12 రూ లు అని పెట్టడం జరిగింది ఇవి దీంట్లో తీసుకు వచ్చిన మార్పులు, మనకు ఉన్నటువంటి main objections ను meet కావడమే కాకుండా, దీంటో ఎక్కువ సంతృప్తికరంగాను, న్యాయంగాను చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను తరువాత రెండవ classification లో కూడా

తరములు రెండు విధాలుగా భాగించడంజరిగింది 1-5 తరములు ఒక categories అని, 6 and above ఇవి కొక category అని divide చేయడం జరిగింది మొత్తానికి దీంట్లో considerable relief ఏర్పడడానికి అవకాశం ఉన్నది దీనివల్ల దాదాపు 1 1/2 కోట్లకు పైగా relief దొరకుతుందని అంచనా కొద్ది లక్షలు హెచ్చు తక్కువ ఉండవచ్చు కనుక, ఇదివరకు వచ్చినటువంటి విమర్శలు గాని, ముఖ్యమంత్రిగారు చేసినటువంటి హామీ గాని, వాగ్దానం గాని, వాటన్నింటికి అనుగుణంగానే ఈ సవరణలు తీసుకురావడం జరిగిందని నేను మనవి చేస్తూ first reading motion more చేస్తున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు — అధ్యక్షా, తమరు ఇదివరకు చెప్పారు, సాధ్యమైనంతవరకు వారు వివరాలు చెప్తేదని వారు బిల్లులో ఉన్నటువంటి విషయాలు మాత్రం చెప్పారు ఆ classifications చెప్పారు మాకు కావలసింది,ఆ first category లో 30 వేల ఎకరాలకుపైన ఉన్నటువంటి sources ఏవిటి, అనేది I (a), I (b) అని ఆ classifications చెప్పారేగాని, వాటి క్రింద వచ్చే sources చెప్పలేదు ఆ sources చెప్పకపోతే, ఏమి ప్రయోజనము మీరు వారు చెప్పుతారు వేచి ఉండమంటే, చాలా ఓపికతో, close గా విన్నాము కాని వారు ఆ sources ఏవో చెప్పలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నేను ఇప్పుడు ఈ classes I and II అని ఈ amended Bill అన్నప్పుడు, ఇవి Collector notify చేయాలి తరువాత, ఈ చట్టములో కూడా ఈ క్రింది విధముగా పెట్టుకొన్నాము

"Any person aggrieved by a notification అంటే collector will have to notify) published under sub-section (1) may within thirty days from the date of publication of the notifica·ion in the district gazettte, prefer an appeal to the Board of Revenue whose decision thereon shall be final" అనేటటువంటిది కూడ ఉన్నది

శ్రీ వి విశ్వేశ్వరరావు — "That is subject to Collector's notification" అవుతుంది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఇప్పుడు మీరు అడిగేది information కదా!

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — నేను మనవి చేస్తాను—Srikakulam లో Nagavali System, విశాఖపట్నంలో ఏమి ఉన్నట్టు అగుపడదు East Godavari Anicut System Yeleru River Channels, West

Godavari Anicut System and Godavari Anicut System Guntur and Krishna Anicut System, Nellore-Pennoar River System, చిత్తూలురులో ఏమీ అగుపడడం లేదు Cuddapah K C Project Kurnool K C Project Thungabhadra Project అనంతపురం, హైదరాబాద్ ఏమి అగుపడడం లేదు Nizamabad Project Rajolubanda, Mahaboobnagar Adilabad—Kadam Project Nalgonda—Musi Project

శ్రీ జి లచ్చన్న .— కదం ప్రాజెక్టుముందు చెప్పలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ప్రాజక్టు క్రింద తొందరపడితే ఎట్లాండి మనవి చేస్తాను కదం ప్రాజక్టు క్రింద 65 వేలు ఎకరాల అయకట్టువస్తుంద నుకోవడము కాని ఇప్పటికి రాలేదు కదా అందుకనే మనవిచేస్తున్నాను

Statement showing the irrigation sources falling under category (i e, sources having an ayacat of acres 30,000 and above)

	Name of the District 1		Name of the source 2
1	Srikakulam		Nagavalli river system Nagavalli river side channel.
2	Visakhapatnam	.	-
3	East Godavari		Godavari Anicut system Yeleru river system
4	West Godavari		Godavari anicut system. Krishna anicut system
5.	Krishna	. .	Krishna anicut system and Godavari anicut system
6.	Guntur	.	Krishna anicut system
7.	Nellore		Pennar river canal system
8	Chittoor		-
9.	Cuddapah	..	K. C Canal system
10.	Kurnool	.	K C Canal Project Tungabhadra Project

1			2
11	Anantapur	—	-
12.	Hyderabad	—	
13	Nizamabad	—	Nizamabad Project
14	Mahabubnagar	—	Rajolibunda Diversion Scheme
15	Karimnagar	—	-
16.	Warangal	—	-
17	Adilabad	—	Kadam Project
18	Medak	—	-
19	Nalgonda	—	Musi Project

శ్రీ జి లచ్చన్న — కడం ప్రాజెక్టు ఇప్పుడు చెప్పుతున్నారు ముందు చెప్పలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — తొందరపడితే ఎట్లాగండి అదే మనవి చేస్తాము కడం ప్రాజెక్టు క్రింద 65 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అనుకోవడము. కాన్ని ఇప్పటికి రాలేదు కదా· అందుకనే మనవిచేస్తున్నాము

I may make it plain to you—ఇంకా ఏదైనా miss అయిందని అనుకొని Miss అయినప్పటికీ ఇది illustrationగా తీసుకోండి According to the Act, there is provision for appeal after collector's notification

కాని నేను జాగ్రత్తగా మీకు ఇక్కడ ఏమి చెప్పినానో దానికి మళ్లీ మేము వెనక్కుపోయామనే దానికు అవకాశం లేకుండా మనవి చేస్తున్నాము 30000 అంతకుపైన ఉన్న సిస్టమ్సు మన ఆంధ్రదేశంలో ఏమి ఉన్నవో మీకందరకు తెలుసు మాకు ఉన్న information బట్టి ఇది పూర్తి లిస్టు—this is fairly exhaustive ఒక విషయం Careful గా మనవిచేస్తున్నాము The notification by the Collector and an appeal thereon is the final word.

ఈ క్లాజ్ 1 లో కూడ తరకుల ప్రకారం వచ్చే division ఎట్లావస్తోందో చెప్పాము ఇప్పుడు మీరు చదివినవి 20 to 24 క్రిందకు 1 to 5 తరములు వస్తాయి.

శ్రీ వి విశ్వేశ్వరరావు ,— 5 వేల నుంచి 39 వెల ఎకరకు ఒకే క్లాస్‌ఫికేషన్ క్రింద వస్తాయని రెండవ కేటగరీ అని చెప్పారు—మీరు ఇప్పుడు చెప్పిన అన్ని షరతులతో, omissions తో కలిపి చెప్పండి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నావద్ద ఉన్నంతవరకు చెబుతున్నాను ఏమో దాచి పెట్టేమాట లేదు Subject to my remarks that this is illustrative చదువుతున్నాను

Statement showing the irrigation sources falling under category II (i e, sources having an ayacut of acres 5,000 and above but below acres 30 000)

Name of the District 1		Name of the source 2
1 Srikakulam	—	Wadada Channel Bhyri Channel Polaki Channel Sayannagedda channel Sunnamudigedda Jalumuru channel Narayanapuram Anicut scheme Vegavati Anicut system
2 Visakhapatnam	—	-
3 East Godavari		Timmaraju tank
4 Krishna		Muniyeru system
5, West Godavari		-
6 Guntur	...	-
7. Nellore		Mopad Reservoir Rallapad Project (Stage II)
8 Chittoor		Swarnamukhi Project Arniar Project
9. Cuddapah		Lower Sagileru Project
10 Kurnool		Vardarajamma Tank (Cumbum tank)

	1		2
11	Anantapur		Pennar Kumudvati Project Bhyravanitippa Project Upper Pennar Project
12	Hyderabad		-
13	Nizamabad		Pocharam Project
14	Mahabubnagar	—	Koilsagar Project
15	Karimnagar	—	Manair Project
16	Warangal	—	Ramappa Project Lakhnewaram Project Pakhal Project
17	Adilabad	—	-
18	Medak	—	Mahbubnagar Project
19	Nalgonda	—	Asifnahar Project Dindi Project Pendli pakhala Project
20.	Khammam	—	Wyra Project Palair Project

శ్రీ పి సత్యనారాయణ — ఆయకట్టు వివరాలు చదువుతున్నారు అయితే average ఒకదానికి ఇంకొకదానికి తేడా ఉంటుంది 1 1/2 కోట్లు relief యివ్వామంటున్నారు అది ఎంత యిచ్చారో అర్థముచేసుకొనుటకు Average కూడ ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు — మాకు ఉన్న ఇబ్బందులను కూడ దృష్టిలో పెట్టుకోవాలి Project పేరు చెప్పినప్పుడు average కూడ చెప్పితే బాగుంటుంది Average తరంవారీ కూడ యిస్తే బాగుంటుంది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మావద్ద ఉన్నంతవరకు రేపు గౌరవ సభ్యులకు స్టేటుమెంటు అందజేస్తాము.

ఫలానా వాటి క్రింద ఎన్ని ఎకరాలు ఉన్నవో చెబుతాము నాగార్జునసాగర్—38 వేలు పైచిల్లరా, గోదావరి—4 లక్షల 41 వేలపైచిల్లర, ఏలేరు—76 వేల 200 పైచిల్లర, వెస్టుగోదావరిలో 4 లక్షల 75 వేల పైచిల్లర, గోదావరిజిల్లాలో కృష్ణాఆనకట్ట సిస్టమ్

48 వేల పైచిల్లర, కృష్ణాజిల్లాలో 6 లక్షల 41 వేలపైచిల్లర గుంటూరుజిల్లాలో 4 లక్షల 78 వేలపైచిల్లర, పెన్నారు—2 లక్షల 20 వేల పైచిల్లర కె సి కెనాల్ కడప 88 వేలపైచిల్లర, కె సి కెనాల్ కర్నూల్—ఒకలక్ష 14 వేల పైచిల్లర, తుంగభద్ర—లక్ష 49 వేలపైచిల్లర, నిజామాబాద్ సుమారు రెండులక్షల 20 వేలు, రాజోలిబండ డైవర్షన్ 51 వేల పైచిల్లర

శ్రీ వి. సత్యనారాయణ — ఇందులో తరంవారీగా చెప్పలేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —రేపటికి వాళ్లవద్ద ఉన్న వివరాలు ఇస్తారు ఈ లోపల మనం యీ బిల్లును డిస్కస్ చేయవచ్చును మొదట యీ బిల్లుపై గోవిందరావుగారు మాట్లాడుతారు

శ్రీ కె గోవిందరావు — అధ్యక్షా, ఈ బిల్లు గురించి ఆలోచించేముందు అసలు యీసవరణబిల్లు ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు తేవలసివచ్చింది అనే విషయం మనం జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది లోగడ శాసనసభ సమావేశములో ప్రభుత్వం యీ ఎడిషనల్ ఎసెస్‌మెంట్‌బిల్లు తీసుకువచ్చి, తొందరతొందరగా పాస్ చేయటం, ఆ బిల్లువల్ల రైతాంగంపై మోయలేని పన్నుల భారం పడుతుందనే ఆందోళన ఆలజడి ప్రజలలో ఏర్పడటం, యీ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్ర దేశం నలుమూలలా బ్రహ్మాండమైన ఆందోళన రావటం, అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా అలజడి చెందటం, వ్యవధి తక్కువ ఉన్నప్పటికీ, ప్రభుత్వం అతిత్వరగా బిల్లు పాస్‌జేయటానికి ప్రయత్నించినపుడు వేలాది ప్రజలు రైతులు హైదరాబాద్‌కు వచ్చి తమ ఆందోళన వ్యక్తపర్చటం సభవారికి తెలియనిదికాదు ఆయినప్పటికీ, ప్రభుత్వం ప్రజలయొక్క ఆందోళనను మన్నించకుండా, ప్రజల బాధ గమనించ కుండా తమ పక్షంవారు సైతం యీబిల్లును వ్యతిరేకించినప్పటికీ క్రమశిక్షణ పేరుతో ఏదో విధంగా వారిని ఒప్పించి, తమకు ఉన్న సంఖ్యాబలంతో ఎలాగోఅలా ఆ బిల్లు పాస్‌చేసి చట్టం చేయటం జరిగింది దీనిలో ఉన్న లోతుపాతులు ఆలోచించటానికికూడ ప్రజలకు అవకాశం ఇవ్వటం యీ బిల్లు పాస్‌చేసి రైతులపై శాశ్వతమైన భారం వేయటంతో (ప్రజలకు) విధిలేక ఇంకో మార్గంలేక ప్రజలు సత్యాగ్రహం చేసేంతవరకు పరిస్థితిఏర్పడటం జరిగింది. మొత్తం అన్ని పక్షాలవారు ఏకమై ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి సత్యాగ్రహం చేయుటా [illegible]కొన్నారు, ప్రజలయొక్క [illegible] అభిప్రాయానికి వ్యతిరేకంగా ఒక చట్టం [illegible] రుద్దటానికి ప్రభుత్వం ప్రయత్నం చేసినపుడు కాంగ్రెస్‌వాదులు సైతం, [illegible] సైతం [illegible] సత్యాగ్రహం చేయటానికి ముందుకువచ్చిన సంగతి సభవారికి తెలుసు కేవలం [illegible] ప్రతిపక్ష వారితో [illegible] కాంగ్రెస్‌వారితో పాటు, అనేక జాతీయ ఉద్యమాలలో పనిచేసినవారితో పాటు [illegible] సత్యాగ్రహం చేయుట [illegible] [illegible] ప్రభుత్వాలలో [illegible] వ్యతిరేకంగా ఆందోళన [illegible] సత్యాగ్రహం చేయవలసివచ్చింది. [illegible]

The Andhra Pradesh Land Revenue (Additional Assessment and Cess Revision (Amendment) Bill, 1962

యీనాడు దురదృష్టవశాత్తు ఆందోళన చేయవలసివస్తోంది ఇక వేరే మార్గంలేక సత్యాగ్రహంచేస్తున్నాము" అని చెప్పే దశకు రావటం పథవారికి తెలుసు ఐక్యకార్యాచరణసమితి ఏర్పడి సత్యాగ్రహంచేసే సమయానికి—అక్టోబరు 21 వ తారీఖున అకస్మాత్తుగా మన సరిహద్దులపై చైనా దురాక్రమణ జరపటం, విపత్కర పరిస్థితులు ఏర్పడటం జరిగింది ఐక్య కార్యాచరణసమితి కూర్పుని ఆలోచించి, దేశాన్ని ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి అర్థం చేసుకొని, దేశములో ఉన్న పరిస్థితి గమనించి యీ సత్యాగ్రహం ఇప్పుడు చేయటం మంచిదికాదని భావించి దానిని ఉపసంహరించుకోవటం జరిగింది సత్యాగ్రహం ఉపసంహరించుకోబడటాన్ని అవకాశంగా తీసుకొని యీ భూమిశిస్తు హెచ్చింపు చట్టం ప్రభుత్వం అమలుజరపటం మంచిదికాదని. యీనాడు దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి యీ భూమిశిస్తు హెచ్చింపు విషయం వాయిదా వేయాలని, ఆ చట్టం అమలు జరపవద్దని కార్యాచరణసమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయంకూడ అందరికి తెలిసినదే, ఇంత జరిగిన తర్వాతకూడ భూమిశిస్తు హెచ్చింపు చేయకతప్పదని, అది అమలుజరగవలసినదేనని నిన్న ముఖ్య మంత్రిగారు చాలా తేలికగా చెప్పటము భావ్యమా అని అడుగుతున్నాము దేశంలో ఈ అవాంతర పరిస్థితియే ఏర్పడకపోతే ఆనాడు అన్ని వర్గాల ప్రజలచే సత్యాగ్రహం జరపబడి, యీనాడు ఎంతోమంది బహుశా జైళ్లలో ఉండవలసిన పరిస్థితి వచ్చిఉండేది దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని, దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితిని గుర్తించి సత్యాగ్రహము వాయిదా వేసుకొన్నాము ఈ నాడు ఏర్పడిన అవాంతర పరిస్థితులతో నిమిత్తం లేకుండా, యీనాటి క్లిష్ట పరిస్థితులతో ప్రమేయం లేకుండా, యీ భూమి శిస్తు హెచ్చింపుచట్టం అమలు జరపటం ఎంతవరకు క్షేమమో ఆలోచించండి ఈనాడేర్పడిన అవాంతర పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, రైతాంగం క్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆలోచించాలి ఈనాడు ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించకపోవటం చాలా శోచనీయమైన విషయమని నేను మొట్టమొదట మనవిచేస్తున్నాను అక్టోబరు 21 తర్వాత—ఈ నాలుగైదువారాలలో మనదేశంలో అన్ని రంగాలలో మనం ఊహించనంతగా మార్పులు వచ్చినవి, అన్నింటికంటే ముందు మనకు దేశరక్షణ ముఖ్యమని భావించి. మన శక్తులన్నీ అందుకు వినియోగించాలని నిశ్చయించు కొన్నాము. యుద్ధరంగంలో నిలబడుతున్న సైనికుని విషయం ఆలోచించాలని అనుకొంటున్నాము మనం అన్ని విధాలా దేశరక్షణకు త్యాగంచేయటానికి సిద్ధంగా ఉన్నాము దేశరక్షణకే మన ఉత్పత్తులు పెంచుకోటానికి కృషిచేస్తున్నాము. యుద్ధపరికరాల ఉత్పత్తి పారిశ్రామిక ఉత్పత్తి, ఆహారధాన్యాల ఉత్పత్తి అధికంచేసుకోవాలి, దుబారా తగ్గించుకోవాలి, అని భావించి దానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాము. సెలక్టుకమిటీ అనవసరంగా ఇతర చోట్లకు వెళ్లవలసి ఉన్నప్పటికీ మానుకొన్నాము. మనదేశంలో యుద్ధ పరిస్థితి క్రియేట్ అయినతర్వాత అన్నీ దేశరక్షణకొరకే వినియోగించటానికి సిద్ధపడుతున్నాము స్థానికసంస్థలలో డి. ఏ మెర్జ్ చేసిన స్కేల్సు ఒకటి రెండు నెలలు అమలుజరిపిన

తర్వాత కూడ యుద్ధపరిస్థితి క్రియేట్ అయిన తర్వాత, దాని అమలు ఆపుచేశారు మనం అన్ని రంగాలలోను—చివరకు సంగీత సాహిత్యములలో కూడ యుద్ధ అవసరములకు, దేశరక్షణకే తోడ్పడేవిధంగా ప్రయత్నిస్తూ, అవన్నీ మన దేశరక్షణ చర్యలకు సబ్సిడరీగా ఉండునట్లుగా ప్రయత్నం చేస్తున్నాము అన్ని విషయాలలో ఆవిధంగా మార్పుచేసుకొంటున్నప్పుడు యీశిస్తు హెచ్చింపు దేశరక్షణకు సంబంధం లేదని చెబుతే ఆశ్చర్యంగా ఉంది అన్ని వర్గాలవారము అన్ని పక్షాలవారము ఐక్యంగా సంపూర్ణ దేశభక్తితో దేశ రక్షణ కోసం పూనుకొంటామని మనం నిన్న తీర్మానం చేశాము అందుకు అనుగుణ్యంగా మనం అన్ని రంగాలలో ఉత్పత్తి అధికం చేయటానికి, వ్యవసాయోత్పత్తి పెంపొందింపచేయటానికి ప్రజలలో శక్తి ఉత్తేజం పెంపొందింపజేయటానికి కృషిచేయవలసిన యీసమయంలో రైతులపై మోయలేని భారాన్ని, బరువును పడవేయటం మంచిదికాదని కోరుతున్నాను మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రము, ఆహారధాన్యాల విషయంలో మిగులురాష్ట్రము రైతాంగం వ్యవసాయోత్పత్తి ఎక్కువచేసి, ఎక్కువ పంట పండించి యీక్లిష్టపరిస్థితిలో మనకు ఆహార కొరత తీర్చటానికి తీవ్రంగా కృషిచేయవలసిన అవసరం ఉన్నదని మనమంతా గుర్తించాము మనము అంగీకరించిన విషయం ఆచరణలో పెట్టవలసివచ్చినపుడు—రైతులపైన యీశిస్తుల భారం ఎంత తక్కువ ఉంటుందో ఆలోచింమమని కోరుతున్నాను దేశరక్షణ కార్యక్రమంవేరు, అధికోత్పత్తి వేరు, భూమిశిస్తు హెచ్చింపు చేయటం వేరు, అని అనుకోవటం ఎంతవరకు సవ్యమైనదని అడుగుతున్నాను

ఈ రోజున మనం రైతాంగానికి incentive యివ్వాలని, రైతాంగాన్ని ఉత్సాహపరచి ఎంత వీలు అయితే అంత ఎక్కువ ఉత్పత్తి సాధించమని చెప్పాలని అనుకుంటున్నాము, Additional Assessment Act పీకలమీద కత్తిగా పెట్టి ఈ సంవత్సరం డిశంబరు దగ్గర నుంచి దాని ప్రకారం వసూలు చేయడానికి ప్రారంభిస్తే యిక మనం వెళ్ళి ఏ విధముగా గ్రామాలలో ప్రజలను ఉత్సాహపరచ గలము ఏ విధంగా దేశానికి వచ్చిన ప్రమాదాన్ని గురింప చేయ గలుగుతాము, ఏ విధంగా అధికోత్పత్తి చేయించగలుగుతాము అని నేను అడుగుతున్నాను ఇప్పుడు తీసుకు వచ్చిన బిల్లు గురించి మేము చెప్పటం లేదు ఇది చిన్న relief అనే సమస్య కాదు, మొట్ట మొదట తీసుకు వచ్చిన చట్టం అది ఏ పరిస్థితులలో వచ్చినది? ఆ నాడు యుద్ధం లేదు, ఈ నాడు దేశంలో ఉన్న పరిస్థితి అంతా మారిపోయినప్పుడు ఈ చట్టం గురించి పునరాలోచన ఎందుకు చేయకూడదు అని అడుగుతున్నాను ప్రభుత్వం వారు దీనిని తేలికగా త్రోసివేయకుండా కొంచెం rerious గా ఆలోచించాలి దానివల్ల వచ్చేటటువంటి sepercussions ఏ విధంగా ఉంటాయి, గ్రామాలలో ఉండే రైతాంగం ఏ పరిస్థితిలలోకి వెడుతుంది, ఈ చట్టంను వెంటనే అమలు జరిపినట్లయితే ఏ విధమైన పరిస్థితి వస్తుందనే విషయం ఆలోచించకుండా తొందరపడి, అవకాశం చిక్కింది గదా అని permanent గా 100 కి 100 పాళ్ళు రుద్దివేసేయడం ఏమాత్రం

కూడ న్యాయము కాదు న్యాయం కాకపోవడం మాత్రమే కాదు. చాలా కష్టం వస్తుంది మన దేశ రక్షణ కృషికి కూడ చాల భంగం కలుగుతుందని నేను చాల బాధ పడుతున్నాను మేముకొన్ని మార్పులు చేశాము గదా 1 1/2 కోట్లు తగ్గుతుంది అని చెప్పారు Additional Assessment Act ప్రకారం వసూలు అయ్యేది 5 కోట్లు మాత్రమే ఉంటుంది అట్టిలేదు. అందులో రు 1 1/2 కోట్లు 2 కోట్లు తగ్గిపోతుంది కాబట్టి బాగానే ఉంటుంది ఎందుకయ్యా మీకు objection అని అనవచ్చు మేము లోగడే చెప్పాము దీనివల్ల రు 5 కోట్లే పెరుగుతుంది అనే మాట నిజంకాదని కనీసం 10 నుంచి 15 కోట్ల వరకు పెరిగే ప్రమాదం ఉన్నదని అనాడే చెప్పడం జరిగింది Collectors conference జరిగినప్పుడు కూడ మాకు తెలిసిన సమాచారం ఏమిటంటే ఏ పరిస్థితులలోను 7 8 కోట్ల రూపాయలకు తక్కువ లేకుండా ఉంటుందని అనుకున్నట్లుగా తెలిసింది కోటి, కోటిన్నర రూపాయలు తగ్గుతుందని చెప్పిఉన్నారు ఆ లెక్కల సంగతి తరువాత చెపుతాము అదే నిజం అయితే ఒకటి, ఒకటిన్నర కోట్లు తగ్గినప్పటికి 5 కోట్లపై చిల్లర యింకా భారం ఉంటుంది ఇప్పటికె రైతాంగం దగ్గర నుంచి అనేక రూపాయలలో వసూలు చేస్తున్నాము ఈ రోజు దేశరక్షణ కోసం ప్రత్యేకంగా వసూలు చేయడం జరుగుతోంది ఇవికాక శాశ్వతంగా వేస్తునట్లయితే రైతాంగానికి ఒక shock గా ఉంటుంది. ఇది చాల బాధ కలిగింస్తుందని నేను మరొకసారి చెబుతున్నాను మేము ఏమి మార్పులు చేయలేదా అంటున్నారు ప్రభుత్వం చేసిన మార్పులు ఏమిటో స్పష్టంగా అర్థము చేసుకోవాలి. ఇంతకు ముందు సభ్యులు అనేకమంది చెప్పినట్లు మాకు తగినటువంటి వివరాలు యివ్వాలి వివరాలు ఇవ్వకుండా ఏ ప్రాజెక్టు ఎందులోకి వస్తుందో చెప్పకుండా "మేము చెప్పినది న్యాయమే అనుకోండి". కాని యిలాంటివి ఉండవచ్చు అని question marks కామాలు ఇవన్నీ పెడుతూఉంటే అదిసహజముగా అనుమానం కలిగిస్తుంది ప్రభుత్వం చెప్పినటువంటివి కాకుండా యింకా యితరత్రా ఉన్నాయేమోనని అనుకోక తప్పదు మాకు లెక్కలివ్వడానికి ఏమి కష్టం అని అడుగుతున్నాను. క్రిందటిసారి Additional Assessment Act పెట్టినప్పుడు select committee stage లో ఉండగానే అనేకమైన figures తీసుకు వచ్చారు జిల్లా జిల్లాకు ఆయకట్టులలో సహా, తరంవారిగా అనేక మైన లెక్కలు కొంత వరకు యిచ్చారు ఈ రోజున కొత్త బిల్లు ప్రకారం ఏ category క్రింద ఎంత వస్తుంది, ఏ తరంక్రింద ఎంత వస్తుంది, ఏ grouping వల్ల ఎంత additional tax పడుతుంది, ఎంత పడడంలేదు అనే వివరాలు యివ్వడానికి సంపూర్ణ అవకాశము ఉన్నది అవకాశం లేదు అనేది ఏమాత్రం నిజంకాదు అవన్నీ యిక్కడ పెట్టి ఉన్నట్లయితే కొంతవరకు అర్థంచేసుకొని relief ఎంత వరకు ఉన్నది, ఎంత వరకు లేదు అనేటటువంటిది కూడ ఆలోచించటానికి తోడ్పడి ఉండేది. అదేమి లేకుండా old figures తీసుకు వచ్చి నాలుగు మాటలు చెప్పుకొని categories అని చెప్పాము అని అంటే అది ఎట్లా సరిపోతుందో నాకు అర్థం కావడం లేదు

శాశ్వతమైనా చట్టాన్ని చేసుకుంటున్నప్పుడు దానివల్ల వచ్చే effect ఏమి, దానివల్ల repercussion ఎంత ఉంటుంది అనేది అర్థం చేసుకోడానికి అవకాశం లేకుండా ఒక బిల్లు తీసుకు వచ్చి ఇది కొంత వరకు relief గదా అని చాలా తేలికగా మాట్లాడడం న్యాయమా అని అడుగుతున్నాను. గంపెడంత మీదవేసి అందులో పిడికెడు తీసివేసి యిది relief కాదా అంటే ఎంత హస్యాస్పదంగా ఉంటుందో యిదికూడ అలాగే వుంటుందని నాకు అనిపిస్తున్నది ఇంతకుముందు తరాల పద్ధతి తీసిపారేశారు. దానిని మళ్ళీ పెట్టడానికి ప్రయత్నం చేశారు చేయలేదు అని మేము అనడం లేదు. Schedule లో కొంత మార్పులు చేశాము అన్నారు. ఇందులో కూడ చాలా పెద్ద ప్రమాదం కన్పిస్తున్నది. కలెక్టర్లకు అవకాశం యిచ్చాము అన్నారు లోగడ ఈ schedule ఏర్పాటు చేసినప్పుడు మేము చెప్పాము రైతాంగానికి appeal చేసుకోవడం అనేది తెలియకపోవచ్చు, లేక జిగెట్ నోటిఫికేషన్ చూసుకోకపోవచ్చు అందుచేత కలెక్టర్ల చేతిలో పెట్టడం కాకుండా schedule చివరలో appendix గా పెట్టండి అంటే అప్పుడు అంగీకరించి Additional Assessment Act కు కలిపారు ఈనాడు ఎందుకు ఆపద్ధతి తీసివేయాలి? అవసరం అయితే Assembly లో తీసుకురావచ్చు Additional గా కలుపుకోవచ్చునని ఇంతకుముందు పెట్టుకున్నాము. అదే పద్ధతులలో ఈ రోజు చేయడానికి మనకు వచ్చిన యిబ్బంది ఏమిటి? శాశ్వతమైన measure ను తీసుకువచ్చి ప్రజల నెత్తిపై పెట్టేటప్పుడు జాగ్రత్తగా నిదానంగా, దేశపరిస్థితులన్ని సమగ్రమైన పద్ధతిలో తీరికగా కూర్చుని ఆలోచించాలి క్రొత్తగావచ్చిన సవరణ చట్టంలో యిచ్చిన విశేషాలు చూచి నప్పుడు maximum, minimum rates లో ఏవో చిన్న చిన్న సవరణ చేశారు ఒక రూపాయి అటు ఒక రూపాయి ఇటు, అదేవిధంగా షెడ్యూలులో చిన్న మార్పులు చేశారు. అంతే తప్ప యిది పెద్ద concession అని చెప్పడానికి అవకాశం లేదని అంటున్నాను ఈ రోజున మెట్టకు సంబంధించినంత వరకు ఒక్క దమ్మిడీ కూడ తగ్గిఅవకాశము లేదు యథా పూర్వకంగానే ఉంటుంది మూడవ తరగతి Irrigation sources చూసుకునేటట్లయితే minimum అనేది ఉండడము మూలంగా 100% పెరగడం కాకుండా 300%, 400% పెరిగేటటువంటి ప్రమాదం కనిపిస్తున్నది మా ప్రాంతంలో చెరువుల క్రింద 50 ఎకరాల లోపు ఉన్నటువంటివిచాలా తక్కువ 50 ఏకరాలపైనా వుంటాయి ఇవన్ని third category లో పెడతారు 100% పెరుగుతుంది 100% పెంగడం కాకుండా minimum 9 రూపాయలకు పెడుతుంది రు. 3—5—0 ఉన్నటువంటివి 9 రూపాయల వరకు వెళ్ళేటటువంటి పరిస్థితి ఉన్నది, ఇంతే కాకుండా 300% వరకు యింకాపైకి కూడా పెరిగేటటువంటి అవకాశాలున్నవి Inams విషయం యింతకు ముందే చెప్పాము శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలో ఈనామ్సు విషయంలో 800% వరకు పెరిగే ప్రమాదం ఉన్నదని ఆ రోజున చెప్పాము ప్రభుత్వం వారు దానిపైన

తప్పకుండా ఆలోచిస్తాము, వచ్చే అసెంబ్లీ సమావేశంలో దానికి కావలసిన amendment చేస్తామ అన్నారు కాని ఆచరణలో అట్లా జరగలేదు, వేగం మేలు కొంటా రేమోనని నేను ఒక non official bill కూడ యిచ్చాను. అదికూడ జరగలేదు ఇచ్చినటువంటి concessions చాల minor concessions చాల నామ మాత్రమైనవి ఇతర రాష్ట్రాలలో అసలు బిల్లులే మానుకొని, దేశ పరిస్థితులలో రైతాంగం యొక్క చైతన్యాన్ని రైతాంగం కృషిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని concessions యిస్తున్నది. అటువంటి పరిస్థితులలో అసలు యిది concession కాదని, ఒక వేళ ఉన్నప్పటికి చాల nominal concession తప్ప పెద్ద concession అని నేను అనుకోవడం లేదు ఏ కారణాలవల్ల ఈ చట్టాన్ని తీసుకు రావద్దు అన్నాము ? ఇది చాల నష్టదాయకమని రైతాంగానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తుందని చెప్పుతున్నాము అది అందరికే తెలిసినటువంటి విషయమే ఈ రోజున క్రొత్తగా యిచ్చిన facts and figures తీసుకున్నప్పుడు కూడ రైతాంగం యొక్క జీవిత పరిస్థితులలో రెండు పంచ వర్ష ప్రణాళికల తరువాత కూడ చెప్పుకో తగ్గ మార్పు రాలేదు పైగా వ్యవసాయ ఖర్చులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మనం అనుకున్నటువంటి పెద్దపెద్ద మార్పులు రాలేదు Production కూడ పెద్దగా పెరిగినటువంటిది ఏమి కనబడదు

స్టేట్ ఇన్‌కంలో చూసినప్పుడు ఎక్కువభాగం రైతాంగంపై పడుతున్నది ఈమధ్య వచ్చిన స్టాటిస్టికల్ బులిటెన్ చూసినప్పుడు యీ విషయం స్పష్టంగా తెలుస్తుంది. 1955-56 నుండి 1961-62 సంవత్సరాలకు చూసినప్పుడు 108 కోట్ల రూపాయలు అదనంగా సంపాదించడం జరిగింది దీనిబట్టి రైతాంగంపై ఎంత భారం పడినదో మీరు ఊహించవచ్చు. ఉత్పత్తి మాత్రం ఆ మేరకు పెరగడంలేదు ఇందుకు ఒకసారి చూడండి వరి, గోధుమ మొదలైన ఆహారపదార్థాల ఉత్పత్తి 1958-59 వ సంవత్సరంలో కంటె 1960-61 వ సంవత్సరములో చాలావరకు తగ్గి పోయినది ప్రజల ఆదాయం పెరిగినది కాబట్టి వారినుండి వసూలు చేస్తాము అనే వాదన సరియైనది కాదు ప్రజల ఆదాయం ఏమాత్రం పెరగలేదు కనుక, వారిపై యీ అదనపు భారముచేయడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను మా విశాఖ పట్నం జిల్లాగూర్చి మనవిచేస్తాను ఈమధ్య వచ్చిన వరదవలన అక్కడ రెండు కోట్ల రూపాయిలవరకు నష్టంవచ్చినది సరియైన మరమ్మతులు లేకపోవడంవలన, డ్రైనేజ్ సౌకర్యాలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంవలన చాలా నష్టపడడం జరుగుతున్నది ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి యీవిధంగా ఆ ప్రాంతములో వరదవస్తుంది. మూడు నాలుగడుగుల ఎత్తున ఇసుక మేటవడిపోతుంది. దానిని తీసివేయడానికి బుల్‌డోజర్లు యివ్వరు అంతేగాక దీనివలన రెండువేలరూపాయిల వరకు రైతుకు ఖర్చు అవుతుంది. రైతులు యీనాడు చాలా ఋణగ్రస్తులైవున్నారు. లోగడనే యీ చట్టముచేయడము మంచిది కాదని మేము చెప్పాము అయితే

ప్రభుత్వము దీనిపై ఒక వాదన తీసుకురావచ్చును దేశము ఇప్పుడు అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్నది. యీ సమయములో ఇది వేయకపోతే దేశాన్ని ఎలా రక్షించుకోగలము? అని వారు అనవచ్చును అదనపు ఆదాయానికి ఇంకా మనకు అనేక మార్గాలున్నాయి వాటిని అవలంబించడం వలన ప్రజలకు కూడ ఎక్కువ యిబ్బంది వుండదు. ప్రభుత్వానికి కూడ అవసరమైనంత ఆదాయం వస్తుందని మనవిజేస్తున్నాను ఇంతవరకు ప్రభుత్వం ప్రతిష్ట దెబ్బతింటుందనే విధంగా ఆలోచిస్తూవచ్చింది అది ప్రొహిబిషన్ విషయము దీనిని తీసివేస్తే మనకు అదనపు ఆదాయము రావడానికి అవకాశమున్నది అయితే, యిప్పుడు ప్రభుత్వం యిదివరకు తన పట్టుదలను కొంతవరకు సడలించి, దానిని గూర్చి పునరాలోచిస్తామన్నందుకు సంతోషమును తెలియజేయుచున్నాను దేశములోని అవాంతర పరిస్థితి దృష్ట్యా పట్టుదలతో వ్యవహరించడం అంత మంచి పని కాదు అది గమనించి యిదివరకు తమ పట్టుదలను కొంతవరకు సడలించి తిరిగి ఆలోచిస్తామనడం చాలా బాగున్నదని మరొకసారి తెలుపుతున్నాను అయితే, మళ్లీ చిన్న నీరాషాపులను పెడతామని అంటున్నారు ఆవిధంగాచేయద్దని ఒకేసారి దీనిని రద్దు చేయమని తెలియజేయుచున్నాను మేము కూడ ప్రజలను అడిగాము వారు యీ నీరాషాపులకు సుముఖముగాలేరు అంతేగాక, రాజ్యాంగచట్టమునకు సంబంధించిన ప్రతిబంధకాలు కూడ ఏమీ లేవు యు పి వారికి లేని ప్రతిబంధకాలేమీ మనకు ప్రత్యేకింగాలేవు ధైర్యంగా, సాహసముతో దేశక్షేమం దృష్ట్యా దీనిని రద్దు చేయమని నేను కోరుతున్నాను అంతేకాదు ఇంకా డబ్బు కావలయుననుకుంటే యుద్ధకార్య క్రమాల నిమిత్తం ప్రత్యేక సర్‌చార్జిని ఎందుకు విధించకూడదు? గ్రేడెడ్ సర్‌చార్జి గూర్చి చెబితే అది ఒకఎకరం రెండు ఎకరాలున్న చిన్న రైతాంగం మీద పడుతుందని యిదివరకు రెవిన్యూమంత్రిగారు అన్నారు వారిమీద పడకుండ 50 రు 100 రు లు కట్టే వారిపై యీ గ్రేడెడ్ సర్‌చార్జి విధించవచ్చును ఆ విధంగా విధించడానికి మాకు ఎట్టి అభ్యంతరం లేదని మనవిజేస్తున్నాను

ఇటువంటి శాశ్వతమైన దానిని ప్రజలపై తీసుకువచ్చి రైతాంగములో అసంతృప్తిని, అలజడిని కలిగించేదానికంటె గ్రేడెడ్ సర్‌చార్జి విధించడం బాగుండుందని, దానివలన ప్రభుత్వం ఆశించినట్లుగా యుద్ధ కార్యక్రమాలకు అవసరము కూడ తీరుతుందని మనవిజేస్తున్నాను. దీనిని గూర్చి తిరిగి ఆలోచించవలసినదిగా ప్రభుత్వమును కోరుతున్నాను "వేసేద్దాం, యివ్వక ఏమి చేస్తారు, ఏమిచర్యాలు [illegible] రైతాంగం యివ్వగలదు" అనే విధంగా మాత్రం దీనిపై ఆలోచించవద్దని మనవిజేస్తున్నాను. దేశక్షేమందృష్ట్యా యీవిధంగా చేయడం అవసరం. శాశ్వతంగా ప్రజలపై భారంగా వచ్చే దీనిని తీసుకురావడంవలన యిది ప్రభుత్వము అనుకునే సత్ఫలితాను ఎన్నటికీ యివ్వదు. దేశరక్షణకుగాను విరివిగా సహాయం చేయండి అని మేము రేపు గ్రామాలకు వెళ్లి చెప్పడానికి కూడ యిది మాకు [illegible] ఇబ్బందిగా తయారవుతుంది. ప్రజలలో

నిరాశ ఎక్కువై పోతుంది కనుక దీనిని పూర్తిగా విరమించుకొనడాన్నిగూర్చి సీరియస్ ఆలోచించి ఆ విధంగా చేయవలసిందిగా కోరుతూ మరొకసారి కోరుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జె వెంగళరావు (వేంసూరు) — అధ్యక్షా, ఈ సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను లోగడ యీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు అమలులో వచ్చే కొన్ని కష్టాలను గూర్చి ప్రభుత్వమునకు దృష్టికి తీసుకువచ్చినప్పుడు ముఖ్య మంత్రిగారు వాటిని తప్పక సరిచేస్తామని వాగ్దానము యిచ్చి ఆ ప్రకారమే తిరిగి సవరించి తీసుకువచ్చినందుకు వారికి అభినందనలు తెలుపుతున్నాను ఇప్పుడే ప్రతి పక్షసభ్యులు మాట్లాడారు ఈ సవరణ బిల్లువలన కూడ ఏమీ లాభం లేదన్నారు. కొంతమంది దీనివలన ఏమీ మంచి జరగదని మోషన్ కూడ తీసుకువచ్చారు రాజ కీయంగా దీని నుపయోగించు కొనడానికి ప్రయత్నిస్తున్నారని నేను అనుకుంటున్నాను రైతాంగముకు దీనివలన రిలీఫ్ ఏమీ దొరకదంటున్నారు అంతేగాక మాకు సరియైన సమాచారం అందజేయలేదనే వాదన కూడ తీసుకువస్తున్నారు మామూలు సభ్యులు ఆమాట అంటే అందులోఅర్థమేమైనా వుంటుందేమోగాని జాయింట్ సెలెక్టు కమిటీలో సభ్యులుగా వున్నవారు కూడా ఆ మాట అనడం న్యాయం కాదని మనవి జేస్తున్నాను నేను, లచ్చన్నగారు, గోవిందరావుగారు జాయింట్ సెలెక్టు కమిటీలో సభ్యులముగా వున్నాము అక్కడ ఇచ్చిన కాగితాలుపెట్టుకొనడానికి ఇంట్లో స్థలం కూడ చాలడం లేదు అంత సమాచారాన్ని యిచ్చారు అంతేగాక, 1-క్లాసు 2-క్లాసు 3-క్లాసు లలోకి ఏవేవి వస్తాయో అది కూడ తెలియడం లేదన్నారు ప్రభుత్వం యిచ్చిన సమాచారాన్ని ఒకసారి వివరంగా చదివితే, అర్థమవుతుందని మనవి జేస్తున్నాను

శ్రీ కె. గోవిందరావు:— జాయింటు సెలెక్టు కమిటీలో 79 ప్రాజెక్టులగురించి యిచ్చారేగాని మిగతా కాలవలు, రిసర్వ్స్, రివర్ ఛానల్స్ క్రింద వున్న ఆయకట్టుల గురించి వివరాలు యివ్వలేదు చెరువులకు సంబంధించి మాత్రమే యిచ్చారు

శ్రీ జె, వెంగళరావు — 4వ క్లాజు లో రివర్ ఛానల్స్‌కు సంబంధించి లేదు టాంక్స్ గురించేవున్నది వారికి అది నాకు కాకూడదని మనవి చేస్తున్నాను గత మూడు రోజులనుంచే జరిగిన చర్చ చూస్తే నాకు చాల సంతోషము కలిగింది ఈ వేళ యీ సవరణ బిల్లు మీద యింత చర్చవుండదు అనుకున్నాను సభవారంతా దేశరక్షణకు నడుంకట్టి ముందుకు దూకుతాము అంటున్నారు 1, 2 రూపాయలు పన్నువేస్తే పెద్ద బాధపడరు, యిచ్చేస్తారని ఆశించాను కాని యీవేళ ఉపన్యాసాలు చూస్తేమాత్రం ఏమీ మార్పు కనబడడం లేదు ఒక ప్రక్క దేశాన్ని రక్షిస్తాము ఆపద సమయంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తాము అని చెబుతూ కొత్తగా పన్ను వేస్తే భారం అయిపోతుంది, రైతులు చేసే అధికోత్పత్తి తగ్గిపోతుంది అని చెప్పడం

యీ సందర్భంలో న్యాయం కాదని మనవిచేస్తున్నాను దీనిని వాయిదా వేయాలని కూడ చెబుతున్నారు అయితే యీవేళ మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటి? ప్రణాళికకు కేంద్రం యిచ్చే డబ్బు వచ్చే సంవత్సరం యింత వస్తుందా? మన ప్లానులు యీవిధంగా వుంచుకోగలుగుతామా అనేదికూడ ఆలోచించాలని మనవి చేస్తున్నాను ప్రతిపక్షంవారు ప్రభుత్వం అవునంటే కాదనడమే పనిగా పెట్టుకోకుండా నిర్మాణాత్మకంగా కూడ ఆలోచించాలని కోరుతున్నాను ప్రభుత్వము మంచిపని చేసినా కాదు అంటే ఎట్లా? ఇక్కడున్న మిత్రులు కొంతమంది సెలెక్టు కమిటీలో కూడ వున్నారు లచ్చన్నగారు మాత్రం లేరు వెళ్ళిపోయారు ఆనాడు సుందరయ్యగారు చెప్పినది రికార్డులో కూడ వుంటుంది 50 ఎకరాల వరకు వుండే చిన్న చిన్న చెరువులకు తక్కువ రేటు వుంటే బాగుంటుంది, దానికి మా పార్టీ కూడ అంగీకరిస్తుంది అని చెప్పారు కాని యీవేళ గోవిందరావు గారు ఆ పాయింటును కూడ అప్రీషియేట్ చేయలేకపోతున్నారు వీరు కూడ సెలెక్టు కమిటీలో వున్నారు ఇదేనాకు విచారకరంగా వున్నది • మంచి జరిగినంత వరకు అంగీకరించి మిగతాది జరగలేదు అంటే అర్థంవుంటుంది కాని అన్ టోటో ప్రభుత్వం చేసినదంతా సరైనది కాదు ఏమీ మేలు చేయలేదు అంటే అది న్యాయం కాదని మనవి చేస్తున్నాను ఇప్పటి దేశ పరిస్థితులను గమనించాలి ఈ కాస్త భారాన్ని మోయడానికి వెనుకాడవలసిన సమయం కాదిది ఈ నాడు ప్రతిపక్షాలధోరణి చూస్తే మాత్రం ఒక్క అణా పెంచినా ఊరుకొనేటట్లు లేదు, అసలు సంగతి వదిలిపెట్టి దీనిని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నారు దురదృష్ట వశాత్తు పరిస్థితులు కూడ వారికి అనుకూలించలేదు, ఈ బిల్లులో క్లాజు 4 కు సంబంధించి ఇదివరకు ఆక్టు పాస్ చేసినప్పుడు కాంగ్రెస్ సభ్యులు, అన్ని పక్షాలకు చెందిన సభ్యులు కూడ సెలైన్ లాండ్స్ వున్నాయని, సెయిలాండ్ భూములున్నాయని ఒకటవ తరానికి పదవ తరానికి కూడదెల్టాలో ఒకే రెటు పడింది, అది న్యాయం కాదు, 26 రూపాయల మాగ్జిమమ్ పెట్టితే రైతు దెబ్బకింటాడు అని చెప్పినప్పుడు ప్రభుత్వం బాగా ఆలోచించి యీ సవరణ తెచ్చింది, ఈబిల్ లోని మొదటి ఐటమ్ చూచినట్లయితే 1 నుంచి 5 తరములవరకు ఒక రేటు, 6 నుంచి 8 తరముల వరకు ఒకరేటు యీవిధంగా ఉన్నాయి, దీనివల్ల ఎంతో మంది రైతులకు లాభం కలిగిందని మరొకసారి మనవి చేస్తున్నాను, లచ్చన్నగారు కూడ దీనిని బాగా పరిశీలించాలని కోరుతున్నాను తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో పర్మనెంట్ జోన్ క్రిందవుండి ఫస్ట్ క్లాస్‌గా పండే భూములున్నాయి, ఈ సవరణవల్ల వారు చిన్న చెరువు క్రింద వుండే వారు ఎంత కట్టుతున్నారో అంతే కట్టుతారని మనవి చేస్తున్నాను

శ్రీ జి లచ్చన్న:—50 ఎకరాల కుంటల క్రింద వున్న భూమితో కృష్ణా ఆనకట్టలో వున్న ఫస్ట్ క్లాస్ రేటుకంటే మించిన రేటుగల భూమి లేదని గౌరవ సభ్యులు చెప్పగలరా?

శ్రీ జె వెంగళరావు :—అచ్చన్నగారు చెప్పినది కరక్టే గాని అస్యూర్డ్ వాటర్ సప్లయి కుంట క్రింద ఎక్కడ వుంది? గోదావరి, కృష్ణా ఆనకట్టల క్రింద ఫలాన తేదీన వాటర్ రిలీజ్ చేస్తారని గ్యారంటీ వుంది. అంతకంటె సారవంత మైన భూములు కుంట క్రింద వున్నాయి కాని అస్యూర్డు వాటర్ సప్లయి ఏది? అందు వల్ల అదే రేటు వున్నదని చెప్పడములో అర్థము లేదు. ఈ అమెండుమెంటు వల్ల గోదావరి, కృష్ణా డెల్టాలలోని వారు చాల సంతోషిస్తారు. ఏమి బాధ పడరని నేను అనుకున్నాను. కొంత మంది ఒక బస్తా వడ్లకు అయితే బాధ లేదు అన్నారు. ఇది బస్తా వడ్లకంటె ఎక్కువకాదని మనవి చేస్తున్నాను. 50 ఎకరాల లోపువున్న చెరువుల మెట్ట తాలూకాలలో తెలంగాణాలోను, రాయలసీమలోను, కృష్ణా, గోదావరి జిల్లాలలోను, శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలోను కూడ వున్నాయి. వీరందరికి దీనివల్ల లాభం కలుగుతుంది. ఈనాడు వారు చెల్లించేదానికంటే తగ్గుతుంది. క్రితం బిల్లులో 20 ఎకరాల కంటె ఎక్కువ వున్నవారందరికి 9–14 రూపాయల వరకు వున్నది ఈనాడు 6–12 రూపాయలకు తగ్గింది. ఇదివరకు షెడ్యూలులో 78 సోర్సెస్ చేర్చాము. రెవిన్యూ అండ్ కాపిటల్ అక్కౌంట్స్ మెయిన్టెయిన్ చేసిన చెరువులన్నిటినీ కూడ షెడ్యూల్‌లో చేర్చాము. మీడియం మైనర్ ప్రాజెక్టులలో కూడ కొన్ని వచ్చాయి. వారందరికీ ఎంత లాభమో చెప్పడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. రాయలసీమ కృష్ణా గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాలలో కూడ యిట్టి ప్రాజెక్టులున్నాయి. ఖమ్మం జిల్లాలో వైరా ప్రాజెక్టు వున్నది. వాటికి ఇదివరకు గోదావరి డెల్టాలో వున్న రేటు కట్టవలసివచ్చేది. ఈ నాటి సవరణ ప్రకారం ఆ రేటు తగ్గింది.

ఎమెండుమెంటు వల్ల ఇటికే Act పాస్‌చేస్తున్నాం అని నేను చెప్పడం లేదు. కొంత చేస్తున్నాము. దానిని గ్రహించాలి. మొన్న అచ్చన్నగారు కూడా మాట్లాడుతూ దేశపరిస్థితులను గురించి చెప్పారు. తరాలను బట్టి fertility ని బట్టి రేటు వేయాలని అన్నారు. fertility తేలాలంటే సెటిల్మెంటు జరగాలి. అందుకు 10, 15 సంవత్సరాలు పడుతుంది. అంతవరకు ఒక్క రూపాయి కూడా వేయకుండా సెటిల్మెంటు కోసమే చూస్తుండాలని వారి వాదన. అది ఎట్లా అవుతుంది? సెటిల్మెంటు కావాలి, సెటిల్మెంటు కోసం చూస్తుండాలి. అంతవరకు ఏమీ చేయకూడదు అంటే అంతవరకు అభివృద్ధి ఆగడానికి వీలులేదు. ఏదో ఒక మార్గంగా కొంతవరకైనా చేయవలసి ఉంటుంది. కొంత మందికి న్యాయం జరుగవచ్చును. కొంత మందికి కొంచెం అన్యాయం జరుగవచ్చును. అయినప్పటికి ఈ నాడు ఒక నిర్ణయం తీసుకుని మంచి అమెండుమెంటును ప్రవేశ పెట్టారు. దీనివల్ల రైతులకు చాలా లాభం ఉంది. ఇది వరకు వారిపై ఉన్న బరువు చాలా వరకు తగ్గింది. వారు చాలా సంతోష పడతారు. ఈనాడు రైతులకు జమీందారీ unsettled అయినటువంటి మూడు నాలుగు రెట్లు పెరిగిపోయిందని అన్నారు. జమీందారీ గ్రామాలలో పల్లానికి ఎకరానికి మూడు

రూపాయనే కట్టుకుంటామంటే ఎట్లా? నీతోపాటు పల్లం పెట్టించుకునేవాడు 9 రూపాయలు కడుతూంటే మూడు రూపాయనే కడతాను. uniformity తేవదు అంటే ఎట్లా? రెవు fertility ని బట్టి decide చేసి తరం fix చేసినప్పుడు కూడా uniformity కై మార్తాయి కొన్ని చోట్ల పెరుగవచ్చు uniformity వచ్చింది అది ముఖ్యమైన విషయం ఇలాంటి ఆ విషయంలో support చేయకపోతే ఎటి ఉపన్యాసాలలో support చేయడం వలన లాభం లేదు, దీనివల్ల ప్రయోజనం లేదు అసలు మినహా కనాదాని అంటే ప్రయోజనం ఏమి? ఒక ప్రక్క రూపాయి పన్ను వేయడానికి కూడా వీలులేని గ్రామాలలో production పడిపోతుందని చెబుతూ నిన్న చేసిన ఉపన్యాసాలన్నీ ఏమి కావాలి? దాని వల్ల ఏమి లాభం? మరొక సారి ప్రతిపక్ష సభ్యులకు లచ్చన్న గారికి మనవిచేసేది ఏమిటంటే—నేను కూడా వ్యవసాయదారుణ్నే. పన్ను కట్టే వాణ్నే దీనివల్ల రైతుకు చాలా లాభం ఉంది వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా లాభం ఉంది కాబట్టి హృదయపూర్వకంగా దానిని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి లచ్చన్న —అధ్యక్షా, ఈ సవరణ బిలు వివరాలలోనికి వెళ్లేముందు ఒక విషయం తమదృష్టికి తీసుకురావాలి నాకు తెలిసినంతవరకు పార్లమెంటరీ జ్ఞానంలోను ఏ డెమాక్రటిక్ దేశంలోను తొందరపాటు, తప్పు ఇది అని చెప్పినా అంగీకరించకుండా నిముషాల మీద ఒక చట్టం పాస్ చేసి, తరువాత తప్పు అని చెప్పకుంటే సవరణ చట్టం తీసుకిరావడమనేది ఎక్కడా జరిగిఉండదని ఇది ఒకటే ప్రపంచంలో ఉదాహరణ అనినా ఉద్దేశం నాది తప్పు అయి ఉండ కావచ్చు ఆనాడు చెప్పుకున్నాం నెత్తికోరు పెట్టుకొని మొత్తుకున్నాం, రాతిబండ మీద తలపెట్టి కొట్టుకున్నట్లయినది తొందరగా ఉన్నది అతిపెద్దదైనా ఆపాలని చెప్పాము, అయితే చిత్తూరు సంగతి తెలిసింది. అవి జరిగిన తరువాత గాని తప్పు ఉన్నదని గమనించలేదు, చట్టం చేశాము, ఈ బిలు ఆపితే ఆ చట్టం అమలులోనికి వస్తుందని చెబుతున్నారు, అదే నిజమయితే, ఈ బిల్లు తేకముందు ఎందుకు అమలులోనికి రాలేదు? అంటే ఈ బిలు తేకపోయినా చట్టం అమలు చేయడానికి వీలయినది అవకాశం లేదు అనుకోవడం పొరపాటు. గవర్నరు గారి assent అయిన బిల్లు అమలుచేయకుండానే సవరణ బిల్లు తీసుకురావడానికి అవకాశం ఉన్నపుడు చట్టం ఆపు చేయడానికి కూడా అవకాశం ఉండనే అనుకోవాలి—ఆపాలని అనుకుంటే, ఆ కూడదని అనుకుంటే argument లేనేలేదు అమలుపెట్టాలని అనుకుంటె అమలు చేస్తారు తమ సమాధానంలో ఆర్థికమంత్రిగారు యుక్తి యుక్తంగా వాకి చక్కగా నవ్వుతుంటూ మాటలు మాత్రం గుండెకు తగిలేటట్లు వేయడంలో ఆయనకు మించిన పండితులు ఉండరేమో అనుకుంటున్నాను యుద్ధానికి సర్వం ధార పోస్తాము, ప్రాణం ధనం సమస్తం ఇస్తామనేవారు శిస్తులకు ఎందుకు ఒప్పుకోవడం లేదు అని కూడా అంటున్నారు. వెంకటరావుగారు చెప్పారు. అంతే పార్టీ పక్షాలు కాబట్టి ఇలాంటి తప్పదు. ఇటికివెళ్లి మాట్లాడితే నిజం సంగతి తెలుస్తుంది.

శ్రీ జె. వెంగళరావు :— అది సరియైనది కాదు. క్రిందటి సారి నేను బలపరచాను ఇప్పుడు కూడా చెబుతున్నాను. అట్లాఅయితే స్వతంత్రపార్టీ వారు వ్యతిరేకించాలని అన్నారు కాబట్టి లచ్చన్న గారు వ్యతిరేకిస్తున్నారని అనాలి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సభ్యుల intentions ను doubt చేయడం మంచిది కాదు. అధ్యక్షా అజావేసినా సెయ్యాపైన వేసినా లచ్చన్నగారు వారి పార్టీ సిద్ధాంతం ప్రకారం వ్యతిరేకిస్తామనుకోండి Intentions లోనికి పోకుండా సంగతి చెప్తే వ్రాసుకోడానికి వీలుగా ఉంటుంది.

శ్రీ జి. లచ్చన్న :— వారి ఉద్దేశం నాకు తెలుసు కాబట్టి చెబుతున్నాను. అందులో తప్పు లేదు, నాకు ఇప్పటికీ సమ్మతమే. రాజకీయ సిద్ధాంతం దృష్టిలో పెట్టుకుని ప్రతిఘటిస్తున్నామని అంటున్నారు భూములపై పన్ను ఉండకూడదనే స్వతంత్ర పార్టీ సిద్ధాంతం ఇప్పుడున్న అధికార పార్టీవల్ల జరుగదు అనేది మేము గ్రహించకపోతే ఈ శాసనసభలో ఉండడానికి అనర్హులమేమో. వారి వల్ల ఈ పని జరగాలని కాని జరుగుతుందని కాని కాదు తరతరాలుగా ఏదె మాక్రేటిక్ దేశంలోనైనా భూమిపై శిస్తు వెయడానికి అనుసరించే సాంప్రదాయం ఏమిటి. అందుకు తీసుకునే ప్రాతి పదిక ఏమిటి? ఏ ప్రభుత్వమైనా అనుసరించే పద్ధతి ఏమిటి? ఈ నాడు దానిని అంగీకరిస్తే, దానిని తప్పించడానికి చేసే ప్రయత్నం ఏమో తమకు తెలియకపోదు. భూమి సారాన్ని బట్టి పన్ను వేయాలనేది మొదటి సూత్రం. ప్రపంచంలోని అన్నిదేశాలు అనుసరిస్తున్న సూత్రం. దానిని గమనించినాము అని గొప్ప చెప్పడానికి ఈ సవరణ బిల్లులో ఒకటి నుంచి అయిదు తరాలకు ఒకేరేట్లు పెట్టారు. ఒక తప్పు జరుగు చేసి దానిని సవరించుకోడానికి పది తప్పులు చేసే సాంప్రదాయంలో ఉన్నది ఈ బిల్లు. డబ్బు కావాలంటున్నారు డబ్బు రావడానికి మేము మార్గాలు చెబితే వారికి రుచించవు రైతు నెత్తిపై రూపాయలు విధిస్తే కాని దేశం అభివృద్ధి పొందదు అని అధికార పక్షం యొక్క విశ్వాసం అయితే దానికి మా సమాధానం లేదు రైతుల మీద భూముల మీద శిస్తులు మరింత భారంగా వేస్తేకాని మనదేశాన్ని రాకెట్‌పై చంద్ర మండలంలోనికి పంపలేరని భావిస్తున్నారా అని అడుగుతున్నాను అదే వారి ఉద్దేశమయితే- ఇది మేము మా రాజకీయ సిద్ధాంతం ప్రకారం భూమి మీద పన్ను ఉండ కూడదంటున్నది కాదు భూసారాన్ని బట్టి పన్ను ఉండాలనేది మొదటి విషయం. వీటి నెవరు అనేది రెండవ విషయం. మొదటిది కాదు. భూసారం అనే సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నామని కప్పి పెట్టడానికి ఒకటి నుంచి అయిదు తరాలు ఒక్కటే మాటా. ఒకటి నుంచి అయిదు తరాలున్నాయని ఒప్పుకుంటున్నారు కాని ఒకటే రేటు అంటున్నారు. ఒకటికి రెండుకు, రెండుకు మూడుకు ఇట్లా తేడా ఉండ నక్కర లేదా? ఒకటి నుంచి అయిదు తరాల వరకు ఒక్కటే అని మీ నెత్తి మీద బండ అంటే తప్పు చేయడం కాదా అని మనవిచేస్తున్నాను ఈ విధంగా ప్రాతి పదికలోనే తప్పు ఉన్నది కాబట్టి దీనిని ప్రతిఘటిస్తున్నాము. యుద్ధానికి దానికి సంబంధం చెప్పారు. తరతరాలుగా

ఉంటూ వచ్చిన శిస్తును యుద్ధం సమయం వచ్చింది కదా, నెత్తిన వడేద్దాం, ఎవరు మాట్లాడానికి వీలులేని సమయం దొరికింది కదా అనే ధోరణి కనిపిస్తోంది, చైనా దురాక్రమణ వచ్చింది కాని లేకపోతే ఆంధ్రదేశ ప్రభుత్వ పరిస్థితి ఎట్లా ఉండేదో చెపితే ఈ నాడు అతిశయోక్తిగాను అసంబద్ధ ప్రసంగం గాను కనిపించ వచ్చు అక్రమమైనది, ప్రపంచంలో ఎక్కడా లేని భూమి శిస్తు విధానం అంగీకరింప చేయడానికి ఈ చైనా aggression అవకాశం ఇచ్చినట్టున్నది కాంగ్రెసు అధికారంలో వున్న మూడు సంవత్సరాలలోనే సగాడు వర్గాలు మారాయి ఇది మారదు అనుకుంటే ఏమి లాభం? అన్నీ మారుతూంటాయి, ప్రభుత్వానికి మెజార్టీ ఉందికదా అనేధోరణి ప్రజా స్వామ్యధర్మానికి సూత్రానికి విరుద్ధం, ఢిల్లీ వెళ్లి ప్రాతిధేయ పడ్డాము, ఢిల్లీలోని పెద్దలు ఇది రాష్ట్ర సమస్య అన్నారు ముఖ్యమంత్రికి వ్రాతమూలకంగా సలహా ఇవ్వలేమని అన్నారు, మీరు చెప్పింది బాగున్నది, న్యాయమే అని రాష్ట్రపతి లాల్ బహదూర్ శాస్త్రిగారు ఎస్ కె పాటిల్‌గారు చెప్పారు యు పి గవర్నమెంటుకు సంబంధించిన నిదర్శనం ఉంది యుద్ధ సమయంలో వివాదాస్పదమైన విషయాలకు సంబంధించి ఏమీ చేయకూడదని అంగీకరించారు యుద్ధ సమయంలో యకరానికి రెండు బస్తాలు కాని మరికొంత ఎక్కువ కాని ఇవ్వకోవాలని చెప్పే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది దీనిని కాదనడానికి లేదు సర్వస్వము తీసుకోవచ్చు అవి వేరు గోవిందరావుగారు చెప్పినదాని విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నాం అన్నారు, ప్రొహిబిషను తీసివెస్తే, అయిదు సంవత్సరాలకు 50 కోట్లు నష్టం కాబట్టి రైతుల నెత్తి మీద బండ వేస్తున్నా మన్నారు ప్రొహిబిషన్ తీసివేసి ఒక్క సంవత్సరం కళ్లు మూసుకుంటే 10 కోట్లు వస్తాయి, అది విఫలమైనదని అంగీకరిస్తున్నాము అయిదు సంవత్సరాలలో 100 కోట్ల రూపాయలు మీకంటి ఎదుట ఉన్నవి, దానికి అంగీకరించరు, రైతుల నెత్తి మీద బండ మాత్రం వేస్తారు యుద్ధం వచ్చింది కాబట్టి చైనా బార్డరుకు పంపిస్తారో తమ అతిథి గృహానికి పంపిస్తారో చూసుకోవచ్చును, శక్తి లేనివాడు ఏమి చేస్తాడు? వారి యొక్క పరిస్థితి వేరు నెత్తి మీద శాశ్వతంగా బండను వేసి, one way traffic మాదిరిగా యుద్ధాన్ని అత్యవసర పరిస్థితిని తీసుకోవడం ప్రమాదం అని మనవిచేస్తున్నాను. యుద్ధం అనేది నీకు, నాకు, యావన్మందికి, ప్రతి పౌరునికి సంబంధించినది. పౌరుని స్వేచ్ఛను ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి వాని చేత త్యాగాలు చేయించి బాధ్యత సహకారముల నందచేసే పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధోరణి లేదని చెప్పడానికి విచారి పడుతున్నాను ఎందుకు ఇంత తొందర పాటు. ఈ అన్యా[illegible] అని అడుక్కున్నా వేడుకున్నా రైతు మీదనే అంతా వేయాలనే ధోరణిలో అంత వేగా మా మాటే సాగాలి. ఇప్పుడు మనం మార్చుకుంటే మనమాట పోతుందనే భయంతో పోతున్నారు; వివరాలలోనికి వెళ్లేముందు ఒకటి గమనించాలి, 100 పంట ఎకరాల ఆయకట్టు మించిన వనరుల క్రింద రైతులందరు [illegible]; వారందరూ గొప్ప వారవే అవుతారా? వారిలో ఎకరానికి తక్కువ ఉన్నవారు లేరా? 10 సెంట్లు ఉన్నవారు లేరా? ఎర్ర భూములు, ఇసుక భూములు, [illegible] భూములు కలవారు లేరా? 10 పంట ఎకరాలు మించిన ఆయకట్టు క్రింద ఉన్నావు? [illegible] పండిస్తే పండనివ్వా[illegible], నీవు [illegible]

లు ఇవ్వవలిసిందే లేకపోతే నీ ఇల్లు జప్తు అని చెప్పే శాసనం ప్రజాస్వామ్య శాసనమా, ధర్మమా సత్యానికి న్యాయానికి నిలబడుతుందా ప్రపంచంలో ఎక్కడైనా ఇటువంటి అన్యాయం జరిగిందా అని అడుగుతున్నాను

ఇంతకంటే ఘోరం ఇంకా ఏమైనా ఉన్నదా? 30 ఎకరాల ఆయకట్టు ఒక భాగం అట, 5 ఎకరాల నుంచి 30 ఎకరాలు ఒక గ్రూపు అట; 50 ఎకరాలనుంచి 5 వేల ఎకరాలు ఒక గ్రూపు అట 50 ఎకరాల తరువాత ఒక గ్రూపు అట అధ్యక్షా, తమకు తెలుసును, 20 ఎకరాల చెరువులు, మూడు పంటలు పండే చెరువులు, కొండ వాగుల క్రింద assured water supply కాదు—మూడు యుగాలకు నీరు తరగని చెరువులు లెవెంటారా? మూడు సంవత్సరాలు వర్షం లేకపోయినా కొండ వాగుల పైపున ఎల్లప్పుడు కళకళ లాడే చెరువులు 10 ఎకరాలవి 20 ఎకరాలవి మూడు పంటలు పండేవి, శ్రీ కురుపాం రాజాగారు చూపిసారు, అక్కడ మూడేసి పంటలు ఫస్టుక్లాసైన పంటలు పండుతాయి దేశంలో తుఫాన్ వచ్చినా మాపంటలకు నష్టం ఉండదు శ్రీ వెంగళరావు గారికి ఎన్ని ఎకరాలు చెరువులున్నాయో నాకు తెలియదు చెరువుల క్రింద ఉన్న భూములు 50 ఎకరాలకు తక్కువ ఆయకట్టు ఉన్న భూములన్నీ పేద భూములుగా ప్రాతిపదిక తీసుకు రావడం అంతకంటే అవివేకం, అనాలోచితం అయిన విషయం ఉందోలేదో తమరు గమనించాలి; ఇది తప్పు కాదా? ఇది అన్యాయం కాదా? విజయనగరం రాజాగారి చెరువు క్రింద 100 ఎకరాలు మూడు పంటలు వరసగా పండుతాయి. కృష్ణలోనైనా, రేపు రాబోయే నాగార్జునసాగర్ క్రిందనైనా ఆ భూములలో పండే పంటరాదు మహారాజాగారివి [illegible] అక్కడ [illegible] ఎకరానికి పది వేల రూపాయలు ఇస్తారు. దానికి తక్కువ రేటులేదు. ఇది [illegible] అట; Relief ఉందట. [illegible] నాకు అర్థంకాదు. [illegible] మార్పులు చేశారు. యుక్తియుక్తంగా లేక లక్ష్యంగా మార్పులు చేశారు 20 ఎకరాల నుంచి 50 ఎకరాలు [illegible] అన్నారు 20 ఎకరాల చెరువైనా ఫస్టుక్లాస్ పంట పండినదానికి పేదకమైన పన్ను వేస్తారు; నాగావళి క్రింద 30 ఎకరాలు అన్నారు అధ్యక్షా, మంత్రిగారి లెక్కప్రకారం చిత్తూరు జిల్లాలోని సువర్ణముఖీ నదిని చేర్చారు అక్కడ తెల్లగా పారిపోయిన ఇసుక దిబ్బ తప్ప ఏమీలేదు అదీ సువర్ణముఖి; 30 వేల ఎకరాలపైన ఉంది కాబట్టి ఫస్టుక్లాసు రేటు అంటున్నారు అరణియారులో అరంగుళం నీరైనా ఉండదు. వర్షాకాలంలో తప్పిస్తే అరణియారు క్రింద ఉందికాబట్టి ఫస్టురేటు అన్నారు వాటికి అన్నిటికి ఈ రూపంగా ఫస్టురేటు 20 రూపాయలనుంచి 26 ఉన్నది 24 రూపాయలు maximum limit తగ్గించి చాలా సహాయం చేశారంటున్నారు ఫస్టురేటు 20 నుంచి 26 అది 24 కి తగ్గింది. 30 నుంచి 30 ఉన్నది minimum 3 రూపాయలు తగ్గించాము చూడండి అంటున్నారు, లెక్కలు చూసుకోండి అంటున్నారు. ఇది వరకు కట్టలు యిచ్చారు ఆకట్టలను వెతికి లెక్కవేసుకోమంటారు శ్రీ వెంగళరావుగారు కాని లెక్కలకు basis మారింది ఇదే వరకు పెట్యాలులో శిస్తు

యిచ్చారు ఇక్కడ లిస్టులేకుండా 30 వేల ఎకరాలు అన్నారు కలెక్టరు గారు 25 వేల ఎకరాలున్న దానిని 30 వేల ఎకరాల ఆయకట్టు అయినదని notify చేస్తె చదువుకుని శాసనసభలో ఉన్నవారమే గెజిట్ చూసుకోలేకపోతే చదువు సంధ్య లేని రైతు 30 రోజులలో రివిన్యూబోర్డుకి అప్పీలు పెట్టుకోవాలి లేకపోతే వాడిపని క్లోజు కలెక్టరుగారికి టెలిఫోను మీద ఫలానా వానికి వేయండి, వానిపని చూద్దామని వేస్తే రివిన్యూబోర్డువారు ఏమీచేయలేరు కలెక్టర్‌కు టెలిఫోను కాల్‌వచ్చిన తరువాత అది జరుగుతున్నది యీనాడు ప్రజాస్వామ్యంలో మూడవ ప్లానులో వచ్చిన ప్రోగ్రెస్, డెవలప్‌మెంటు, అది కాదని ఎవరూ అనలేరు కలెక్టరు గారి మీద అప్పీలుకు అవకాశం యిచ్చాము, చూసుకోండి ఎంత మెహర్బానీ చూపించామో అంటున్నారు ప్రాతి పదికలో తప్పు ఉన్నది పరిశీలన చేయండి, యుద్ధానికి మరొక చర్యతీసుకోండి, అని విన్న మనవి చేశాను ఈరోజున ప్రతి వారి శక్తి సామర్ధ్యాలను బట్టి రూపాయో అర్ధరూపాయో వేయడానికి బాధలేదు. కాని తరతరంలుగా యుగయుగాలుగా వస్తున్న ప్రాతి పదికను మార్చడం తప్పు కాబట్టి ప్రతి ఘటిస్తున్నాం భూమి మీద భూసారం ప్రాతి పదిక లేకుండా చేయడం అనేది ప్రజాస్వామ్య చరిత్రలో జరగలేదు ఇప్పుడు జరిపిస్తున్నాం యిది అన్యాయం కనుక ప్రతి ఘటిస్తున్నాం ఆ సూత్ర ప్రాతి పదికలో తప్పుఉంది అది వారు పరిశీలించడంలేదు దీని ప్రాతి పదికలో తప్పుఉంది కాబట్టి మనవి చేస్తున్నాను కాని రాజకీయంగా ఉపయోగపరచుకోవడం కాదు. అధికారంలో ఉన్నవారు రాజకీయాలు ఏమీలేకుండా సర్వసంగ పరిత్యాగులుగా నిష్కామ యోగులుగా పరిపాలన చేస్తున్నారు ప్రతి పక్షంలో ఉన్నవారే రాజకీయాలు చెబుతారు వారు చెప్పేది అరాచకీయం. మేము చెప్పేది రాజకీయం: అటువంటి వ్యాఖ్యానాలు చేయడం కాదు ఆత్మసాక్షిగా కాంగ్రెసుపార్టీ అంగీకరించిందా' ముఖ్యమంత్రిగారి వద్దకు పోయి మొఱపెట్టుకున్నాం ఎంతో మంది పని చేస్తున్నారని బిల్లు చాలా బాగా ఉందని ఎంతో మంది ఉత్తరాలు వ్రాస్తున్నట్లు చెప్పారు, వారి నియోజక వర్గాలకు వెళ్లి రైతులను ఎట్లా ఒప్పించుకుంటారో అధికార బలం ఉంది కనుక ఒప్పించుకోవచ్చు తరువాత పరిస్థితులు దేవునికి తెలుసును. మేము యిక్కడ వచ్చినప్పటికిగాని వివరణలు బిల్లు అందలేదు బాగా ఉన్నాయని తమకు ఉత్తరాలు వ్రాసినట్లు కాకినాడలో - శ్రీకాకుళంతో, విశాఖపట్టణంలో ఉపన్యాసములు చేస్తున్నారు వివరణలు తెలియకుండనే బాగా ఉన్నాయని వ్రాస్తున్నారని చెప్పడం పబ్లిక్గా ప్రాపగాండా, అదిగో - తెల్సుకొని చేతకాదు బాగుందని చాలమంది ఉత్తరాలు వ్రాశారని తీర్మానించేస్తే, పెద్దంటూరేమిటి అంటారు. ఇదేమిరిలీఫు రిలీఫు తీస్తే పెద్దకట్టు వ్యవస్థ కొంత విషయపోతుంది తప్పు శాశ్వత బాకీసర్వంలో పడేయడం తప్పు మార్గేమికాదు సమాజం రూపాయలు పెత్తి మీద పెట్టి ఒక రూపాయం తగ్గించి రిలీఫు యిచ్చామంటున్నారు 99 రూపాయలు ఎవరు వేయనున్నారు అది రిలీఫు అన్నరిలీఫువస్తుంటు అన్నారని ప్రాపగాండా చేస్తే, ఎవరూ నమ్మే రోజులు కావు ఇవి. ప్రజలు వ్యవహరించేది సాధ్యం ఆలోచించి అప్పుడు దర్శనమైన అనాగరికమైన ప్రజాస్వామ్య మీద చరిత్ర నూతన పద్ధతులలో ఈ శాసనాదిని ఖండిస్తున్నాను వేయకుండా కాల అవకాశం

కృష్ణ ఆనకట్ట క్రింద నాపొలం ఉన్నంత మాత్రాన ఎక్కువ వేస్తున్నారు. చవిటి నేంతు open కాలువకు సహాయం యివ్వడం యిష్టంలేదా అంటున్నారు నేను వెతి కాను, నేను స్కూల్ ఫైనలు రెండు మార్లు ఫెయిలయిన డబుల్ గ్రాడ్యుయేటుని. నాకు అర్థంకాలేదు. ఎక్కడ ఉందో మంత్రిగారు చెప్పాలి Open head channels చవిటి నేలల క్రింద exemption అని ఈ భాషలో ఎక్కడ ఉందో అర్థం చేసుకోలేకుండా ఉన్నాను ఏమూల కనపడుతుంది? టేబిల్ ప్రకారం 30 ఎకరాలు ఒక గ్రూపు 5 వేల నుంచి 30 వేల వరకు ఒక గ్రూపు 50 నుంచి 5వేల వరకు ఒక గ్రూపు 50 ఎకరాల దిగువ ఒక గ్రూపు ఇది వరకు మూడు గ్రూపులుండేవి యిప్పుడు నాలుగు గ్రూపులు చేశారు రిలీఫు అని చెబుతూ మరొక విధమైన దోపిడి అవునా, కాదా అని చెప్పడానికి నాగావళిని ఫస్టుక్లాసులోకి చేర్చారు. ఇది వరకులేదు. శ్రీకాకుళంకి ప్రొమోషన్ యిచ్చారు వారు క్రిందటిమారు చెప్పారు మైనరు ఇరిగేషన్ క్రింద రాదుపొమ్మన్నారు మొట్టమొదట పాసయిన చట్టంలో ఫస్టుగ్రూపులోకి రాదు పొమ్మన్నారు ఇప్పుడు ఫస్టుమార్కులోకి వచ్చింది అభినందించాలో, ఏడవాలో తెలియటంలేదు ఇది రిలీఫు అంటున్నారు కలెక్టరు గారికి అధికారం యిచ్చినాము అన్నారు 25 ఎకరాలు ఆయకట్టు ఉన్నదానిని 35 వేల ఎకరాలని నోటిఫై చేస్తే చంద్రమండలానికి పోయి అపీలు చేసుకోవాలి ఈ మధ్య మరి ఉండదు. నెల రోజులలోగా రివిన్యూ బోర్డు యిష్టపడాలి కోఆపరేటివు వట్ రిజిస్ట్రారు చేసిన దానిపై కోఆపరేటివు రిజిస్ట్రారు దగ్గరకు పోవాలిగాని కోర్టుకు వెళ్లడానికి వీల్లేకోము అధికారాలు ఉన్నట్లు కలెక్టరుగారి మీద రివిన్యూబోర్డుకి అపీలు; మహారాజాగారితో [illegible] మరి రెండు తప్పమన్నారట, కోర్టుకి juriodiction లేదు ఇది దారా [illegible] మాత్రానికి విరుద్ధం అన్యాయ పాటు [illegible] ఆ పూర్వం మన [illegible] 15 సంవత్సరాలు దాటిన తరువాత శ్రీ సంజీవరెడ్డిగారు [illegible] చేయడానికి పూనుకోవడం అనే పాపం ఎన్నాళ్లకైనా పోదని మనవి చేస్తున్నాను.

ఇది మహా పాపము ఘోరమయిన పాపము చిన్న పాపము కాదు. వారేమి అనుకుంటున్నారో! ఇంతకన్న మరొక dictatorial policy ప్రపంచములో ఉండదు యుద్ధం వచ్చినప్పటి నుంచి నోరు ఎత్తలేదు సవరణ బిల్లు గురించి ఒక్క మాట అయినా పలుకకుండా Defence Committee అంటే పరుగెత్తుకొని వచ్చి మీటింగు అయిన తరువాత సంజీవరెడ్డి గారివద్దకు వెళ్ళి ప్రాధేయపడాము. కోరు [illegible] ఏమి చేస్తాము. దేవుడా అదీ ఢిల్లీ పరుగెత్తాము. పెద్దలకైనా చెపితే వింటారేమో అని చూశాము. మన్ను అనేటువ వటు. తొందర పడకు అని అన్నారు. వారుచెప్పారో లేదో భగవంతునికే తెలియాలి. శాసన సభలో మొరపెట్టాము విన్నకాక మొన్ననే ముఖ్యమంత్రిగారి ఇంటికి నేను, టి కె.ఆర్ శర్మగారు కె వి నారాయణరెడ్డిగారు వెళ్ళి చెప్పాము ప్రభుత్వ

నిర్ణయము అయిపోయినది ఇప్పుడు మార్చడానికి వీలులేదని అన్నారు, ఎన్ని ప్రభుత్వాలు మారలేదు ఎన్ని నిర్ణయాలు మార్చ లేదు, అవన్ని శాశ్వతంగా వుండిపోయినవా ? అది ధర్మమా ? ఈ నాడు one way traffic గా చేస్తే ఎట్లా? యుద్ధానికి మేము ఏమి చేస్తే అది అంగీకరించడని చెప్పడము న్యాయమా? ధర్మమా? అందువల్ల మరొకసారి వినయపూర్వకముగా వేడుకొంటున్నాను కాబట్టి పునరాలోచన చేయుమని కోరుతున్నాను Taken over estates గురించి కొండల రావుగారు అంగీకరిస్తూదీనిని సర్దుబాటు చేయడానికి ఒకమాట చెప్పారు 3 సంవత్సరాలలో Standardisation Act క్రింద ఒకసారి శిస్తులు పెంచారు Settlement ద్వారా ఒకసారిపెంచారు Rent Reduction Act ద్వారాఒకసారి పెంచారు ఇప్పుడు 4వ సారి బండపెడదామని ప్రయత్నము చేస్తున్నారు జమీందారీ రద్దుచేసి సరాసరి విశ్వామిత్రుని ద్వారా స్వర్గలోకానికి ఎంపిస్తాము అని అన్నారు కాని స్వరాజ్యమువచ్చిన 15 సంవత్సరాల తరువాత కలిగిన ఫలితమిది దీనిని ఏవిధముగా సహించమంటారు? హృదయము దహించుకు పోతున్నది యుక్తాయుక్తముగా రాజకీయప్రాబల్యము గురించి చేస్తున్న ఆందోళన, ప్రతి ఘటన అనుకొంటే న్యాయము కాదు ధర్మముకాదు దీనిలో చాల అసందర్భమైన వ్యవహారమువున్నది రైతు మీద పన్ను ఎందుకు వేయకూడదని అంటున్నారు కాని రైతుయొక్క Capacity చూడడంములేదు Income tax వేయడానికి ఇంత Income అని చెపితే అంతకే tax వేస్తున్నారు అలాగే profession tax కూడ అర్థలేక రూపాయో వేస్తున్నారు కాని రైతు ఎన్నోరకాల శిస్తుకడుతున్నాడు భూమికి పన్ను పండిన పంట బజారుకు తెస్తే sales tax, toll gate tax మార్కెటు పన్ను చెల్లిస్తున్నాడు, వారంతా రైతు కుటుంబాలనుంచే వచ్చారు వారికి తెలియదని అనను రైతు బిడ్డలుగావున్న వారు "ఈ 10, 20 ఎకరాలలో ఏమి ఉన్నది మాకు దర్జా, అధికారము వున్నది అని అనుకొంటున్నారేమో ! అదేమిటో దేమునికి తెలియాలి 2, 3 ఎకరాలు కలిగిన రైతునకు వచ్చిన ఫలసాయములతో ఎంతకాలము బ్రతుకుతున్నాడు ? 4, 5 నెలలు లేక 8 నెలల కంటే సరిపోదు మిగిలిన కాలము పాలు అమ్మకొనో, పిడకలు అమ్ముకోనో బండి తోలుకొనో బ్రతుకుతున్నాడు, అప్పులు చేసుకొంటూ దినములు వెళ్లబుచ్చుతూ వుంటే వారిమీద పన్ను విధిస్తున్నారు ఇది అన్యాయము కాదా ? ఈ విధంగా వ్యవహారము చేయడం ధర్మమా ? 5 ఎకరాలు లోపు కలిగిన రైతులు స్వయం పోషకులు కారని వారిచ్చిన లెక్కల వల్ల రుజువు అవుతూ వుండే వారిమీద అదనపు పన్నా ? మరొకసారి వేడుకుంటున్నాను మాకు ఏ ప్రాయశ్చిత్తము చేసినా చేసుకొవవచ్చు మా వల్ల ఏమి చాకిరి చేయించుకొన్నా చేయించుకోవచ్చు బందిఖానాలో పెట్టినా సంతోషమే ప్రజల హృదయాలుదహించుకు పోయే ఈబిల్లు పాసు చేయడము యుద్ధ అవసరానికి ప్రభుత్వము కావాలని దెబ్బకొట్టినది అవుతుందని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యల్ లక్ష్మణ్‌దాస్ (పాతపట్నం) — అధ్యక్షా, క్రిందటిసారి శాసన సభలో ముఖ్యమంత్రి గారిచ్చిన హామీని పురస్కరించుకొని ఈ అమెండింగ్ బిల్లును తీసుకొని వచ్చినందుకు అభినందనలు అర్పిస్తున్నాను ఏ విధంగా మార్చుకోవాలనే విషయములో కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను అనంతరామన్ అధ్యక్షతను ఏర్పడిన Village Officers Enquiry Committee లో ఈ సంవత్సరం ఒక శిస్తు ఇంకొక్క సంవత్సరము ఇంకొక్క శిస్తు కట్టుకొనడము శ్రేయస్సు కాదు, శాశ్వతముగా ఒక పద్ధతిపెట్టి ఒక pass book వుండాలని నిర్ణయాలు చేసుకొన్నాము. ఈ బిల్లు అందుకు చాల ఉపయోగ పడుతుంది ఇంత డబ్బు కట్టుకోవాలి [illegible] వుంటుందని తెలుస్తుంది కరణం గారికి గాని మునసబు గారికి గాని [illegible] ఈ సంవత్సరం 90 రూపాయలు కడతే వచ్చే సంవత్సరం 96 రూపాయలు [illegible] జరుగుతుంది, దానికి అవకాశము లేకుండా ఒక నిర్ణీత పద్ధతిని ఏర్పాటు చేయటం జరిగింది క్రిందటి శాసనములో తరముల పద్ధతి పెట్టకుండా [illegible] వున్న వాటికి ఒక రేటు పెట్టారు, తక్కువ వాటికి ఒక రేటు పెట్టారు ఇది చాల అన్యాయం అని హెచ్చురేట్లు అయినవని ప్రభుత్వము గ్రహించి వుండుకు చాల సంతోషము 30 వేల ఎకరాలకు పైబడిన వాటిని మూడు తరములుగా మార్చారు 1 నుంచి 5 వరకు 6 నుంచి 8 వరకు, 9 నుంచి ఆ పైన వున్నవి ఒక తరముగాను తీసుకొని వచ్చారు. నేను ఒక సూచన చేయబోతున్నాను 1 నుంచి 5 కన్న 1 నుంచి 4 తరముల వరకు ఒక cadre గాను 5 నుంచి 7 వరకు ఒక cadre 8 నుంచి ఆపైన వున్నవి ఒక cadre గాను తీసుకొంటే బాగుంటుంది. న్యాయము [illegible] అని నేను [illegible]. 1 నుంచి [illegible] వరకు తీసుకొంటే కొన్ని [illegible]. [illegible] [illegible] [illegible] న్యాయము [illegible] తరముల మార్పుం [illegible]. అదే విధముగా [illegible] వేల వరకు 3 రకాలుగా విభజన చేశారు. సంతోషమే. 5 వేల నుంచి [illegible] తక్కువ వాటన్నింటికి ఒక తరముగా చూపి ఒక రేటు చూపించటము న్యాయము కాదు చెరవుల క్రింద 5 6 తరాలున్నవి, చిన్నచిన్న ఏటి వాగుల క్రింద 10 తరాల వరకు వున్నవి. ఒక చెరవు క్రింద వున్న మాగాణికి రు 3/- లు శిస్తు వున్నంత మాత్రాన చాలతక్కువ రేటు అని అనుకొన వచ్చు కాని ఆ భూముల యొక్క పరిస్థితి బట్టి తరములను బట్టి చాల తక్కువ వేసుకొన్నాము కాని లేకపోతే అక్కడా రు 7/- ల శిస్తులు వుండ వచ్చు రు 3/- లకు రు 7/- ల చాల భేదము వుంది కాబట్టి ఒకే రేటు క్రింద నిర్ణయించడము భావ్యము కాదని నా మనవి మొదటి కేడర్‌లో తరాలను 3 రకాలుగా నిర్ణయించు కొన్నాము అదే విధముగా మూడవ, నాల్గవ కేడర్సులో కూడ తరాలను నిర్ణయము చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అంతేకాకుండా 50 ఎకరాల నుండి అయిదువేల వరకూ ఒకటే రేటు పెట్టడం సరిగా లేదు తెలంగాణా విషయం నాకు తెలియదు కాని ఆంధ్రలో 200 లోపు

ఎక్రరాలు వున్న పి డబ్లియు, డి చెరువులు రిపేరు చేయబడకుండా వున్నాయి చాలా వున్నాయి. 250 ఎకరాల నుండి 5 వేల ఎకరాల వరకు ఒక కేడర్ వుంచి 50 ఎకరాల నుండి 250 ఎకరాల వరకూ ఒక కేడర్ అయిదో కేడర్ ఒకటి పెడితే చాలావరకూ న్యాయం చేకూరుతుందని మనవి చేస్తున్నాను 2, 3, 5 వెల ఎకరాలుఉన్న పి డబ్లియు, డి చెరువుల మరమ్మత్తు సక్రమంగానే జరుగు తున్నాయి కాని 250 ఎకరాలకు తక్కువ వున్న చెరువుల పరిస్థితే అధ్వాన్నంగా వున్నది మా శ్రీకాకుళం జిల్లా వ్యవహారం చూస్తే అక్కడ నూటికి 75 వంతులకు పైగా జమిందారి ఏరియా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎలాగూ ఎస్టేట్స్ పోయే బిల్లు వస్తుంది కదా అనే ఉద్దేశంతో ఆ ఏరియాలో వున్న చెరువులను మరమ్మత్తు చేయాటానికి శ్రద్ధ తీసికోలేదు వాటిని మరమ్మత్తు చేయకుండా ఆలాగే వదిలెశారు వాటిని ఇప్పుడు సమితులకు, పరిషత్తులకు ఇవ్వాలని ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాము ఈ ఎక్స్‌పెరిమెంట్ వల్ల ఈ మూడు నాలుగు సంవత్సరాలలో మరింత అధ్వాన్న పరిసితులు ఏర్పడ్డాయి ఏదైనా ఎక్స్‌పెరిమెంట్ చేయండి కాని చెఱువులను సమితులకు పరిషత్తులకు అప్పగించే ఎక్స్‌పెరిమెంట్ మాత్రం చేయవద్దని, దానివల్ల రైతాంగానికి అన్యాయం జరుగుతుందని నేను ఎన్నోసార్లు చెప్పాను మనం చెరువులను నీటి వనరులను మరమ్మత్తు చేసి నీటి పారుదల సౌకర్యాలను సక్రమంగా కల్పించినప్పుడు రైతులు పన్ను ఇవ్వటానికి వెనుకాడరు కాని చెరువులను పది ఇరవై సంవత్సరాల నుండి ,రిపేరు చేయకుండా ఇవాళ రూపాయికి ఒక కాని వేశామన్నా దానిని వారు అంగీకరించలేని పరిస్థిలో వున్నారు ఆ విషయాన్ని మనం గమనించాలి పి డబ్లియు డి మంత్రిగారు మా శ్రీకాకుళం జిల్లాకు వచ్చినప్పుడు చెరువులను మరమ్మత్తు చేయించటం ప్రభుత్వ కర్తవ్యం కనుక ప్రభుత్వమే వాటిని మరమ్మత్తు చేసి మెంటునెన్స్ మరొకరికి అప్పగించమని మేము విజ్ఞప్తి చేశాము దానిని వారు పరిశీలన చేస్తామని చెప్పారు వెనుకబడిన జిల్లాలో చిన్నచిన్న వాగులు చెరువులు సక్రమంగా లేవు ఆ ప్రాంతాలలో వర్షాలు లేక కాదు నర్సంపేట తాలూకాలో కాని, చీపురుపల్లి తాలూకాలో హెచ్చుభాగంలోకాని, తెక్కలి తాలూకాలో హెచ్చు భాగంలో కాఫి పంటలు పోయాయంటే వర్షాలు లేక కాదు, చెరువులలో నీరు వుండే వీలు లేకుండా వున్నందువల్ల వాటిని మనం అభివృద్ధి చేసుకోలేకపోయాము నేను ఒకటే విషయం మనవిచేయదలచుకొన్నాను 250 ఎకరాల నుండి 5, 000 ఎకరాల వరకు ఒక పద్ధతి పెట్టుకొని, 50 ఎకరాలు నుండి 250 ఎకరాల వరకు ఒక పద్ధతి పెట్టుకొని వాటికి తగినట్లు రేట్స్ నిర్ణయించటం న్యాయమని మనవిచేస్తున్నాను ఈ విధంగా మనం ఈ శాసనం తయారుచేసుకొంటున్నాము ఇది అమలు లోనికి రాకముందే పాత బాకీలను వసూలుచేయటం ప్రారంభించారు, డిసెంబర్‌లో ఈ సంవత్సరం వసూలు ప్రారంభించారు. అయితే ఇప్పుడు పాస్ ఆయే శాసనం ప్రకారంగా లెక్కలు తయారు చేయటానికి రెండు మూడు మాసాలు పట్టవచ్చు. అందువల్ల

ఫసలికి ఆ పన్ను వసూలు చేయకుండా ఆలెక్కలను సక్రమంగా తయారుచేసి అనంతరామన్ కమిటీలో మేము చెప్పిన రీతిగా రైతులకు పట్టా బుక్స్ అందచేసిన తరువాత ఈ కార్యక్రమాన్ని మనం ప్రారంభించి వసూలు చేయాలని కోరుతున్నాము ఈ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ వల్ల వచ్చే డబ్బును నాలుగైదు సంవత్సరాల వరకూ చెరువుల, నీటి వనరుల మరమ్మత్తుకు వినియోగించాలని మనవిచేస్తున్నాను ఆలా వాటి అభివృద్ధికి కేటాయిస్తామని ప్రభుత్వం హామీ యిచ్చిఆ కార్యక్రమం సాగించాలని కోరుతున్నాము. అది చాలా అవసరము. దీనివల్ల రెండు ఉపయోగాలు వున్నాయి యుద్ధంలో సైనికులు పోరాడుతున్నప్పుడు దేశానికి కావలసిన ఆహారపదార్థాలు సంపాదించడానికి రైతు ఎక్కువగా కష్టపడవలసివుంది అందుకు రైతుకు పనికివచ్చే విధంగా ఫిబ్రవరి నుండి జూన్ వరకు చెరువుల మరమ్మత్తు కార్యక్రమాలను ప్రత్యేకంగా తీసుకొని ఇక్కడ కూడా యుద్ధం జరుగుతున్నట్లుగా చెరువులను మరమ్మత్తు చేయించాలి. ఈ పన్ను వల్ల వచ్చే డబ్బును ప్రభుత్వం నాలుగైదుసంవత్సరాల వరకు మైనర్ ఇరిగేషన్‌కు, చెరువుల మరమ్మత్తుకు కేటాయిస్తుందని హామీ ప్రభుత్వం ఇస్తే రైతాంగం సంపూర్ణమైన సంతోషంతో ఈ పన్నుల కార్యక్రమాన్ని అంగీకరిస్తారని మనవిచేస్తున్నాను మనం వేస్తున్న పన్ను శాశ్వతంగా వుండే పన్ను అందుకు మనం ఒక సిద్ధాంతంపై పన్ను వేసుకొంటున్నాము. మా తాలూకాలో ఇదివరకు సెటిల్‌మెంట్ అయినప్పుడు కొందరు పెద్దలు తమ పలుకుబడి ఉపయోగించి సెటిల్‌మెంట్ ఆఫీసర్ నుండి తాము కొంత తగ్గించుకొన్నారు అటువంటివారికి 15 రెట్లు, [illegible] రెట్లు 200 రెట్లు పెరుగుతున్నాయి. ఆ [illegible] [illegible] ఉన్నారు ఇదివరకే [illegible]. అటువంటి వారంతా ఇదివరకు అన్యాయంగా తగ్గించుకొన్నారు కనుక ఆ ఫలితం [illegible] అనుభవిస్తారు. కనుక ఇప్పుడు ప్రభుత్వం ఒకటే న్యాయం, ఒకటే అన్యాయం అనే పద్ధతిపై కాకుండా అందరికీ ఒకే కొలత బద్ద ఉపయోగించి వారి ప్రకారం వసూలు చేయాలని కోరుతున్నాము. జమీందారి భూముల విషయంలో 1957 వ సంవత్సరంలో సెటిల్‌మెంట్ అయింది. మరల ఇప్పుడు అయినది కాని వాటిలో కొన్ని హెచ్చుతగ్గులు వున్నాయి అది కూడా గమనించాలని మనవిచేస్తున్నాను ఆ నాడు ధాన్యం ధర 35, 40, 50 రూపాయలు వుంటే ఈనాడు 200, 300, రూపాయలు వున్నప్పుడు సెటిల్‌మెంట్ నిర్ణయించేటప్పుడు ఆ తేడాను దృష్టిలో వుంచుకోవాలి అందువల్ల ఇప్పుడు జరిగే సెటిల్‌మెంట్ సక్రమంగా పర్మినెంట్ బేసిస్ పైన జరగాలి ధరలు ఎప్పుడూ శాశ్వతంగా వుంటాయని అను కోటానికి వీలులేదు ఈనాడు ప్లాన్ లేకపోతే దేశంలో ప్లానింగ్ పద్ధతి ఆ మాలు జరుగకపోతే రైతాంగం పరిస్థితి ఎలా మారుతుందో అందరికీ తెలుసు. క్రిందటి యుద్ధానంతరం ఒక్కసారి రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితి అంతా తారుమారయి చాలామంది రంగూన్, ఇతర దేశాలకు పారిపోయిన సంగతి మనందరకూ తెలుసు

(*Sri P V Siviah in the Chair*)

రైతులయొక్క ఆర్థిక పరిస్థితి కూడా మనకు తెలుసును ఈవేళ రైతు బాగా బలసిపోయాడని చెప్పడానికి వీలులేదు ఇంత బ్రహ్మాండంగా ధరలు పెరిగిపోయి నప్పటికి కూడా, రైతుల యొక్క అప్పులు గనుక, ఒక కమీషన్ ను appoint చేసి లెక్క వేయించి చూచినట్లయితే, రైతు యొక్క ఆర్థిక పరిస్థితి ఏమీ బాగా లేదని స్పష్టంగా తెలుస్తుంది అందుచేత రైతు యొక్క ఆర్థిక పరిస్థితిని బాగు చేయడానికిగాను వారికి ముఖ్యంగా నీటి వసరులు credit facilities ఈ రెండు కల్పించవలసిన అవసరం ఉన్నది ఈ సదుపాయములు కల్పించి ప్రభుత్వము ఇష్టం వచ్చిన రేటువేయనివ్వండి, దానికి రైతాంగాన్ని ఒప్పించు కొంటామని నేను మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఈ వేళ credit facilities కూడ లేవు. ఈ ధరల (rates) విషయంలో ఈ విధంగా అయిదు categories చేయడమే కాకుండా, ఈ వచ్చేటువంటి ధనాన్ని అంతా కూడా సంపూర్ణంగా రైతుల కొరకే ఖర్చుపెడతామని ఈ వేదిక పైన హామీ ఇవ్వాలని, ఈ ధనమే కాకుండా ఇంక హెచ్చు ధనాన్ని వెచ్చి అయిదేళ్లలో irrigation సౌకర్యాలు కల్పించడం కొరకు ఖర్చుపెట్టాలనేది ప్రభుత్వం యొక్క ప్రధానాశయముగా పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదలు అర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ దామోదరరెడ్డి — అధ్యక్షా మహాశయా నేను ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఈ సవరణ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను ఈ బిల్లు, కమ్యూనిష్టులో లేకపోతే స్వతంత్రపార్టీ వాళ్లో దేశములో పెద్ద ఆందోళన జరుపు తున్నారని తెచ్చినది కాదు ప్రభుత్వము దీర్ఘంగా ఆలోచన చేసి తరిభూములపై విధించిన అదనపు assessment కారణంగా ఏర్పడిన పరిస్థితులను పరిశీలించి చౌడు భూములకు కతపట మాగాణి భూములకు ఇతర మాగాణి భూములతో సమానంగా పన్ను విధించకూడదు settlement తరము లేక భాగముల ప్రకారం ఒక వర్గీకరణ పైపన్ను ఉండవలెనని నిర్ణయించి ఆవిధంగా తెచ్చినటువంటి బిల్లు ఇది కాని ఈ బిల్లు ద్వారా సమ్మకంగా ఫీడు ఉండే పెద్ద చెరువుల క్రింద ఉన్న రైతులకు మాత్రము ఎక్కువ లాభం కలుగుతున్నది ఇంతకు పూర్వము Schedule లో 79 sources ఉండినవి. వాటిలో ఒక పంట భూములకు 20 రూ. లు మొదలుకొని 25 రూ. ల వరకును, రెండు పంటల భూములకు 30 రూ మొదలు కొని 39 రూ. ల వరకు విధించ బడింది. కాని ఇప్పుడు ఈ తరముల ప్రకారంగా ఒక పంట గల [illegible] 1 నుంచి 6 తరముల వరకు ఉన్నట్లయితే 20 రూ నుంచి 24 రూ [illegible] విధించబడినది. దీని నుండి ఆ category లో గల రైతులకు రెండు [illegible] లాభము అయింది. అంతే ఎక్కువగా అదే విధంగా 6 మరియు 8 [illegible] గల వాళ్లకు 15 నుంచి 18 రూ. లు విధించబడినది. వాళ్లకు 8 రూ. లు లాభము కలిగింది ఎక్కువ. అందులో (c) లో 9 8 పైగా తరముల భూములు గల రైతులకు 11 రూ. లు లాభం అయింది అంతే (b) class లో minimum

లో 5 రూ లు maximum 8 రూ లు. (c) minimum 8 రు లు maximum రు 11 లు లాభము కలిగింది. అది చాల సంతోష కరమైన విషయమే అదే విధంగా రెండు పంటలుగల భూములకు first category లో ఇంతకు పూర్వం 30 రూ లు నుంచి 39 రూ లు వరకు ఉండినది ఇప్పుడు 30 నుంచి 36 రూ లు అయింది అంటే వారికి ఎకరాకు 3 రూ లు లాభం అయిందన్నమాట రెండవ category వాళ్లకు 22 రూ 50 న పై లు మొదలుకొని 27 రూ ల వరకు విధించబడింది అంటే వాళ్లకు ఎకరాకు 12/- రూ లు maximum లాభము అయింది Minimum రూ 7-50 న పై లాభము అయింది (c) category వాళ్లకు, ఎవరైతే 9, 10 భాగముగల తరము వాళ్లకు ఉన్నారో వాళ్లకు 18 రూ మొదలుకొని రు 22-50 న పై లు విధింపబడింది వాళ్లకు అయితే మొత్తము పైన 30 వేల ఎకరాలకు మించిన ప్రాజెక్టుల క్రింద ఉన్న రైతులకు మాత్రము ఈ సవరణ బిల్లు చాలా లాభదాయకంగా ఉన్నదే గాని 20 ఎకరాలకు లోపుగా గల ఆయకట్టు క్రింద రైతులకు మాత్రము original Bill లో ఏదైతే ఉండేనో, అనగా ఆ రు లనుంచి 12 రూ లు, 9 రు నుంచి 18 రూ లు ఏదైతే విధించి ఉండరో ఆ రైతులకు మాత్రము ఏమీలాభము కలుగలేదు అందులో 20 ఎకరాలకు బదులుగా 50 ఎకరాలు అని మారు వరకు చేశారు అంటే 20 ఎకరాలు నుంచి 50 ఎకరాలు అని మార్పు వరకు ఆయకట్టు క్రింద ఉన్న రైతులకు కొద్దిగా లాభము అయింది గాని 1 నుంచి 20 ఎకరాలు ఆయకట్టుగల చెరువుల క్రింద ఉన్న రైతులకు మాత్రము అదే విధంగా rate ఉంచినారు. ఈ చిన్న చెరువుల క్రింద ఉన్న రైతులు తమ పంటలు పండించుకొనేందుకు [illegible] చెరువుల 2, 3 [illegible] ఆ చెరువుల [illegible] 'Oil' engines ద్వారానో, లేకపోతే motor pumps ద్వారానో [illegible] వలసియుంటుంది. ఆవిధముగా తీసుకొనే నీటికొరకు వాళ్లు ఎక్కువగా ఖర్చుపెట్టు వలసియుంటుంది. అందుకుగాను, table లో 6-10 రూ. లు 9-15 రూ. లు పెట్టితే, ఆ 20 ఎకరాలు లోపు ఆయకట్టు క్రింద ఉన్న రైతులకు కూడా కొంచెము మేలు చేసిన వాళ్లు అవుతాము అయితే ఈ table లో ఇంకొకటి ఉన్నది. 50 ఎకరాల నుంచి 5000 ఎకరాల వరకు ఒకటే categoroy ఏర్పడింది ఇప్పుడు. లక్ష్మణ్ దాసు గారు సెలవిచ్చినట్లు కనీసం 50 ఎకరాల నుంచి 200 ఎకరాల వరకు గల వాటివి 6-12 అని, 9-18 అని పెడితే బాగుంటుందని నా సూచన. చెరువుల క్రింద ఉన్న రైతులు తమ పంటను పండించేందుకు ఎక్కువ కష్టపడవలసి యుంటుంది. అందువల్ల ఈ relief వాళ్లకు దొరికితే చాలా సముచితంగా ఉంటుంది. అయితే ఒక విషయం ఉన్నది, ఇది తరిభూముల గురించి ఉన్నటువంటిది. తెలంగాణాలో ఖుష్కి భూములు గల రైతులకు ఈ సవరణ బిల్లు వల్ల ఏమీ లాభము కలుగలేదు. Original Bill discussion కు వచ్చినప్పుడు, తెలంగాణాలో చాలా కాల

ములో నవాబుగారు తమ బంధువులకు స్నేహితులకు జాగీర్లు, ముక్తాలు, వేరేలు అరాజీ మక్తాలు సంస్థానాలు ఎన్నో విధాలుగా ఇచ్చి ఉండిరి ఆ కాలమున జాగీర్దార్లు settlement చేయించి భూములపైన ఎక్కువ భారాలు వేయించి ఉండిరి. కాల్సా గ్రామాలతో పోల్చి చూచినప్పుడు, వీటిపైన భారాలు ఎక్కువగా ఉన్నాయి అందుకుగాను ఆయాజాగీర్దారీ గ్రామాలలో ఉన్న రైతులు ఆ కాలం నుంచీ నేటి వరకు ఆ యెక్కువ పన్నుల భారములోనె కృంగిపోతూ వచ్చినారు. నేడు కూడ వాళ్లకు 75 percent ఎక్కువ అయిందంటె, వారికి అన్యాయం చాలా ఎక్కువ అయిపోతుంది కాబట్టి కాల్సా గ్రామాలతో సమానంగా వాళ్లకు కూడా relief దొరికితే బాగుంటుంది ఆవిధంగా చేయవలసిందని కోరుతున్నాను ఇంకొక విషయం ఉన్నది ఇక్కడ తెలంగాణా భూములు పెద్ద సారవంతమైన భూములు కాదు రాజధాని సమీపములోనె 415 మైళ్లు రాజధానికి బయటపోయి చూచి నట్లయితే, రాళ్లు, రప్పలు దొంకలు గలమెట్ట భూములు ఉన్నాయి వాటిలో పశువుల మేతకు గడ్డి కూడ మొలవదు ఇటువంటి భూములు వందల కొలది ఎకరాలు గల రైతులు కూడ తమ పిల్లలకు విద్య ఇప్పించే పరిసితి లేదు అందుకుగాను ఇటువంటి భూములకు కాల్సా గ్రామాలతో సమానంగా పన్ను వేస్తె బాగుంటుందని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ పి. కోటేశ్వరరావు (పెదకాకాని) —అధ్యక్షా, ఇప్పుడు ప్రవేశ పెట్టిన ఈ సవరణను బిల్లు, ఆంధ్రదేశంలో నేల నాలుగు చెరుగుల ఉవ్వెత్తుగా క్రిందటిసారి ప్యాసయిన చట్టానికి వ్యతిరేకంగా సాగిన ఆందోళనను కనీసం దృష్టిలో పెట్టుకొని చేశారాఅంటే అటువంటి ఉద్దేశం ఉన్నట్లు కనబడదు అంటేకాదు, ఈ సవరణ బిల్లులో పెద్ద మార్పులు తెస్తున్నామని అసలు మేము relief యివ్వటానికి ప్రవేశ పెట్టాము గాని పన్నులు వేయటానికి కాదని చెబుతున్నారు Relief యివ్వటానికి ప్రవేశ పెట్టితే, ఏమిటో ఇందులో స్వారస్యం—అర్థం కావటం లేదు ఇదివరకే ఉన్న పన్నులు కట్టలేని పరిస్థితులలో రైతాంగం ఉన్నారని, ఇబ్బందులకు గురిఅవుతున్నారని, రాష్ట్రం అన్ని వైపులనుంచి వచ్చి ఇక్కడ హైదరబాదులో పెద్ద ప్రదర్శనాలు చేశారు అన్ని వర్గాలవారు, అన్ని పార్టీలవారు, ప్రధానంగా కాంగ్రెసుకు సంబంధించిన్న పెద్దలంతా కలసి ఈ ఆందోళన ఉద్యమంలో పాల్గొన్నారు వారి అభిప్రాయాలు ప్రభుత్వం ఆలోచిస్తుందని అనుకొన్నారు, వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ సవరణ బిల్లు తెస్తారని ఆశించారు కాని ఈ సవరణ బిల్లులో యిచ్చిన relief ఏమిటి? ఇదివరకు రు. 20 నుంచి 26 ఉండే రేటు ఇప్పుడు 24 లు అయినది రెండు రూపాయలు తగ్గినది చవిటి భూములకు, పర్రభూములకు కాలవ చివర భూములకు కొంత ఉపాయం కలిగిస్తామని చెబుతున్నారు అంతవరకు సంతోషించదగిన విషయమే. మొత్తం మీద ఆలోచిస్తె ఈ బిల్లు వల్ల 1 1/2 కోట్లు ఆదాయం తగ్గుతుందని మంత్రిగారు చెప్పారు. ఇదివరకు 5 1/2 కోట్ల ఈ అదనపు పన్నువల్ల

వస్తుందని అన్నారు ఈ సవరణ బిల్లు ప్రవేశ పెట్టిన తరువాత కూడ దాదాపు లెక్క-వేసిచూస్తే 5 కోట్ల చిల్లర పన్ను రైతాంగం మీద పడుతోందనేది స్పష్టం అవుతోంది ఈ పన్నులు వేయుటలో భూముల వారీగా తరాల వారీగా పన్నులు ప్రవేశ పెట్టారు. ఇందులో సన్నకారు రైతులను భూస్వాములను వేరు వేరుగా ఆలోచించి ఆదాయాన్ని బట్టిగాని ఫలసాయాన్ని బట్టిగాని పన్ను విధిస్తున్న పద్ధతి కనపడదు. ఇందులో ఇంకొకటి చేశారు, గరిష్ట పరిమితి అయితే 26 నుంచి 24 కు తగ్గించారు కనీస పరిమితి ఏమిటి? 20 నుంచి 26 ఉన్న రేటు 20 కు తగ్గిందా. 15 లకు తగ్గిందా. 12 లకు తగ్గిందా అంతే ఇందులో ఈ కనీస రేటు తగుదల కనిపించదు దేశం మొత్తం మీద ఆందోళన జరిగినా దానిని గురించి ఆలోచించటానికి ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదు పైగా మీరు ఆందోళన చేయుట ఎందుకు?—ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో ప్రజాభిప్రాయాన్ని గమనించి అవసరమైన సదుపాయాలు చేస్తామని హామీ యిచ్చారు కాబట్టి ఆందోళన సర్దుకోండి అని విజ్ఞప్తులు చేశారు కాని ఈ బిల్లు గౌరవ సభ్యులు చెప్పిన దానిని బట్టి, కమ్యూనిష్టులు, స్వతంత్రులు, తదితరులు ఆందోళన చేసిన ఫలితంగా రాలేదని మంత్రిగారే కావాలని తెచ్చారని అంటున్నారు. అంటే ఎడమచేయి తీయండి పుర్రిచెయ్యి పెడతాను అన్నట్టుంది ఇందులో పెద్ద మార్పు ఏమీ కనబడుట లేదు లెక్కలు వివరంగా యివ్వమని అడిగితే లేవన్నారు. నా వద్ద ఉన్నటివివరాలనుబట్టి కొన్ని విషయాలు చెబుతాను గుంటూరు జిల్లాకు సంబంధించినంతవరకు ఈ సంవత్సరం ఈ భారమే కాకుండ (అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను) యుద్ధం వచ్చిందనే కారణంతో ఉత్సాహంతో సంతోష పూర్వకంగా మొత్తాలు శక్తికి మించినదాని ఇవ్వటానికి జనం ముందుకు వస్తున్నారు. దేశరక్షణకు కావలసిన కృషి చేస్తున్నారు. అందుకు కావలసిన త్యాగాలు చేస్తున్నారు. పంటల పరిస్థితి చూస్తే ఈ సంవత్సరం విపరీతమైన నష్టాలు వచ్చి పెసలు, పాలు, పొంగి పొలాలు, అలసందులు మునిగిపోయే పరిస్థితి వచ్చింది. కలెక్టరు, రెవిన్యూ బోర్డు మెంబర్లు వచ్చి మా ప్రాంతంలో ప్రత్యేకంగా గుంటూరు తాలూకా, బాపట్ల తాలూకా ప్రాంతం పరిశీలించి రైతులు విపరీత నష్టాలకు గురిఅయినారని యిచ్చిన నివేదికల వల్ల తేట తెల్లమవుతోంది ఒకవైపు యుద్ధానికి కావలసిన త్యాగాలు చేస్తున్నారు. కరువు కాటకాలవల్ల బాధలు అనుభవిస్తున్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడులు వరదలకు కొట్టుకుపోయినవి పెరిగిన పైర్లు మునిగిపోయి రైతులు విపరీతంగా నష్టపడారు. రెండవ పంటకు నీరు ఇస్తారా అని కలెక్టరును అడిగితే వారు చెప్పినది—తుంగభద్ర బోర్డు వారు నవంబరు, డిసెంబరు, మాసాలలో నీరు యిస్తే రెండవ పంటకు ఏమైనా యివ్వటానికి అవకాశం ఉంటుంది తప్ప, లేకపోతే నీరులేదని. రెండవ పంటకు కావలసిన ఏర్పాట్లు చేయలేమని అన్నారు నిన్న మొన్న వచ్చిన వార్తలను బట్టి తుంగభద్రలోనుంచి నాగార్జునసాగర్ డామ్‌లోనుంచి నీరు వదులుతారని మాకు తెలుస్తోంది ఈ అవకాశం పురస్కరించుకొని రెండవ పంటకు కావలసిన నీరు, వసతులు కల్పిస్తేనే ఈ సంవత్సరం పంటలు నిలుపుకోవటానికి వీలు. ఫలసాయం

పొందటానికి గాని ఆదాయం నిలుపుకొనటానికి గాని సాధ్యం అవుతుంది లేకపోతే అసలు భత్యం గడవని పరిస్థితులలో ఈ అదనపుశిస్తులు కూడ కట్టుకోగలిగిన తాహతులో ప్రజలు సంసిద్ధముగా లేరు దీనికి వ్యతిరేకత తీవ్రంగా వస్తుంది వ్యతిరేకత రావటంమంచిదికాదని మనకుతెలుసు వస్తె వ్యతిరేకత ఎవరివైపునుంచి పైనుంచి వస్తుంది? బలవత్తరంగా వ్యతిరేకత ప్రోత్సాహం ద్వారా వస్తుందా? లేక బలవంతంగా వ్యతిరేకతను రెచ్చగొట్టడం ద్వారా వస్తుందా? లేక తమంత తాము దేశరక్షణకు తోడ్పడాలని అదనంగా ఉత్పత్తి సాంధింవాలని, దేశాభివృద్ధికి ముందంజ వేయుటలో ఐచ్ఛికంగా వ్యతిరేకత వస్తుందా అంటే అలాకాదు తమ శక్తినంతా ధారపోసినా ప్రకృతివల్ల వచ్చే ఇబ్బందులు, నష్టంధులు, ఖాతరు పెడితే పంజలు నష్టపడి, ఇబ్బందుల పాలై అధికోత్పత్తి లేక, అసలు ఉత్పత్తి దెబ్బతిని తిమగ్రాసము జరగడమే అంతంత మాత్రంగా ఉన్న పరిసితులలో అదనపు పన్నులు వేసాము ఇవ్వాలి, అని చెప్పుట—దీనికి ఏ రకమైన ప్రోత్సాహం వస్తుందో, ప్రజలు ఎంత ఉత్సాహంగా ముందుకు వస్తారో ఆలోచించాలని చెబుతున్నాను అంతేకాదు ప్రభుత్వం ఇచ్చిన లెక్కలో 1 నుంచి 5 తరాల వరకు ఒక కేటగిరీ అన్నారు 1 వ తరమునకు 12 1/2 పన్ను, 2 వ తరమునకు 10 1/2 3 వ తరమునకు 9, 4 వ తరానికి 8, 5 వ తరానికి 7—ఉన్నవి 5 వ తరానికి ఇప్పుడు 14 వేల ఎకరాల పొలం ఉంటే దానికి 98 వేలు మాత్రం ఇప్పుడు పన్ను ఉన్నది అదనపు పన్ను వల్ల 2, 81 వెయ్యి అనగా దాదాపు 250 రెట్లు పెరుగుతుంది 1 నుంచి 5 వ తరందాకా 1 కేటగిరీ చేయుట వల్ల వచ్చిన ఇబ్బందులు ఇవి 6 7 8 తరాలలో కూడ 5 రూపాయాలు రేటుంటే ఇప్పుడున్న 6, 932 ఎకరాలకు 34, 660 శిస్తులయితే, రూ 1, 38, 640 లు శిస్తు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది ఇది బాపట్ల తాలూకాకు సంబంధించినది 8 వ తరం క్రింద ఈ నాడు యా 4/— లు ఉంటే 4 643 ఎకరాలకు 18, 572 లు ఇవ్వవలసియుంటే రేపు రు. 92 860/ లు పెరుగుతుంది ఇది బాపట్ల తాలూకా పరిస్థితి

తెనాలి తాలూకాలో నాలుగవతరగతిక్రిందకు వచ్చే 35, 348 ఎకరాలకుగాను ఇప్పుడు చెల్లించేది 2 లక్షల 82 వేల 789 రు పన్ను ఉంటే, రేపు (యీ బిల్లు ప్రకారం) 7 లక్షల 6 వేల 960 రు పన్ను అవుతుంది అంటే దాదాపు మూడు రెట్లు, నాలుగురెట్లు రెండింతలనంగా పన్ను పడుతుంది అన్నమాట ఐదవతరగతి [illegible] 11772 ఎకరాలకు 81 వేల రూపాయలు ఇప్పుడు చెల్లిస్తుంటే రేపు చెల్లించ [illegible] 2 లక్షల [illegible] వేల రూపాయలు ఈ రకంగా ప్రతి కేటగిరికి చెందిన [illegible] రెండువందలరెట్లు, మూడువందలరెట్లు పన్ను వేస్తున్నారు [illegible] తెలియదు కేవలం [illegible] చేస్తున్నారు [illegible] ప్రభుత్వం [illegible] ఆలోచించి చేస్తున్న బిల్లు [illegible] తెలిపినట్లైతే

రైతులలో ఎంత అలజడి, ఆందోళన, ఉద్రేకము కలిగినవో అందరికీ తెలిసినదే. దానివల్ల ఎట్టి విపరీత పరిణామాలు ఏర్పడినవో ప్రభుత్వంకూడ గమనించింది ఇప్పుడు యీ అమెండింగ్ బిల్లు తీసుకువచ్చింది కాని యీ బిల్లులోకూడ ప్రభుత్వం విధించే అదనపు పన్నుల విధానంలో మార్పు ఏమీ లేదు "మేము కొద్దిగా మార్పుతీసు కొచ్చాము. ఒక కోటి 50 లక్షల రూపాయల రిలీఫ్ చూపించాముకదా" అని ప్రభుత్వం చెప్పటంలో అర్థం లేదు ఈనాడు దేశరక్షణకొరకు తీవ్రమైన కృషిజరగవలసినదే ఒకవైపున దేశరక్షణకొరకు తీవ్రమైన కృషి జరగవలసిందే. రెండవ వైపున ప్రణాళికలు అమలుజరగటానికి అవసరమైన వనరులు సమకూర్చుకొనవలసినదే అందులో ఎవరికీ భిన్నాభిప్రాయంలేదు ఆ వనరులు సమకూర్చుకొనటంలో, ప్రణాళికాబద్ధంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లే కృషిలో తోడ్పడటంలో కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ వెనుకంజవేయదు. ఆ విషయంలో ప్రజలను ఉత్సాహపర్చటానికి, ప్రణాళికాబద్ధంగా దేశాన్ని ముందుకుతీసుకు వెళ్లటానికి కమ్యూనిస్టుపార్టీ అగ్రశ్రేణిలో ఉంటుంది దేశరక్షణ కార్యకలాపాలను జయప్రదంగా ముందుకు తీసుకువెళ్లటంలో ప్రజలలో త్యాగనిరతిని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని పురికొల్పటంలో కమ్యూనిస్టుపార్టీ అగ్రశ్రేణిలో ఉంటుంది అందరిముందుండి పనిచేస్తుంది అయితే మన ఆర్థిక వనరులు పెంపొందించుకోటానికి ఇప్పటికే ఎంతో పన్నుల భారం మోస్తున్న రైతాంగంపై ఇంకా బరువు ఆదనంగా వేయటం సరైందికాదని మనవిచేస్తున్నాను ఆర్థిక వనరులు పెంపొందింప జేసుకొనటానికి ఒక సూచన చేస్తున్నాను. ఈనాడు ఏర్పడిన అత్యవసరపరిస్థితులలో ప్రొహిబిషన్ ఎత్తివేసి, తద్వారా కొన్ని కోట్ల ధనం సంపాదించటం మంచిదని సూచిస్తున్నాను కాంగ్రెస్‌వారందరూ అంగీకరించినట్లయితే మద్యనిషేధచట్టం రద్దుచేయటానికి అభ్యంతరంలేదని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు నిన్న మొన్నటి పత్రికలలో వార్తలు చూశాము; అభినందించాము. ఆ చట్టం వల్ల త్రాగుడు తగ్గిందా అంటే లేదు దానివల్ల వచ్చే ఆదాయం రాకపోగా, దాని అమలుకై ఎంతో డబ్బు మనం వెచ్చించవలసివస్తున్నది. దాని అమలుకొరకు పోలీసుబలగం పెరిగింది అందుకోసం కోర్టులు పెరిగాయి, జైళ్లు పెరిగాయి, అందుకోసం బడ్జెట్ పెరిగిందితప్ప చట్టంవల్ల త్రాగుడు తగ్గలేదు: దేశం నైతికంగా అభివృద్ధికాలేదు ఆ చట్టం అమలుకు చాలా డబ్బు ఖర్చుపెట్టబడుతుంది, అది రద్దుచేస్తే ఆ ఖర్చు పనకు తగ్గుతుంది. పైగా తద్వారా వచ్చే 15 కోట్ల రూపాయలను యీరోజున మనం దేశరక్షణకొరకు ఉపయోగించుకోవచ్చును. లేదా, ఆ డబ్బు మన ప్రణాళికలను నిర్వహించటానికి ఉపయోగించుకోవచ్చును చాలాకాలంనుండి అన్నిపార్టీలవారు ప్రొహిబిషన్ విఫలమయిందని చెబుతున్నప్పుడు- ప్రొహిబిషన్ ఉండవలసిందేనని ప్రభుత్వం ఇంతవరకు చెబుతూవస్తున్న పద్ధతి ఇవాళ కొంతవరకు సడలింది వారు యీ విషయంలో తమ వైఖరిని మార్చుకోటానికి సంసిద్ధంగా ఉన్నారు. ప్రొహిబిషన్ రద్దు విషయం-కాంగ్రెస్ శాసనసభ్యుల ఆమోదంమీద ఆధారపడిఉన్నది ఆ రోజున మంత్రిగారుకూడ అంగీకరించారన్నది తేటతెల్లమైన

తర్వాత, యీ సదవకాశాన్ని ఉపయోగించుకొని, యీ శుభసమయంలో దేశ రక్షణ అవసరం కోసం మద్యనిషేధచట్టాన్ని రద్దుచేసి తద్వారా వచ్చే 15 కోట్ల రూపాయలను, దేశరక్షణకోసం ప్రణాళికల అభివృద్ధికొరకు ఉపయోగించాలని కోరుతున్నాను

శ్రీ ఎస్ చినఅప్పలనాయుడు (ఫర్వీద) — అధ్యక్షా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని, ప్రతిపక్షం వారి అభిప్రాయాన్ని గమనించి యీ సవరణ బిల్లు ఇవాళ తీసుకువచ్చినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందించవలసిఉన్నది. గడచిన సమావేశములో ప్రభుత్వము అదనపుభూమిశిస్తు చట్టము చెసినపుడు గ్రామసీమల్లో ప్రజలు రైతులు ఎంత అలజడి ఆందోళన చెందారో ప్రభుత్వం పూర్తిగా గ్రహించింది మావిశాఖజిల్లా మొదటినుండి చాలా వెనుకబడిన ప్రాంతంగా ఉంది అది జమిందారీ ప్రాంతమై ఉంది ఆ జిల్లాలో హెచ్చు ప్రాంతం ఇనాందారీప్రాతంగా ఉండ ఇంకా సెటిల్‌మెంట్ కాకుండా ఉంది ఆ భూములకు ఉన్న శిస్తురేట్లు యీనాడు సెటిల్‌మెంట్అయిన భూములకు ఉన్న శిస్తురేట్లు చూస్తే ఆ రెంటికీ చాలా వ్యత్యాసం కనబడుతుంది గత సెషన్‌లో చాలామంది అది ప్రభుత్వదృష్టికి తీసుకురాగా దీనిని సెటిల్‌మెంట్ రేటుతో సరిపుచ్చటానికి చర్యలు తీసుకొంటామని మంత్రిగారు చెప్పారు కాని, ఇంతవరకు అందుకు ఎట్టి చర్యలు తీసుకొన్నారో తెలియదు ఈ బిల్లువల్ల కూడా వారు సెటిల్‌మెంట్ రేట్స్‌కంటె హెచ్చుగానే పన్ను చెల్లించవలసివస్తుంది దీనివల్ల ఇనాము భూములుగల రైతాంగం చాలాపరకు నష్టపడతారని మనవిచేస్తున్నాను ఈ బిల్లులో గవర్నమెంట్ ఇరిగేషన్ ఆఫ్ సోర్సెస్ నాలుగుకేటగరీస్‌గా చేశారు 50 ఎకరాలకు మించి 5000 ఎకరాలకు లోపు ఆయకట్టుగల వాటర్ రిసోర్‌సెస్ క్రింద ఉన్న భూములన్నింటినీ ఒకే కేటగిరిగా(మూడవకేటగిరిగా) చేయటం చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను విశాఖజిల్లాలో ఏడువేల మైనర్ ఇరిగేషన్ చెఱువులు ఉన్నవి వీటిలో సుమారు 1500 వరకు 50 ఎకరాలలోపు ఆయకట్టు కలిగినటువంటివే మిగిలిన వన్నీ మేజర్ ఇరిగేషన్ సోర్సెస్ ఉన్నవాటితో ముడిపెట్టారు మేజర్ ఇరిగేషన్ సోర్సెస్ అంటే — ఏటికాల్వలు, ఆనకట్టలు గ్యారంటీ వాటర్‌సోర్సెస్‌గలవి మైనర్ ఇరిగేషన్ చెఱువులు కేవలం వర్షంమీద ఆధారపడిఉంటాయి వర్షం పడితే చెఱువునిండటం, వర్షంలేకపోతే చెఱువు ఎండి పోవటం జరుగుతుంది అటువంటి చిన్నచిన్న చెఱువులు మా జమిందారీప్రాంతంలో ఉన్నవి ఎస్టేటు ఎబాలిషన్ అయిన తర్వాత ఆ చెరువులు ప్రభుత్వచేతిలోకి వచ్చినప్పటికీ వాటికి ఎట్టి మరమతులు చేయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు

ఇదివరకు మైనర్ ఇరిగేషన్ చెఱువులు పి డబ్ల్యు డి వారి చేతిలో ఉన్న [illegible] అధికారుల్తో వాటికి అప్పుడప్పుడు మరమతులు చేయించటం జరిగింది కాని [illegible] ఆ మైనర్ ఇరిగేషన్‌వర్క్స్ జిల్లాపరిషత్‌లకు, పంచాయితీసమితులకు ఇచ్చిన తర్వాత — వాటికొరకు ప్రభుత్వం కొద్ది సొమ్ము మాత్రమే కేటాయించటం జరుగుతోంది అందువల్ల యీనాడు గ్రామాలలో మైనర్ ఇరిగేషన్ చెఱువులు చాలా

అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవి మైనర్ ఇరిగేషన్‌కు చాలా తక్కువ డబ్బు పంచాయితీ సమితులకు ఇస్తున్నారు పోయిన సంవత్సరం ఆ చెరువులు సమితులకు ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు, దానితోపాటు వాటి అప్పులుకూడ అప్పచెప్పారు ఇంతవరకు ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్‌కు ఇచ్చిన డబ్బు ఆ అప్పులు తీర్చటానికే సరిపోయింది ప్రభుత్వం వాటికి ఇస్తున్న డబ్బు చాలటం లేదు ఆ చెరువులను మరమతు చేయకుండా ఆ చెరువుల క్రింద భూములకు ఓగతా వాటర్ సోర్సెస్ క్రింద భూములతోపాటు సమానంగా పన్ను విధించటం న్యాయం కాదు 50 ఎకరాలు పైన 200 ఎకరాల లోపు ఆయకట్టు కలిగిన చెరువులన్నింటికీ ఒక కేటగిరి నిర్ణయించాలి ఒకటి నుండి నాలుగు తరములు ఐదు నుండి తొమ్మిది తరములు, ఆ పైబడవి మూడవతరం క్రింద తీసుకోవాలని మనవిచేస్తున్నాను 100 ఎకరాలు, 150 ఎకరాలు ఆయకట్టుగల చెరువులకే దిక్కులేనప్పుడు 50 ఎకరాల ఆయకట్టుగల చెరువులు ఎంత అధ్వాన్నం ఉంటాయో ఆలోచించమని కోరుతున్నాను 50 ఎకరాలు ఆయకట్టు కలిగిన చెరువులను యీ బిల్లునుండి ఎగ్జంప్ట్ చేయాలని మనవిచేస్తున్నాను

మరమ్మతులు అయిన తరువాత యింకో సంవత్సరం వరకు వాయిదా వేయాలి. June లో guarantee water source చూపించి నప్పుడే ఈ పన్నులు వసూలుచేయాలి 50 ఎకరాలు పైబడవి 200 ఎకరాలలోబడవి మరమ్మతులుపూర్తి అయి గ్యారంటీగా water supply అయిననాటినుంచే దీనిని అమలుపెట్టవలెనని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లు యధాతధంగా చూస్తే Concession Bill కాదని చెప్పడానికి వీలులేదు ప్రధానంగా మొదటి బిల్లు చాల ప్రమాదమైనదని ప్రజానీకం అంతా దానిని వ్యతిరేకించి వాళ్ళమొక్క ఆవేశాన్ని వెళ్ళగక్కడానికి అడ్డంగా దేశపరిస్థితులు రావడం వల్ల అది మరోరూపందాల్చి వెనక్కుపోయింది, దేశరక్షణ వచ్చింది ఎందుకు oppose చేస్తున్నారు అంటే —యుద్ధ రక్షణకు డబ్బు కావలసిన అవసరం లేదని కాదు ప్రధాన కారణం ఏమిటంటే ఇది శాశ్వతంగా రైతులమీదపడుతున్నది దేశరక్షణ విషయం వచ్చినప్పుడు అది తాత్కాలికమైనటువంటిది, దానికి కావలసిన డబ్బు ఎంత అయినప్పటికీ ప్రజలు త్యాగం చేయక తప్పదు దేశాన్ని రక్షించుకోక తప్పదు. అందువల్ల శాశ్వతమైన పన్నును నెత్తినపెట్టకుండా తాత్కాలికంగా levies గాని, మరేవిధంగా తీసుకువచ్చిన అభ్యంతరము లేదు, దీనిని వ్యతిరేకిస్తూ దేశమంతా సత్యాగ్రహోద్యమము వచ్చింది తమకు తెలుసు, ప్రభుత్వానికి కూడా తెలుసు, మొదటు నుంచి చివరివరకు అఖిలపక్ష సమావేశానికి నేను సంబంధీకుడుగా ఉండడం, ఆఖరిరోజునవేనే అధ్యక్షత వహించి దేశపరిస్థితులు ప్రధానంగా ఉన్నాయి గనుక దానిని మార్చుకో

వలసివచ్చింది అంతమాత్రానా బిల్లుయొక్క ప్రమాధాన్ని మరచి పోతున్నాం అనుకుంటే పొరపాటు ఈ పరిస్థితుల దృష్ట్యా దేశంలో వివాదం రాకుండా ఉండడానికి ప్రభుత్వం ఈ బిల్లు ఉపసంహరించుకుంటారని ఆశించాము. కాని ఆవైపునుంచి తగిన gesture యివ్వకపోవడం చాల విషాదం. ప్రధానంగా ఈ బిల్లులో ఒక పెద్ద మార్పు తీసుకువచ్చారు కొన్ని categories చేసి schedules లో యిచ్చి దాని క్రింద ఉన్నవాటన్నిటికి యింతంత వేస్తాము అని ఆ రోజు చెప్పారు కాని యివ్వాళ అది మరొక రూపంలో తీసుకువచ్చారు Delta areas లో స్పెషల్ lands ఉన్నాయి, వాటిలో ఎక్కువపండదేమోనన్న అనుమానం ఉన్నది, వాళ్ళకుకొంత relief యిస్తే న్యాయం ఇట్లాంటి irregularities అన్యాయాలు వాటిని పరిష్కరించడం కోసం ఈ పని చేశామని అన్నారు పశ్చిమ గోదావరి జిల్లాలో తరాలు ఉన్నాయి Minimum పెట్టిన దానిలో వాళ్ళకు చాలకష్టము వచ్చింది, మామీద 200%, 500% కూడ వేస్తున్నారు, అది మార్చండి అని కోరారు ఆ ప్రాతిపదిక మీదనే ప్రభుత్వం ఆలోచించాము అన్నారు బహుశః ప్రాతిపాదిక అదేనేమోగాని పరిష్కారం మాత్రం అది కాదు అని తోస్తుంది వారు యిచ్చిన సవరణలో minimum మాత్రము మార్చలేదు Minimum మారక పోయినట్లయితే దేని కోసం అయితె ఈ బిల్లు తీసుకు వచ్చారో ఆ ఆశయం విఫలం అయిందని మనవిచేస్తున్నాను అనంతరామన్ కమిటీ రిపోర్టులో 711 వ పేజీలో appendix క్రింద చెప్పారు

Statement showing the number of money rates for wet and dry lands and the maximum and minimum rates in each district in Andhra region including the increase made under the Andhra Land Revenue Assessments (Standardization) Act XXIX of 1956 and the Andhra Land Revenue (Addional Wet Assessment) Act, 1956.

పశ్చిమ గోదావరి జిల్లాలో డెల్టాలో 11 తరాలు వున్నాయని అది రు 4-12-0 ప్రారంభించి రు. 13-50 వ పై వరకు ఉంటాయని చెప్పారు First settlement rate, wet land 12 రూపాయలు Second settlement rate 14-4 అణాలు ఇచ్చారు దీనిలో వీరుయిచ్చినది చూసినట్లయితే maximum రు 14—4—0 + రు 14—4—0 = రు. 28—8—0 అవుతుంది, 24 రూపాయలు maximum పెట్టారు, ఇది relief అనే దానిలో అనుమానం లేదు, Minimum 20 రూపాయలు పెట్టారు. 5 వతరం రు 7—2—0 లకు పెంచేటట్లయితే రు, 14—4—0 అవుతుంది, కాని వాళ్ళు 20 రూపాయలు విధిగాయివ్వకోవాలి, 6 వ తరంలో లెక్కవేస్తే రు 5—15—0 + 5—15—0 కలిపితే

దాదాపు 12 రూపాయలు అవుతుంది కాని అది 15 రూపాయలు అయింది. 7,8,9 వ తరముల క్రింద రు 4—2—0, రు 3—8—0, రు 3—0—0 ఉన్నాయి వాటిని cent percent చేసేటట్లయితే ఆఖరితరం 6 రూపాయలు అవుతుంది పైవి 7 రూపాయలు, 8 రూపాయలు అవుతుంది కాని వాళ్ళు చెల్లించు కోవలసి వచ్చినప్పుడు 12 రూపాయలకు తక్కువ ఏదీ లేనటువంటి పరిస్థితి వస్తున్నది. కర్నూలు జిల్లాలో తరం వారీగా మనవిచేస్తాను తుంగభద్ర low level channel, K C canal రెండు ఉన్నాయని చెప్పారు ల్లాలో wet rates 10 రూపాయలనుంచి 2 రూపాయల వరకు ఉన్నాయి వీటిలో లెక్కవేసి చూసుకున్నట్లయితే ఎక్కువ అయినట్లు అవుపడుతుంది ఆలూరు, ఆదోని తాలూకాలు కూడా low level channel కు సంబంధించినటువంటివి వీటిలో కూడ తేడాలు ఉన్నాయి పశ్చిమ గోదావరి జిల్లా వారు చెప్పినటువంటివి ప్రధాన ప్రాతిపదికగా కాకుండా యితర జిల్లాలను ప్రాతిపదికగా తీసుకొని తగ్గించడానికి మేము ఉద్దేశించాము అని చెప్పేటట్లయితే నేను గవర్నమెంటును అభినందించే వాడిని. Minimum తీసి పారేసినట్లయితే న్యాయం చేసినవాళ్ళం అయ్యేవాళ్ళము Minimum లో మార్పు తీసుకురాలేదు ఆర్థిక మంత్రిగారు చెప్పారు Minimum లో మార్పుఏమిచేయ లేరు, జనంఅంతా అడుగు తున్నారు కనుక maximum లో తగ్గించాము అన్నారు, maximum లో తగ్గించింది ఉపయోగము కావచ్చు గాని minimum లో తగ్గించినప్పుడే నిజమైన relief అవుతుంది అన్ని తరాలకు తగ్గలేదు అని వాళ్ళు మొత్తుకుంటున్నారు. cent percent పెంచాము, 50% పెంచాము అనేది ఆలోచించేటట్లయితే. యింకా work out చేసే టట్లయితే, 250 300% వరకు కూడ పెంచినటువంటి ఉదాహరణాలు చూపించవచ్చు

జిల్లాలవారీగా వారు యిందులో చెప్పారు అందులో నెల్లూరు జిల్లాకు సంబంధించి వివరాలు చూడండి, ఒకటవతరం పదిన్నరరూపాయలు అని వుంది రెండవ తరం పదిరూపాయలు, మూడవ తరం తొమ్మిది రూపాయిలు, నాలుగవ తరం ఎనిమిది రూపాయిలు, అయిదవతరం ఏడున్నర రూపాయిలు (అది ఇరవై రూపాయిల వరకు వెళ్ళినదనుకోండి) ఆరవ తరం ఏడురూపాయిలవరకు వెళ్ళింది అటు తరాలు పెరిగినప్పుడు, దానితోబాటు ఎప్పుడయితే వాటియొక్క మినిమమ్ సెంట్‌పర్‌సెంట్ అన్నారో అప్పుడే దాని ప్రాతిపదిక భగ్నమయినదని మనవిచేస్తున్నాను అంతేగాక, వీటిని రెండు, మూడు రకాలుగా క్లాసిఫై చేశారు 30 వేల ఎకరాలు ఆపైన వున్నవి. అన్నారు అంటే, దానికి రెండు మూడు తరాలుగా లెక్కవేయాలి అంతేగాక, ఇదివరకు నిర్మింపబడిన ప్రాజెక్టులకు క్రొత్తగా కట్టిన ప్రాజెక్టులకు చాలా తేడావుంది ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని రాళ్ళపాడు చిత్తూరు జిల్లాలోని స్వర్ణముఖి ప్రాజెక్టులుచూడండి అంతకంటే యింకా చిన్నవి

చాలా వున్నాయి అవి ఇప్పుడు నాకు జ్ఞాపకం లేవు వాటికి ఎస్యూర్డ్ ఆయకట్ వుందోలేదో ఒకసారి గమనించండి. నీరు నిలువజేసి అందించే పరిస్థితిలో మాత్రం అవి లేవు వారు మాత్రము పెద్ద ప్రాజెక్టులతో సమానముగా చెల్లించకతప్పడం లేదు ఇది న్యాయం కాదు కృష్ణా గోదావరి ప్రాజెక్టు క్రింద మినిమమ్ పేరుతో ఎక్కువ చేశారు తక్కువ ప్రాజెక్టులను కూడా వాటితో కలపాలని ప్రయత్నిస్తున్నారు తక్కువ ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి క్రిందనున్న ప్రాజెక్టులంత ఆర్గనైజ్ కాలేదనే విషయం అందరికీ తెలుసు దీనిని గూర్చి ప్రభుత్వం ఆలోచించవలసి వుంది అంతేగాక దీనిని ఎవరు నిర్ణయించాలనే సమస్య వుంది కలెక్టరు నిర్ణయిస్తాడు అన్నారు ప్రాజెక్టులను నిర్మించారు దానికి మా సంతోషాన్ని తెలుపుతున్నాం. కాని గ్యారంటీగా నీరు యిస్తున్నదీ, లేనిదీ చూసి సానుభూతితో ఆలోచించి వీటిని నిర్ణయించవలసినదిగా మాత్రమే మేము కోరుతున్నాము అయితే వాటియొక్క కాపిటల్ అక్కౌంట్ చూస్తే వడ్డీ కూడాగిటని పరిస్థితి వుంది కాని రైతాంగానికి తాము మంచి పంటను పండించుకొనవచ్చుననే ఆలోచన కలిగించుటకుగాని గ్యారంటీనికలిగించ వలసిన బాధ్యత ప్రభుత్వం పైవున్నదని లచ్చన్నగారు చెప్పారు నారాయణపురం కెనాల్ చూస్తే ఒక్కొక్కసారి ఏడ్పువస్తుంది, మరొకసారి నవ్వు వస్తుంది నీరు ప్రవహించడానికి ఏర్పాట్లుచేశారు, కాని కాల్వలు మాత్రం అక్కడనుండి నీరుపోవడానికి సరిగాలేవు మేము అక్కడకువెళ్లిచూశాము. నీరు నిలవదు ఇంకా అనేక చిక్కులువస్తున్నాయి, అయితే వారు అది ఒకసారి డిక్లేర్ చేసేశారు కాబట్టి వారువిధిగా యిచ్చుకోవలసివస్తున్నది అలాగే కె సి కెనాల్ విషయం కూడా చూడండి. కొన్నిచోట్ల నీరు అందుబాటుకావడం లేదు ఈమధ్య కొంత రిపేర్ చేశారు అందుకు సంతోషాన్ని తెలియచేస్తున్నాను కానిరిపేరు చేసినతరువాత దానివల కలగవలసినంత ఫలితం మాత్రంకలగడంలేదు అలాగే, ఇందులో 30 ఎకరాలనుండి 50 ఎకరాలకు, ఆరు రూపాయిలనుండి పన్నెండు రూపాయిలకు మార్పుచేశారు కాని, నేను అసలు యీ బిల్లునే ఉపసంహరించుకోవడం మంచిదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను అయితే బ్రహ్మానందరెడ్డిగారు– 'ఇది కన్సెషన్సుకుమాత్రమే పరిమితమైనదిగదా. ఎందుకు ఉపసంహరించుకోమంటున్నారు? అని అడగవచ్చు. ఇదిగనుక ఉపసంహరించుకున్నట్లయితే పాత బిల్లు మా నెత్తిన పడుతుందనే విషయం నాకు తెలుసు నా అభిప్రాయం అదికాదు, ఈ బిల్లు ఉపసంహరించుకోవాలి అంటే ఒరిజినల్ బిల్ ఉపసంహరించుకోవాలని నా అభిప్రాయం. తరువాత తరాల లెక్కలు యిస్తున్నప్పుడు ఎబౌ అనే శబ్దాన్ని ఉపయోగించారు, ఆ వర్డింగ్ కరెక్టుకాదని నేను అనుకొంటున్నాను 'Discription of wet lands 1 to 5, 6 to 8 and 9 and above-9 అన్నారు అప్పుడు ఎక్కువగావచ్చే మొత్తాలను ఎబౌ అంటాముగాని తక్కువగా వచ్చే వాటిగూర్చి ఆ పదాన్ని వాడము అంతే పెద్దదిగావున్నంతే మాత్రాన

ఎక్కువ మొత్తం వస్తుందనుకోవడానికి వీలులేదు. మూడవ క్లాసులో వున్నచుట్ర వాళ్ల సంఖ్యను మొదటి, రెండు క్లాసుల నుండి వచ్చారు కాబట్టి ఆ సంఖ్యలతో కూడ కలిపి చెప్పడంలాగా వుంటుంది యిది. అందువలన ఇక్కడ బిల్లో ఆ.డే సరిపో తుందని, దానిని గూర్చి ఆలోచించమని కోరుతున్నాను. అంకెలు మారినప్పటికి, ఇందులో పైవారికి ఎవరికీ తగ్గించలేదు. క్రిందివారిని ఎవరినీ వదిలిపెట్టలేదు.

ఈ బిల్లులో యింకొక విషయం కూడ చెప్పబడింది. అదే ఎవరు నోటిఫై చేయాలి? అనే విషయం. మొదట గవర్నమెంటే నోటిఫై చేయాలి అన్నారు. ఇప్పుడు జిల్లా కలెక్టరుకు నోటిఫై చేయడానికి అధికారం యిస్తున్నారు. ఇది చాలా తప్పు అని మనవిచేస్తున్నాను. అంతేగాక, దానిని జిల్లాగెజిట్‌లో ప్రచురించాలి అంటున్నారు. తక్కిన విషయాలను చెప్పేముందు, జిల్లా గెజిట్ గూర్చి కొంత చెపుతాను. ఒక్కొక్కసారి ఏప్రిడేట్ వేసి కూడ యివి ప్రచురించవచ్చును. దానికి ఉదాహరణగా మా ఊరి జమాబందీగూర్చి చెప్ప వచ్చును. నోటిఫికేషన్ యివ్వ లేదు. జమాబందీ ప్రారంభించారు. నేను ఆ విషయాన్ని డెప్యూటీ కలెక్టరు గారిని అడిగాను. వెంటనే వారు నోటిఫై చేసింది, లేనిది, ఫైల్సు అన్నీ తీసి చూశారు. అందులో లేదు. కలెక్టరు అడ్రెస్ చేసిన లెటర్ మాత్రం ఉంది. వెంటనే ఆపివేశారు. మేము మీట్ అయిన పదిహేను రోజుల తర్వాత అవార్డ్ తారీఖుతో గెజిట్‌లో వచ్చింది. అది తప్పు అని నేను చెప్పను. ఇదివరకు శ్రీ వెంకటరావు గారిని అడిగినప్పుడు కూడ వారు చెప్పారు. నేను ఆ ప్రోగ్రాముయిచ్చి కొశ్చన్ యడం లేదు. కన్వీనియన్సు మాత్రమే కొశ్చన్ చేస్తున్నాను. గుంటూరు జిల్లా గెజిట్ తొమ్మిది నెలలు అయినప్పటికీ యింతవరకు రాలేదు. నేను ఇక్కడకు వచ్చేముందే కలెక్టరుగారిని అడిగాను. మేము వ్రాస్తూవేస్తున్నాం. వెంటనే వేయ వలసిన నోటిఫికేషన్స్ వుంటేఏదో ప్రెస్‌లో వేయమంటున్నారని వారన్నారు. శాసనసభ్యులందరికీ గెజిట్ రావాలి కాని, ఇప్పటికి రెండు సంవత్సరాలనుండి గెజిట్ కళ్లతో చూడి. ఈ పరిస్థితులలో జిలా గెజిట్‌లో నోటిఫికేషన్స్ వేయమన డంవలన నష్టమేగాని. లాభమేమీలేదని మనవిచేస్తున్నాను. అలాగే కలెక్టరుకు దీనిని యివ్వవద్దు. కలెక్టరు నోటిఫై చేయాలనేదానిని తప్పించండి. ఇండివిడ్యువల్‌గా అప్పీల్ చేసుకొనడంకొరకు యీ అవకాశం కలిగించామనివారు అనవచ్చును. అదిమంచిదే కాని, దానికి ఒక నెలరోజులు. సమయం మాత్రమే యిస్తున్నారు. అది చాలదు. అసెంబ్లీలో కూడ ఆ విషయం చర్చించడానికి అవకాశముండాలి. అలాగే ఇండివిడ్యువల్‌గా అప్పీల్ చేసుకొనడానికి అవకాశ ముండాలి. కనీసం మూడు నెలలైనా సమయం ఉండాలి. అలాగే స్టేట్ గెజిట్‌లో నోటిఫై చేయాలి.

ఇందులో ప్రకటనలగూర్చి కూడ తెలిపారు మూడవ కేటగిరీ గూర్చి వారి అభిప్రాయ మేమిటో నాకు తెలియలేదు అది మాకు అనుకూలంగా వుంటే సంతోషమే ఇందులో 'The District Collector, shall from time to time, by notification published in the Andhra Pradesh Gazette and the District Gazette specify the Government sources of irrigation falling under classes 1, 2 and 4 of the table under Section 4 ''అని అన్నారు, అంటే మూడవ సెక్షన్ యిక్కడ ఎప్లయ్ కాదా? ప్రభుత్వం దీనిపై యిదేమీ పడదంటే సంతోషమే అందుకు ధాంక్సుచెబుతాము, కాని యీవిధంగా కాకపోయినా ఇంకొక విధంగా పడుతుంది అంటే ఎంతవరకు పడుతుందో తెలియజేయాలి ఈవిధమైన డిఫెక్టు ఇందులో కనబడుతున్నది శాసనసభ చర్చించాలనే విషయం క్రిందటి బిల్లులోనే ఒప్పుకున్నాం ప్రతిక్లాజులో కూడ ఆ నోటిఫికేషన్ శాసనసభ ఒప్పుకున్న తర్వాతనే అమలులోనికివస్తుందన్నారు ఇప్పుడు గవర్నమెంటునుంచి కలెక్టరుకు, స్టేట్ గెజిట్ నుండి ప్రొవిన్షియల్ గెజిట్ కు మారుస్తున్నారు అది న్యాయం కాదు మెతట ఒప్పుకున్న ప్రిన్సిపుల్ పై వెనక్కు వెళ్లడం మంచికాదు గవర్నమెంటే నోటిఫై చేయాలి స్టేట్ గెజిట్ లోనే అది ప్రచరించాలి శాసనసభదానినిచర్చించడానికి అవకాశముండాలి, పార్టీ అప్పీల్ చేసుకొనడానికి అవకాశమిస్తున్నారు, అందుకు సంతోషాన్ని ప్రకటిస్తున్నాను

ప్రభుత్వం చాల ఉదారంగా ఆలోచిస్తోంది డిఫెన్సుకోసం మనమంతా ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది ప్రజలంతా ఆవేశంలో వున్నారు యుద్ధంవచ్చింది కాబట్టి పన్నులు చెల్లించండి అని చెబుతాము అనుకోండి యుద్ధం వచ్చినమాట నిజమే కాని యుద్ధానికి పన్నుకు సంబంధం ఏమిటి అంటారు పన్ను శాశ్వతంగా వుండేది అట్లా వేయకుండా యుద్ధం కోసం అయితే బస్తా వడ్ల వరకు ప్రతివారు యిస్తారు, బస్తా ఖరీదు ఏంతోతెలుసా అని వెంగళరావుగారన్నారు నాకు తెలుసు, 15 కావచ్చు, 20 కావచ్చు మార్కెటురేటు యింకబాగుంటే 30 రూపాయలు కావచ్చు యుద్ధసమయంలో బంగారం, ఆస్తులు, రక్తదానం ఎట్లా యిస్తున్నారో అట్లాగే ప్రతి రైతుకూడ ధాన్యం కొంత యివ్వగలడుగాని నీనెత్తిన పన్ను వేస్తున్నాము అంటే మాత్రం యివ్వడానికి బాధపడ తాడు ఈ పన్ను యుద్ధంతో పోయేదికాదు అందువల్ల అడిషనల్ అసెస్మెంటు ఒరిజినల్ బిల్లును ఉపసహరించుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ జి సి వెంకన్న — అధ్యక్షా, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణబిల్లు మీద ప్రతిపక్షీయులు చెప్పినదానిని నేను సమర్థిస్తున్నాను ప్రస్తుతం ఆవేశాలకు అనైక్యతకు దారితీసే పనులు చేయకూడదు, చైనా మనపైన దాడిచేసిన సందర్భంలో

మన విభేదాలను వెనక్కి పెట్టాలి అంతకుముందు రాష్ట్రవిభేదాలు, వర్గవిభేదాలు, గుల్జారీ కమిషనుకు సంబంధించిన విభేదాలు ఉన్నాయి అయితే చైనా దురాక్రమణ చేయగానే దేశంలో నలుమూలలనుంచి పిల్లలు, పెద్దలు అంతాకూడ ఐక్యతతో, ఏకకంఠంతో చైనాను ఎదిరించడానికి ముందుకు వచ్చారు పండిట్ నెహ్రూగారు ఈ ఐక్యతను గురించి ప్రశంసించారు అందువల్ల వివాదాస్పదమైన సమస్యలు ప్రస్తుతం తీసుకోకుండా వుండడమే మంచిదని పలువురు చెబుతున్నారు ఆచరణలోకూడ ఇట్టి పరిస్థితి చూస్తున్నాను అందువల్ల ఈ బిల్లును తాత్కాలికంగా అయినా ఆపుచేస్తే మంచిదని చెబుతున్నాను ఐక్యతకు, దేశశ్రేయస్సుకు ఉపయోగపడుతున్నదని మనవిచేస్తున్నాను విషయసేకరణకైనా అవకాశం ఇవ్వకుండా హడావిడిగా యీ చట్టం తయారు చేశారు. దీనిని ఇక్కడి సభ్యులేగాక మొత్తం ప్రజానీకమంతా వ్యతిరేకిస్తున్నది వార్తాపత్రికలుకూడా వ్యతిరేకిస్తున్నాయి ప్లానింగ్ కమీషనవారు, పండిట్ నెహ్రూగారు యీ బిల్లుపై తిరిగి ఆలోచించాలని చెప్పినప్పటికికూడా మార్పుచేస్తామనిచెబుతునే, కొద్దిమార్పులతో యధాతధంగానే తెచ్చి యీ హడావిడిలో పెట్టి దేశరక్షణకోసం యీ కాస్త భారమైన భరించకపోతే ఎట్లా అంటున్నారు ప్రజలకి ఎట్లా అమలు జరపుకోగలుగుతాము అని కాంగ్రెసు సభ్యులు అడుగుతు వుంటే చాల విచిత్రంగా వుంది దేశరక్షణకు డబ్బు కావాలని పండిట్ నెహ్రూగారు కోరిన వెంటనే స్త్రీలు, పురుషులు యావన్మందికూడ డబ్బు, బంగారం—అంతా యివ్వడానికి సిద్ధపడ్డారు ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానంలో ఆంధ్ర ప్రదేశ్ సర్వస్వం కూడా సెంట్రల్ గవర్నమెంటుకు యిస్తుందంటే చాల సంతోషించాము దేశరక్షణ విషయంలో ప్రభుత్వం ఏ చట్టం తెచ్చినా, ఆస్తులన్నీ ఒకేదఫా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే చట్టం తెచ్చినా ఏక కంఠంతో అసెంబ్లీలో ప్రతిపక్షీయులు బలపరుస్తారని హామీ యిస్తున్నాము. ఈ బిల్లు వల్ల ప్రజలల్లో వ్యతిరేక అభిప్రాయం కలగడం, అనైక్యతకు దారితీసే పరిస్థితులు రావడం చూశాము. రైతులకు లాభం కలిగించే సవరణ బిల్లుతెచ్చినా ఉపసంహరించుకోమని ప్రతిపక్షంవారు అంటున్నారే అని ఆర్థిక మంత్రిగారు అంటున్నారు. ఇందులో అంత అని వేతులెవ్వరూ లేరు. మేము మొట్టమొదట తెచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకోమంటున్నాముకాని యీ సవరణ బిల్లును మాత్రంకాదని మనవిచేస్తున్నాము. నలుమూలలో నుంచి రైతాంగమంతా వ్యతిరేకిస్తున్న యీ బిల్లును మాటికి 80 మందిగావున్నా రైతులపైన ఎందుకు రుద్దుతారు? సెంట్రల్ గవర్నమెంటునుంచి ఉత్తరువులు వచ్చినా అనైక్యతకు దారితీసే యీ బిల్లును ఎందుకు తెస్తున్నారని అడుగుతున్నాము ఇప్పుడు మనకు డబ్బు కావాలి ముఖ్యమంత్రిగారు అన్ని రాష్ట్రాలలోను కొన్ని మెజర్స్ ఉపసంహరించుకొంటున్నారు అనుకోండి, అయినా యింకొక్క రూపంలో దేశరక్షణ కోసం తెస్తారు అటువంటప్పుడు దీనిని తీసేయడం. రక్షణకోసం ప్రత్యేకంగా వేయడం ఏమిటి అన్నారు. కాని రక్షణకోసం అనేది శాశ్వతంగా వుండదు. తాత్కాలికంగా దేశరక్షణకోసం సర్వం. మానం. ప్రాణంకూడ ఒడ్డడానికి సిద్ధపడతారు కాని నిర్బంధంగా, అన్యాయంగా, అక్రమంగా ప్రజలపైన రుద్దుతామంటే ఎవ్వరుకూడ

సహించరని మనవి చేస్తున్నాను, న్యాయదృష్ట్యా ధర్మందృష్ట్యా దేశంశ్రేయస్సుకోసం చైనీయులను ఏకధాటితో ఎదిరించే సందర్భంలో యీ చట్టాని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను మనం ప్రజాస్వామ్యాన్ని నిలుపుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము, ప్రజాస్వామిక సిద్ధాంతాలతో సోషలిజం సాధించాలని తటస్థ విధానం అవలంభిస్తున్నాము, ప్రపంచంలో రెండు కూటాలు వున్నాయని నిన్ననే సభానాయకులు చెప్పారు. ఒకటి రష్యా కూటమి, రెండది అమెరికా కూటమి మనం తటస్థ విధానం అవలంబిస్తున్నాము, అట్లాగే యీ బిల్లు విషయంలోకూడ తటస్థవిధాన మవలంబించి యీ బిల్లును తాత్కాలికముగా నయిన సస్పెండు చేయాలని కోరుతున్నాను,

శ్రీ పి శేషావతారము (నరసాపురం) :— అధ్యక్షా, భూమి అదనపుశిస్తు శాసన సవరణ బిల్లును నేను సమర్థిస్తున్నాను, మనదేశానికి వచ్చిన ఈ దురాక్రమణ ప్రమాదంవల్ల ఇంత కాలం అనుకున్న పంచవర్షప్రణాళికల యొక్క యావత్తు అంచనాలు తల్లక్రిందుల యేవ్రమాదం ఏర్పడింది ఇపుడున్న పంచవర్షప్రణాళికను తగ్గించే పరిస్థితిలో ఉండాలా, లేక దానిని కూడా నడుపుకుంటూ దేశరక్షణ అవసరాలకు ఎదుర్కొనే పరిస్థితిలో ఉండాలా అనేది ప్రశ్న, అయినప్పుడు పంచవర్షప్రణాళికను తప్పని సరిగా కొనసాగించే స్థితిలో ఉండాలి చైనా దురాక్రమణలో గల ఒక ఉద్దేశం మన పంచవర్షప్రణాళికలకు ఆటంకం కల్పించి మన యావత్తు ఆర్థిక వ్యవస్థపాడైపోయిందని రుజువు చేయడమే అనేది మనం అర్థం చేసుకున్నాము కనుక దేశరక్షణ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికి పంచవర్షప్రణాళిక అంచనాలు తల్లక్రిందులు కాకుండా కొనసాగించుకోవలసిన అవసరం స్పష్టంగా కనబడుతోంది దేశరక్షణను తాత్కాలికమైన విషయంగా భావించడం జరుగుతోంది, ఇది తాత్కాలికమైన విషయంకాదని ఈ వేళ చైనా దురాక్రమణ దారులు బైటకు పోయినప్పటికి సరిహద్దులలో లక్షలు కోట్లు ఖర్చుచేసి రక్షణ కార్య కలాపాలకు వేసిన అంచనాలు చాలా కాలంగా కొనసాగించవలసిన అవసరంఉందని మిత్రద్రోహంచేసిన ప్రభుత్వాన్ని ప్రక్కనపెట్టుకున్న పరిస్థితులలో ఇది తప్పనిసరియని మొన్ననే తేజపూర్‌లో మన ప్రధాన మంత్రి జవహర్లాలు నెహ్రూగారు చెప్పారు పంచవర్షప్రణాళిక బాధ్యతను అదనంగా రక్షణ కోసం ఏర్పడిన బాధ్యతను చాలకాలంగా మోయవలసిన పరిస్థితులలో దేశం ఉంది కనుక పంచవర్షప్రణాళికలోని అంచనాలను తప్పని సరిగా నెరవేర్చాలనే దృఢ సంకల్పం కలిగి ఉండాలని మనవి చేస్తున్నాను అదనపు భూ. శిస్తు శాసనం వచ్చినపుడు శాసనసభలోని పార్టీలవారందరు విపరీతమైన పెంపుదల యని బాధపడిన విషయం అందరికి తెలుసు బిల్లు పాస్ అయిపోయింది ఆ బిల్లుపాసై చట్టం అయిపోయిన తరువాత ఏమీచేయకుండా, ముఖ్యంగా దేశరక్షణ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం మిన్న కు ఏమీ చేయగలిగింది లేదు అయినప్పటికి, ఆ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా ఏమీ చేయవచ్చిన సంచలనాన్ని సరిచేయవలసిన

ధర్మాన్ని గుర్తించి ఈ సవరణ బిల్లు తీసుకు వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇది గుర్తించవలసిన ముఖ్యవిషయం. నేను చూచినంత మేరలో అదనంగా పన్ను వేయడానికి రైతు లోకంలో ఎక్కడా వ్యతిరేకత లేదు. ఎక్కడ వ్యతిరేకత అంటే—మోయలేని భారం వేస్తేనే వ్యతిరేకత కనిపిస్తోంది. మోయలేని భారం వేసిన చోట తీసివేయాలనే సత్సంకల్పం కలిగి దానిని తీసుకురావడం న్యాయం. ఈ బిల్లు ద్వారా సరిదిద్దలేని అన్యాయాలుంటే వాటిని కూడా సవరించి పూర్తిగా న్యాయం చేకూర్చడానికి కావలసిన సవరణలను తీసుకురావడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటుందని ప్రభుత్వం తరఫున ప్రకటిస్తే మరింత సంతోషంగాను అందరికి సమ్మతంగాను ఉంటుందని భావిస్తున్నాను. ఈ బిల్లులో ఇచ్చిన ముఖ్య ఉద్దేశాలలో కాలువచివర ప్రాంతాలు, చౌడు ప్రాంతాలు, ముంపు విపరీతంగా వుండే ప్రాంతాలు—వాటికి ప్రత్యేకంగా రక్షణ ఇవ్వవలసిన అవసరం దృష్టిలో పెట్టుకుని ఈ చట్టం తీసుకు వచ్చామని చెప్పారు. ఆ ప్రకారంగా చూస్తే మొదటి అంశంలో రు 20–24లు వరకు minimum, maximum పెట్టిన పరిస్థితి తెలుసు. దానిని మూడు రకాలుగా విభజించారు. ఏ tail end ప్రాంతాలనయితే సంరక్షించుకోవాలను కుంటున్నామో వాటికి కావలసిన రక్షణ సంపూర్ణంగా కలగడం లేదనేది ద్యోతకం అవుతుంది. రు 7లు శిస్తుకట్టే 4వ తరం 5వ తరంలోని వారు, కొల్లేరు ముంపు ప్రాంతంలోని వారు, ఉప్పుటేరు ప్రాంతంలోనివారు, సముద్రప్రాంతంలోనివారు—వీరందరికి water sources లోని వ్యత్యాసం కారణంగావున్నా మొదటి క్లాసిఫికేషన్‌లోకి రావడం జరుగుతోంది. Minimum అలాగే continue చేయడంవల్ల maximum లోని మొదటి తరంలోని (ఎ) క్లాసు వారు మాత్రమే concession పొందగలుగుతున్నారు తప్ప 5వ తరం వంటి క్రింది తరాలలోని వారు హెచ్చుమంది దీనివల్ల లాభం పొందడంలేదు. ఒకటవ తరంలోని వారు మాత్రమే లాభం పొందుతున్నారు. అదనం concession ఎక్కువ వారికే లభ్యం అవుతోంది. కనుక ఈ విషయంలో మార్పుచేయవలసిన అవసరముందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ చర్య ద్వారా ముంపుప్రాంతాలు ఏతరాలలో ఉన్నాయో చూచి వాటికి అమలుపరిస్తే బాగుంటుందని minimum ఉంచడం వల్ల వచ్చిన ఇబ్బంది అని దానిని తీసివేయడం చాలా లాభదాయకంగా ఉంటుందని తక్కువతరాలకు ఉపకారంగా ఉంటుందని భావిస్తున్నాను. Taken over estates రైత్వారీ ప్రాంతాలుగా అయినప్పుడు జమీందారీ శిస్తు రు 3లు ఉండే చోట క్రొత్తగా జరిగిన సెటిల్మెంటు ప్రకారం రు 10లు తరం వచ్చింది. క్రొత్త చట్టం ప్రకారం రు 20–24 లలోనికి వెడుతోంది. అంటే ఒకటవ క్లాసిఫికేషన్‌లోనికే వెడుతోంది. ఈవిధంగా last qualification లో నుంచి ఒకసారి first category లోనికి వచ్చిందంటే విపరీతమైన అన్యాయం జరుగుతోంది అనేది దృష్టిలో పెట్టుకుని taken over estates లో క్రొత్తగా సెటిల్మెంటును బట్టి అన్వయించకుండా ప్రక్కనవుండే రైత్వారీ గ్రామాలలోని భూములతో సమానంగా చేసి ఆవిధంగా పన్ను వసూలు చేసే పద్ధతి ఏర్పాటు చేయాలని

ఏరకంగా సవరణ చేయలో, లేక ఇతరత్రా ఆర్డర్ల ద్వారా అవకాశం ఉంటుందేమో చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈవిధంగా తగ్గించిన కారణంగా రెండు కోట్ల రూపాయిలు నష్టం వస్తోందనిబాధ పడనక్కరలేదు వాణిజ్య పంటలపై తిరిగి పూర్వం మాదిరిగ పన్నులు continue చేయడం న్యాయం చెరుకు తోట వేసుకుంటే పాలీన రు 1000 లు వస్తుంది. అతనికి రెండు వందల రూపాయలు ఆదాయం వచ్చే వరిపండించే రైతుకు మధ్య ఎంత వ్యత్యాసం ఉందోగమనించ కుండా వారినుంచి అదనంగా పన్ను వసూలు చేయడం లేదనడం న్యాయంకాదు వారివద్ద రు 20 లు అదనంగా వసూలు చేసినా తప్పులేదు. సర్వసమ్మతమైన విషయం కాబట్టి ఈ రకమైన లోటువుంటే వాణిజ్య పంటల మీద విధించడం న్యాయంగా ఉంటుందని నమ్ముతున్నాను ఈ concessions ఆలోచించి వాణిజ్యపంటలపై పన్ను విధించి ప్రభుత్వ ఆదాయం నష్టపడకుండా పంచవర్ష ప్రణాళికను దేశరక్షణకు తోడ్పడుతారని ఆశిస్తూ ఇందుకు అవసరమైన వాగ్దాన రూపంలో కాని మరొక విధంగాకాని–ఇది వరలో ముఖ్యమంత్రిగారు శాసనసభలో హామీ ఇచ్చిన మాదిరిగా–ప్రకటించిసర్వసమ్మతంగా ఈబిల్లు పాసు అయేట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి వెంకటరెడ్డి (ఉదయగిరి) — అధ్యక్షా, గతసమావేశంలో అదనపు భూమిశిస్తు బిల్లు ప్యాసు చేసిన సందర్భంలో కాంగ్రెసు సభ్యులలో చాలా మంది ఆందోళన చెందిన సందర్భంగా–ముఖ్యమంత్రిగారు కొన్ని జిల్లాలలో ఎర్పాటించి ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా ఈ సవరణ బిల్లును తీసుకురావడం చాలా సంతోష దాయకమైన విషయం అందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను దీనిపై నిర్మాణత్మక సూచన లేమైన చేస్తే బాగుంటుంది చాలా మంది చెప్పారు కాని కొంతమంది నాయకులు, లచ్చన్నగారు దానిని కేవలం రాజకీయ వేదికగా తీసుకొని ముఖ్యమంత్రి గారిని విమర్శించ పూను కోవడం దురదృష్టకరం 50 నుంచి 200 ఎకరాల వరకు ఒక category ని నిర్ణయించి పన్నులు వేస్తే బాగుంటుంది అన్నారు

వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను అయితే నాకు తెలిసినంతవరకు 250 ఎకరాలవరకు మైనరు ఇరిగేషను పనులను జిల్లాపరిషత్తులకు పంచాయతీలకు అప్పచెప్పడం 250 ఎకరాలపైన ఇరిగేషను పనులను P W D తీసుకొనడం జరుగుతుంది కాబట్టి 50 నుంచి 250 ఎకరాల వరకు ఒక category గా నిర్ణయించి మధ్యరకంగా ఒక శిస్తును నిర్ణయిస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను దీనిగురించి తప్పకుండా consider చేయవలసినదిగా మనవి చేస్తున్నాను డెల్టాభూములపై విధించిన అదనపుశిస్తు గురించి ఆలోచిస్తారు గాని వెనుక బడిన మెట్టప్రదేశాలలో జీవించలేక [illegible] వారి మీద దృష్టి కేంద్రీకరించలేకపోయారు ఆందోళనఉన్నచోటనే [illegible] చేస్తారు , ఆందోళన చేసేవారివిషయమై ప్రభుత్వం consider చేస్తారు [illegible] ఆందోళన తక్కువైన చోట జరగడంలేదు మెట్ట అంటే పొగాకు, మిర్చి,

వేరుశనగ పండే భూములగురించి చెప్పడంలేదు. ఆ భూములపైన వాణిజ్యపన్ను వేయండి. ఏమాత్రం నష్టంలేదు కాని ఏమాత్రం సేద్యానికి ఉపయోగపడని భూములు చాలా ఉన్నాయి నెల్లూరు కనిగిరి, ఉదయగిరి పొదిలి, దర్శి తాలూకాలున్నాయి వాటిని శూర్పణఖకు రావణాసురుడు పసుపు కుంకుమకు యిచ్చినట్లు చెబుతారు అక్కడ పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి బ్రతికడం దుర్లభం. అందుచేత యితర ప్రదేశాలకు పోతారు నందికొండ ప్రాజెక్టులో పనిచేసేవారు నెల్లూరువారే రంగూన్‌లో పాకీపనిచేసేవారు నెల్లూరువారే బ్రతికటానికి ఆధారం లేకపోతే ఏమి చేస్తారు. వంద ఎకరాలు వున్నప్పటికీ మంచి భూములు కానందువ బాంబాధ పడ తారు నెల్లూరు జిల్లాలో వున్నవారిని రెండు విధాలుగా విభజన చేయవచ్చు ఇంటి దగ్గరవుండి వ్యవసాయం చేసుకొంటూ దానిలో ఒకపూటకు వచ్చినా తృప్తిపడేది ఒక రకం బావుల క్రింద మోటతోలుకొని నీటిపారుదం సౌకర్యం లేకపోయినా రెండు జతల ఎడ్లను రెండు వేలకుకొని వారితో కష్టపడగా ఖర్చులుపోను మిగిలేదిపూజ్యంగా వున్నవారు ఇంకొక రకం ఇలాంటి పరిస్థితిలో రెండు కార్లు సజ్జలు రాగులు పండించ ప్రయత్నించి పశుగ్రాసానికైనా వస్తుందని అనుకొంటారు. ఈ మాదిరిగా lift irrigation చేస్తారు ఎందుకు పనికిరాని భూములు 50 ఎకరాలు, 100 ఎకరాలు ఒకొక్క కాడి ఎద్దులతో వ్యవసాయం చేస్తారు సీజనులో దున్నడం పశుగ్రాసమునకైనా ఉపయోగ పడుతుందని ఆశించడం జరుగుతోంది 20 సంవత్సరాల క్రితం బ్రహ్మాండంగా పండిందన్న రోజులలో కూడా ఎకరానికి బస్తా పండించడం ఈ గొప్ప సంగతి మంత్రివర్యులు, ఆఫీసర్లు ఆ ప్రాంతం చూస్తే తెలుస్తుంది కఠోరంగా ఉంటుంది ఇతర ప్రదేశాలలో కూలి నాలి చేసి సంపాదించి కిస్తు కడుతున్నారు. పాడి బర్రెలు, ఆవులు పెంచుకొంటారు కాబట్టి పశుగ్రాసం క్రింద ఉపయోగపడుతుందని పైరు వేసుకుంటారు నాలుగణాలు, ఎనిమిదణాలు, రెండు రూపాయలు కట్టుకోలేరా అని చులకనగా చూస్తారు ఒక్కొక్క రేటు 50 రూపాయలు కిస్తుకట్టినప్పటికీ 50 రూపాయల ఫలితం రాలేదంటే వ్యవసాయం చేయటంలో ఉద్దేశం పశుగ్రాసం అయినా వస్తుందనే కేవలం పొగాకు ఓర్పి వగైరా పండించే వారికి లాభదాయకంగా ఉంది కాబట్టి చాలామంది ముందుకురావడం లేదు ఆదోళన ఆ ప్రాంతంలో జరుగదు. కిస్తు విధిస్తున్నారనే తెలియదు. కట్టబోయే ముందుగాని తెలియదు. వారు వార్తాపత్రికలు చదువరు. వారు అమాయకులు మెట్ట ప్రాంతాలలో పన్ను తప్పకుండా తగ్గించాలని కోరుతున్నాము.

శ్రీ డి. సీతారామయ్య (గుడివల్లి) — అధ్యక్షా. ఈనాడు ఉన్న జాతీయ పరిస్థితులలో చైనా మన దేశంపైన దురాక్రమణ సాగించినదని. దేశరక్షణకొరకు ప్రతి త్యాగానికి ప్రజలు అవసరమనే విషయంలో ఎవరికీ అభ్యంతరం ఏమీలేదు. దేశరక్షణకొరకై పన్నులు వేయాలి. ధనంవనూలు చేయాలి దేశ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టు కోవడంపైన అవసరం ఎంతయినా ఉందని మేము గట్టిగా నమ్ముతున్నాము అయితే పన్నులు వేయ

డంలో ఏపద్ధతిలో వేయాలనేది సమస్య ఇదివరకు Main Act లో చాలాలోపాలు-న్నాయని శాసనసభలో ప్రతి పక్షం తరపున ఎంతో మంది చెప్పారు ఆంధ్రదేశం మొత్తం పైన ఎన్నో demonstration, రాయభారాలు సభలు జరిగాయి వీటి అన్నిటి ఫలితముగా మనం ఒకటే అర్థం చేసుకోవాలి. ఆంధ్రదేశంలో ఉన్న రైతాంగం యీపన్నుకు చాలవంటు సుముఖంగా లేరు. దీనిలో చాల radical changes అవసరం అని తెలియతేశామనే విషయం అర్థం చేసుకోకపోతే దేశరక్షణ కొనసాగించడంలో మనం వెనకబడిపోతున్నామనిపిస్తుంది దేశరక్షణకు ధనమే గాదు అవసరం ఇదివరకు ముఖ్యమంత్రిగారు తెలియజేసినట్లుగా ధాన్యం ఉత్పత్తి ఎంతయినా అవసరం రైతాంగం దేశరక్షణకు ఉత్సాహంతో పూనుకొనేటట్లు చేయాలంటే లోపభూయిష్టముగా ఉన్న Main Act ను కొంతవరకు సవరించి ఉండవలసినది Act లో ఉన్నలోపాలను సవరించడానికి చిక్కని అవకాశం వచ్చినప్పటికి నూతనంగా ఎచ్చిన ఈ బిల్లులో అట్టిఅవకాశాన్ని ప్రభుత్వం జారవిడిచిందని అభిప్రాయ పడుతున్నాను అందువల్ల Main Actను వాయిదా వేయవలసిన అవసరంముంది ప్రభుత్వానికి అధనంఅవసరమే. కాని ధనాన్ని సేకరించడానికి యిదివరకు సభ్యులు చెప్పినట్లుగా ప్రొహిబిషను చట్టాన్ని రద్దుచేస్తే 16 కోట్ల రూపాయలకు తక్కువలేకుండ ఆదాయము రాగలదు ఉత్తరప్రదేశ్ లో Emergency Surcharge Levy Fund Act తీసుకొని వచ్చారు ఆ విధముగా gided పద్ధతి మీద Surcharge Pill తీసుకొని రాబడానికి ఇక్కడ కూడా అవకాశంఉంది Progressive taxation వేసిలో వాన్ని సవరించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి graded పద్ధతిపైన Surcharge Bill తెస్తే అందరం సంతోషిస్తాం ప్రభుత్వానికి అవసరమైన ధనమూ బస్తుంది. ప్రజలశక్తి సామర్థ్యాన్ని బట్టి పన్ను వేసిన వారం అవుతాము అందరికీ ఆమోదముగా ఉంటుంది అంతేకాదు ఈ బిల్లులో సవరించవలసిన లోపం ఇంకాఉంది. ప్లానింగు కమిషనువారు చెప్పారు. అన్నితరాలలో economicholding ను tax నుండి మినహాయించాలని ఆవిధముగా ప్లానింగు కమీషను సలహాపైన economic holding ను exempt చేశారా అంటే అది ఏమీ చేయలేదు అందువల్లనే Main Act ను సవరించవలసి [illegible] కొంత [illegible] ఆలోగా మనం చేయవలసిన నూతనమైన taxation measure గురించి యోచన చేసి తద్వారా ప్రభుత్వానికి అవసరమైన ధనాన్ని సేకరించాలని మొట్టమొదట మనవి చేస్తున్నాను. [illegible] విషయాలకు వస్తే మూడవ Category నాలుగవ Category లలో [illegible] ప్రతి పాదనలు చూస్తే చాల విచిత్రముగా ఉన్నాయి మొదటి ఒకటి [illegible] categories లో ఉన్న భూములు తరాల basis పైన శిస్తు విధించడానికి [illegible] కాని మూడు [illegible] categories లో ఉన్న భూము [illegible] ప్రతి పక్షమ అంగీకరించడం [illegible] బిల్లు [illegible] [illegible] category [illegible]

రిస్తున్నాను మిత్రులు శ్రీ లక్ష్మణదాసుగారు చెప్పారు వారు కమ్యూనిష్టులకు వ్యతిరేకం అయినప్పటికీ యీ విషయం వారికి చాల దగ్గర సంబంధం ఉంది.

శ్రీ సి బాలిరెడ్డి — అధ్యక్షా, ఇదివరకు జరిగిన సమావేశములోనే అధిక పన్నుల గురించి ఎన్నోవిధాల చెప్పుకొన్నాము. మొరపెట్టుకొన్నాము. రైతులను ఏ విధముగా బాధ పెట్టగా అందరికి కష్టంగా వుంటుంది రైతుకామదేమువుంటే వాడు రైతునుంచి ఎన్నో విధాల పన్నులు రాబడుతున్నాము ఈ అధిక పన్ను భారము మోపితే రైతు ఏమి కావాలని మొరపెట్టుకొన్నాము కానీ మా మొరను పెడచెవిని పెట్టి ఈ బిల్లును pass చేశారు మేమేకాదు ఇతర పార్టీవారు అందులో కొంతమంది కాంగ్రెసువారు కూడా చెప్పారు Relief ఇస్తున్నాము అని ముఖ్య మంత్రిగారు చెప్పారు సంతోషమే కాని ఎవరిమీద అయినా ఎక్కువ భారాన్ని మోపినప్పుడు కొంచెముదించుకోడానికి ఒక అరుగు లాంటిదే కట్టితే కొంతఉపసమనము కలుగుతుంది, అట్లాగే జ్వరము వచ్చినప్పుడు డాక్టరు మందు ఇస్తాడు. కొంత ఉప సమరము కలుగుతుంది ఆ జ్వరము పూర్తిగా తగ్గే దానికి మందు ఇవ్వాలి. అలాగే మేమంతా మొరపెట్టుకొంటే ముఖ్యమంత్రిగారు ఈభారాన్ని లేకుండా చేస్తారని నమ్మిక వుంది కబట్టి మరొకసారి విన్నవించుకొంటున్నాను Wet Land గురించి ఆందోళన చేశారు కబట్టి వారికి relief దొరుకుతున్నది. వాస్తవమే Dry lands విషయములో ఏమీ ఆందోళనలేదు కాబట్టి relief దొరకలేదు కాంగ్రెసు సభ్యులు మాట్లాడారు మెట్టప్రాంతమునుంచి వచ్చినవారము చాలా మంది వున్నాము. మెట్టభూముల తరఫునుంచి ఆందోళన చేసేదానికి వారితోపాటు మేముకూడ సంసిద్ధముగా వున్నాము అని చెపుతున్నాను. మెట్టభూములకు 75 పాళ్లు ఎక్కువచేస్తున్నామని చెప్పారు చాలమంది మంత్రులు కూడ మెట్టప్రాంతాలనుంచి వచ్చినవారే. మెట్ట భూములకు 25 పాళ్లు ఎక్కువచేయండి. మిత్రులు చెప్పినట్లు ఇప్పుడు ఈ యుద్ధమే రాకుంటే రైతులంత ప్రభుత్వముపైన యుద్ధము ప్రకటించేవారు అది అందరికి తెలిసినదే. మా మొర ఆలకించకపోతే ఏ రైతు ఏ వ్యవసాయము చేసే దానికి ముందుకు రాడు కాబట్టి 3 వ పెక్షనలో పెట్టిన dry lands కు సవరణ తెచ్చి 25 పాళ్లు ఎక్కువచేస్తే కొంచెము అంగీకరించడానికి వీలుంటుందేమో: 3 కోట్ల ఎకరాల భూమిలో 75 లక్షల ఎకరాల wet పోతే మిగిలినదంతా dry land తరువాత 50 ఎకరాలకు తక్కువ అనేది కాకుండా 200 ఎకరాలకన్నా తక్కువ అని సవరణ తెస్తే [illegible] irrigation source, ఏది కాదనేది కలెక్టరు notify చేస్తారని అన్నారు. గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లు గెజిటు అందరికి రావడము కష్టముగా వుంది కాబట్టి ఇక్కడ ఆ పెంట్లలోనే చర్చించే దానికి అవకాశము వుండాలి. ఫలానా source నుంచి నీరు వస్తుంది అని ఇక్కడ చెపితే, అది చర్చించే దానికి వీలుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలున్నమారు చెరువు పెద్యాలలో వేశారు. ఆ చెరువు 4. 5 సంవత్సరాలకొక సారిగాని నిండదు చిత్రావతినది 4 సంవత్సరాలకొక సారిగాని ప్రవహించదు ఆప్రాంత

మంతా విరువు ప్రాంతము కరువు పోవాలని చెబుతున్నాము మాకు కరువైనా వస్తుంది లేక ఈ సంవత్సరం వచ్చినట్లు ఎక్కువవర్షాలు అయినా కురుస్తాయి, పటికరువు పచ్చికరువు అంటారు ఈ సంవత్సరం పచ్చికరువు ఏర్పడినది పండిన 10 పునుగుల శనగకాయలు కూడ పాడైపోయినవి కాబట్టి ఇంతకు ముందు చెప్పినట్లు మెట్టభూములకు శిస్తు తగ్గించడము notify చేస్తే అధికారం కలెక్టర్లకు లేకుండా ఇక్కడ చర్చించే దానికి అవకాశముండదు, చిన్న చెరువులక్రింద కొంత relief చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ పి సుబ్బయ్య — అధ్యక్షా దేశానికి విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ విపత్కర పరిస్థితుల దృష్ట్యా మనమంతా దేశానికి డబ్బురూపములోగాని, ఉత్పత్తి రూపములోగాని సహాయపడాలి అంటే యుద్ధానికి డబ్బు కావలసినదే డబ్బుకంటే ఉత్పత్తి ఎక్కువ అవసరమే ఉత్పత్తి పెంచడానికి దోహదకారిగా మనము వుండాలి, దేశమంతా ఒక సైనికునిలాగ పనిచేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు నిజమే, సైనికులు యుద్ధరంగములో పోరాడుతుంటే వ్యవసాయము చేస్తున్న రైతులుగాని, ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికులుగాని వారివారి రంగాలలో పనిచేయవలసినదే యుద్ధములో పోరాడే సైనికులకు ఏ విధముగా సౌకర్యాలు కలుగ చేస్తున్నామో అలాగే ఉత్పత్తిని పెంచే వర్గానికి సదుపాయాలు కలుగ చేయాలి వారికి సదుపాయాలు కలుగ చేయకుండా ఉత్పత్తిని అధికము చేయమంటే లాభము లేదు ఈ చట్టం ఉత్పత్తిని పెంచేదానికి దోహదకారిగా వున్నదా? లేదు ఈ చట్టము ద్వారా ఇది వరకు 7 కోట్ల రూపాయల భారము పడేది 5 1/2 కోట్లకు వచ్చింది మరి ఉత్సాహము ఇవ్వడా అని అంటున్నారు ఇది ఎలావుంది అంటే పిడికిటికి బియ్యానికి ఒకే మంత్రములాగ వుంది ఇక్కడున్న తరాలను అలా విభజించారు

Temporary Chairman You will continue your speech to-morrow The Ho[illegible] now adjourned to 8 30 A M to-morrow

1-30 p m The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 8th December, 1962